జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి | బుధవారం 23 ఏప్రిల్ 2025 | సంపుటి : 15 | సంచిక : 227 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



- ప్రధాని మోదీ పర్యటన బందోబస్తుకు 6 వేల మంది పోలీసు
- వెలగపూడి సచివాలయం వద్ద చకచకా ఏర్పాట్లు
- విద్యుత్ దీపాల ఏర్పాటు కోసమే రూ.2.41 కోట్లు ఖర్చు



# మే 2న అమరావతికి ప్రధాని రాక

డ్రోన్ టెక్నాలజీతోపాటు ఇప్పటికే విజయవాడ ట్రాఫిక్ పోలీసులు వినియోగిస్తున్న అస్త్రం యాప్‌తో ట్రాఫిక్ సమస్యల్లేకుండా చూడాలని నిర్ణయించారు. ఆయా జిల్లాల నుంచి వచ్చే వారంతా సకాలంలో సభాస్థలికి చేరుకునేలా..ఎక్కడా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా డ్రోన్లు వినియోగించి రద్దీని అంచనా వేస్తామని పోలీసు వర్గాలు అంటున్నాయి. ఆయా మార్గాల్లో గంటకు ఎన్ని వాహనాలు ప్రయాణిస్తున్నాయో అస్త్రం యాప్‌తో అంచనా వేస్తారు.

ప్రజాజ్యోతి అమరావతి

అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ మే 2న అమరావతికి వస్తున్నారు. ఆయన పర్యటన దష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గట్టి పోలీసు బందోబస్తు చర్యలకు ఆదేశించింది. ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులు బందోబస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. తాజాగా 6 వేల మంది పోలీసులతో బందోబస్తు ప్రణాళిక సిద్ధం చేశారు. ప్రధాని పాల్గొనే ఈ సభకు 5 లక్షల మంది జనం వస్తారని అంచనా వేసి ఆమేరకు బందోబస్తుకు రూపకల్పన చేశారు. మధ్యాహ్నం నుంచి సభ జరగనుండడంతో పలు జిల్లాల నుంచి జనం తరలివస్తారని భావించి సాంకేతికతతో వారిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని భావిస్తున్నారు. అందుకు డ్రోన్ టెక్నాలజీతోపాటు ఇప్పటికే విజయవాడ ట్రాఫిక్ పోలీసులు వినియోగిస్తున్న అస్త్రం యాప్‌తో ట్రాఫిక్ సమస్యల్లేకుండా చూడాలని నిర్ణయించారు. ఆయా జిల్లాల నుంచి వచ్చే వారంతా సకాలంలో సభాస్థలికి చేరుకునేలా..ఎక్కడా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా డ్రోన్లు వినియోగించి రద్దీని అంచనా వేస్తామని పోలీసు వర్గాలు అంటున్నాయి. ఆయా మార్గాల్లో గంటకు ఎన్ని వాహనాలు ప్రయాణిస్తున్నాయో అస్త్రం యాప్‌తో అంచనా వేస్తారు. రద్దీ దారుల్లో నుంచి కాకుండా ఇతర మార్గాల్లో ట్రాఫిక్ మళ్లించేలా ప్రణాళిక రూపొందించారు. రాజధాని అమరావతికి చేరుకోవడానికి ఏడు మార్గాలను ఇప్పటికే ఖరారు చేశారు. ఆ మార్గాలతో పాటు విజయవాడ, గుంటూరు వైపు నుంచి జాతీయ - మిగతా3లో



# మొదటిసారి ఇలాంటి దుర్మార్గాలు చూస్తున్నా

- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి
- కూటమి పాలనలో వ్యవస్థలన్నీ దిగజారుస్తున్నారు
- దుష్ట సంప్రదాయాలకు తెర లేపుతున్నారు
- ప్రజా సమస్యలు, అన్యాయాలు, అక్రమాలు, అవినీతి ప్రజల్లోకి వెళ్లకుండా డైవర్షన్ చేస్తున్నారు
- సీనియర్ ఐపీఎస్ అధికారి ఆంజనేయులును అరెస్ట్ చేయడం కూటమి కక్ష రాజకీయాలకు పరాకాష్ట.

ప్రజాజ్యోతి గుంటూరు

రాష్ట్రంలో కూటమి పాలనలో వ్యవస్థలన్నీ దిగజారుస్తున్నారని.. దుష్ట సంప్రదాయాలకు తెర లేపుతున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తాడేపల్లి - మిగతా3లో

# కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ



ప్రజాజ్యోతి ఢిల్లీ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్‌పాటిల్‌తో పాటు పలువురి మంత్రులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన విజయసాయిరెడ్డి ఇటీవల పదవికి రాజీనామా చేయడంతో ఆ స్థానం భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. అభ్యర్థి ఎంపిక విషయమై సీఎం చంద్రబాబు హోం మంత్రితో చర్చించినట్లు సమాచారం. అయితే ఆ సీటు బీజేపీకి కేటాయించాలని అమిత్ షా కోరినట్లు సమాచారం. ఇక మిగతా మంత్రుల వద్ద పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులపై చర్చించారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి పీయూష్ గోయల్‌లతోనూ సీఎం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తెలుగుదేశం పార్టీ ఎంపీలు పాల్గొన్నారు.




## ఉగ్రవాదుల దష్టపన్నాగం ఎన్నటికీ నెరవేరదు

- హవల్గాం ఉగ్రదాడిపై మోదీ
- ఉగ్రవాదంపై పోరాటానికి భారత్ కృతనిశ్చయాన్ని ఇలాంటి దుష్టశక్తుల పన్నాగాలు నీరుగార్చలేవని
- ఈ దురాగతానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతామని, ఎవరినీ విడిచిపెట్టే ప్రసకే లేదు

# తెదేపా నేతలపై వేధింపులకు సీఐడీని వినియోగించిన జగన్

- వైకాపా అధికారంలో ఉన్న సమయంలో తప్పుడు పనులు చేయడం వల్లే అధికారులు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారు.
- "మేం చాలా సందర్భాల్లో ప్రతిపక్షంలో ఉన్నాం
- అప్పుడు మాపై కేసులు నమోదయ్యాయి
- మా వల్ల ఏ అధికారీ ఇబ్బంది పడిన పరిస్థితి లేదు.



ప్రజాజ్యోతి విజయవాడ

తెదేపా హయాంలో ఏ అధికారీ ఇబ్బంది పడలేదని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. వైకాపా అధికారంలో ఉన్న సమయంలో తప్పుడు పనులు చేయడం వల్లే అధికారులు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్‌ఆర్ ఆంజనేయులు అరెస్ట్ నేపథ్యంలో విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడారు. "మేం చాలా సందర్భాల్లో ప్రతిపక్షంలో ఉన్నాం. అప్పుడు మాపై కేసులు - మిగతా3లో



## జమ్మూకశ్మీర్ ఉగ్రదాడిలో 20మంది మృతి

- పదిమందికిపై టూరిస్ట్‌లకు బుల్లెట్ గాయాలయ్యాయి
- గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది
- సమ్మర్ సీజన్ కావడంతో మినీ స్విట్జర్లాండ్‌గా పేర్కొనే పహల్గాంలోని బైసరీన్ వ్యాలీ ప్రాంతాన్ని చూసేందుకు పర్యాటకులు పోటెత్తారు

# 12 గంటల పాటు సుదీర్ఘ విచారణ

- కసిరెడ్డి నిజాలు ఒప్పుకున్నట్టా.. లేనట్టా?
- రాజ్ కసిరెడ్డి విచారణ పూర్తి..
- కీలక ఆధారాలు సేకరించిన అధికారులు
- ఈ మేరకు రిమాండ్ రిపోర్టును కూడా సిట్ అధికారులు సిద్ధం
- వైద్య పరీక్షల అనంతరం రాజ్ కసిరెడ్డిని ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు.



ప్రజాజ్యోతి విజయవాడ

వైకాపా హయాంలో జరిగిన రూ.వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణంలో నాటి ప్రభుత్వ పెద్దల తరఫున అన్నీ తానై వ్యవహరించిన రాజ్ కసిరెడ్డి విచారణ పూర్తయింది. అనంతరం అతడిని పోలీసులు సిట్ కార్యాలయం నుంచి విజయవాడ కొత్త ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మద్యం స్కామ్‌కు సంబంధించి సుదీర్ఘంగా ప్రశ్నించి, కీలక ఆధారాలు సేకరించారు. - మిగతా3లో

# ట్రంప్ ఎఫెక్ట్... అమెరికాలో ఉద్యోగాలు ఫట్



**న్యూయార్క్ :** ఎవరు తవ్వుకున్న గోతిలో వారు పడతారు అనేది ఓ సామెత. కానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌చే పట్టిన చర్యలు చూస్తుంటే.. ఈ సామెత ఆ దేశానికి సరిగ్గా సరిపోయేలా ఉంది. ప్రపంచంలో అమెరికాను నంబర్ వన్‌గా నిలపాలనే ప్రయత్నంలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ఆ దేశంలోని ప్రజలు, ఉద్యోగులు, కంపెనీలకే ముప్పుగా మారుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాలు ప్రపంచ వాణిజ్య వ్యవస్థను కుదిపేస్తున్నాయి. ఆటోమోటివ్, భారీ వాహన తయారీ రంగాలను అనిశ్చితిలోకి నెట్టాయి. ఈ నేపథ్యంలో, స్వీడన్‌కు చెందిన ప్రముఖ వాహన తయారీ సంస్థ వోల్వో గ్రూప్ అమెరికాలోని తన మూడు కర్మాగారాల్లో 550 నుంచి 800 ఉద్యోగాలను తొలగించాలని నిర్ణయించింది. మార్కెట్ అనిశ్చితి, ట్రక్కుల డిమాండ్ తగ్గుదల, మరియు సుంకాల వల్ల పెరిగిన ఉత్పత్తి ఖర్చులు ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. వోల్వో గ్రూప్ ఈ ఉద్యోగ కోతలు అమెరికాలోని మూడు కీలక కర్మాగారాలను ప్రభావితం చేయనున్నాయి.

**పెన్సిల్వేనియా, మకుంగీ:** మాక్ ట్రక్స్ ప్లాంట్‌లో ఉద్యోగులు. వర్జీనియా, డబ్లిన్: వోల్వో సంస్థ యొక్క తయారీ యూనిట్. మేరీల్యాండ్, హేగర్స్?టన్: వోల్వో యొక్క మరో తయారీ సైట్. ఈ కర్మాగారాలు భారీ?డ్యూటీ ట్రక్కులు మరియు సంబంధిత ఆటోమోటివ్ ఉత్పత్తుల తయారీలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే, సుంకాల వల్ల పెరిగిన ముడి పదార్థాల ధరలు మరియు తగ్గిన ఫ్రైట్ డిమాండ్ ఈ యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్నాయి.ట్రంప్ పరిపాలన విధించిన సుంకాలు ప్రపంచ సరఫరా గొలుసులను అస్తవ్యస్తం చేశాయి. ఉక్కు, అల్యూమినియం వంటి ముడి పదార్థాలపై అధిక సుంకాలు వోల్వో వంటి సంస్థలకు తయారీ ఖర్చులను పెంచాయి. అదనంగా, సరుకు రవాణా రంగంలో డిమాండ్ తగ్గడం, ఆర్థిక అనిశ్చితి, సంభావ్య నియంత్రణ మార్పులు కంపెనీలను కఠిన నిర్ణయాలు తీసుకునేలా ఒత్తిడి చేస్తున్నాయి. వోల్వో గ్రూప్ ప్రతినిధి ఒకరు, 'ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఉత్పత్తిని సర్దుబాటు చేయడం, దీర్ఘకాల పోటీతత్వాన్ని కాపాడుకోవడం కోసం ఈ చర్యలు అవసరం' అని వెల్లడించారు.అమెరికా ట్రక్కింగ్ పరిశ్రమఇటీవలి సంవత్సరాల్లో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఫ్రైట్ రేట్లలో అస్థిరత, డిమాండ్ తగ్గుదల, సుంకాలతో పెరిగిన ఖర్చులు ఈ రంగంలోని సంస్థలను ఒత్తిడిలోకి నెట్టాయి. వోల్వో వంటి కంపెనీలు, ఉత్తర అమెరికాలో సుమారు 20 వేల మంది కార్మికులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. కానీ మార్కెట్ బలహీనత వల్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిశ్రమ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ సుంకాలు దీర్ఘకాలంలో ఆటోమోటివ్ రంగంలో ఆవిష్కరణలను, పెట్టుబడులను కూడా ప్రభావితం చేయవచ్చు.వోల్వో గ్రూప్ ఉద్యోగ కోతలకు సంబంధించిన పూర్తి వివరాలను ఇంకా వెల్లడించనప్పటికీ, ప్రభావిత కార్మికులకు సెవరెన్స్ ప్యాకేజీలు, ఇతర ఆర్థిక సహాయం అందించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. కంపెనీ ఈ కఠిన నిర్ణయాన్ని కార్మికులపై ప్రభావాన్ని తగ్గించే విధంగా అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని తెలుస్తోంది. అయినప్ప టికీ, ఈ తొలగింపులు స్థానిక ఆర్థిక వ్యవస్థలపై, ముఖ్యంగా పెన్సిల్వేనియా, వర్జీనియా, మరియు మేరీల్యాండ్‌లోని సమాజాలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.ట్రంప్ సుంకాలు కేవలం వోల్వో గ్రూప్‌ను మాత్రమే కాకుండా, ఇతర అంతర్జాతీయ సంస్థలను కూడా ఒత్తిడిలోకి నెట్టాయి. ఈ సుంకాలు ప్రపంచ వాణిజ్యంలో అస్థిరతను పెంచడంతో పాటు, సరఫరా గొలుసులను దెబ్బతీశాయి. ఈ పరిస్థితి కొనసాగితే, ఇతర తయారీ సంస్థలు కూడా ఉత్పత్తి తగ్గింపు లేదా ఉద్యోగ కోతల వంటి చర్యలకు పాల్పడవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు

# 'మీరు విధులకు వెళ్లండి.. మీ జీతాలకు నేను గ్యారంటీ'



**కోల్ కతా:** పశ్చిమ బెంగాల్‌లో 2016 నుంచి పనిచేస్తున్న సుమారు 25 వేల మంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది నియామకాలను రద్దు చేస్తూ ఈనెల తొలి వారంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో వేల మంది రోడ్డున పడ్డారు. ఈ తీర్పును ఇప్పటికే ఖండించిన పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ.. మరోసారి ఉద్యోగాలు కోల్పోయిన వారికి భరోసా ఇచ్చారు. ' మీ ఉద్యోగాలకు, మీ జీతాలకు నేను గ్యారంటీ' అంటూ మద్దతుగా నిలిచారు. నిరసన చేపట్టిన టీచర్లను బుజ్జగించే యత్నం చేశారు. మిద్నాపోర్ లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన మమతా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ' ఎవరు నిజాయితీ పరులు, ఎవరు కాదు అనే విషయంలో మీకు ఆందోళన వద్దు. ఉద్యోగం ఉందా.. జీతాలు సరైన సమయానికి పడుతున్నాయా లేదా అనే విషయం గురించే ఆలోచించండి. టీచర్ల నియామకాల్లో పారదర్శకత సంబంధించి జాబితాను ప్రభుత్వం. కోర్టులు పరిశీలిస్తాయి,. మీ ఉద్యోగాలకు నేను గ్యారంటీ. తిరిగి స్కూళ్లకు వెళ్లి మీ విధులు నిర్వర్తించండి. ఈ విషయం గురించి గత రాత్రి నుంచి చాలాసార్లే మాట్లాడాను. నేను మీతో ఉన్నా' అని మమతా బెనర్జీ తెలిపారు. ఎవరైతే ఉద్యోగాలు కోల్పోయారో వారి తరఫున రివ్యూ పిటిషన్ సుప్రీంకోర్టులో దాఖలు చేస్తామని, అప్పటివరకూ ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని మమత విజ్ఞప్తి చేశారు. కాగా, వెస్ట్ బెంగాల్‌లో 2016కు సంబంధించి ఉపాధ్యాయ నియామకాలను సుప్రీంకోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు 2024లో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. నియామకాల్లో భారీ అక్రమాలు, అవకతవకలకు పాల్పడిన పశ్చిమబెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్(డబ్ల్యూబీఎస్ఎస్‌సీ)కు అత్యున్నత న్యాయస్థానం తలంటింది. మొత్తం 25,753 మంది ఉపాధ్యాయులు, సిబ్బంది నియామకాల్లో అవకతవకలను, లోపాలను ఉద్దేశపూర్వకంగానే కప్పిపుచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ..మొత్తం నియామకాలు చెల్లవని తీర్పు వెలువరించింది. మళ్లీ నియామకాలు చేపట్టాలని మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల ధర్మాసనం ఆదేశించింది.

## ఒక్క పెళ్లి ఖర్చుతో ఒకే మండపంలో ఆరు పెళ్లిళ్లు..!



ఈ రోజుల్లో పెళ్లంటే లక్షల్లో ఖర్చువుతోంది. సామాన్యులు సైతం పెళ్లిళ్ల కోసం తమ తాహతుకు మించి ఖర్చు చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో హర్యానాకు చెందిన ఓ కుటుంబం ఖర్చును తగ్గించుకునేందుకు వినూత్న ప్రయత్నం చేసింది. ఇద్దరు అన్నదమ్ములు తమ పిల్లలకు ఒకే వేదికపై ఒకే ఖర్చుతో పెళ్లిళ్లు చేశారు. వారి ప్రయత్నాన్ని అందరూ మెచ్చుకుంటున్నారు. ఇలాంటి పెళ్లిళ్ల వల్ల ఖర్చు తగ్గడమేగాక, కుటుంబంలో ఐక్యతాభావం పెరుగుతుందని ప్రశంసిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. హర్యానాలోని హిసార్ జిల్లాకు చెందిన ఇద్దరు అన్నదమ్ములు తమ ఆరుగురు పిల్లలకు ఒకేసారి పెళ్లిళ్లు చేశారు. డబ్బులతోపాటు సమయాన్ని కూడా ఆదా చేసుకున్నారు. జిల్లాలోని గవార్ గ్రామంలో ఈ వివాహాలు జరిగాయి. గవార్ గ్రామానికి చెందిన రాజేష్ పూనియా, అమర్‌సింగ్ పూనియా అనే ఇద్దరు అన్నదమ్ములు తమ ఆరుగురు పిల్లలకు ఒకే వేదికపై రెండు రోజుల్లో పెళ్లిళ్లు జరిపించారు. ఏప్రిల్ 18, 19 తేదీల్లో ఈ వివాహాలు జరిగాయి. ఇద్దరు కుమారుల పెళ్లిళ్లను ఏప్రిల్ 18న, నలుగురు కుమార్తెల పెళ్లిళ్లను ఏప్రిల్ 19న జరిపించారు. వీళ్లంతా నాలుగు వేర్వేరు కుటుంబాలకు కోడళ్లు, అల్లుళ్లు అయ్యారు. కవిత (27), ప్రియాంక (26), సందీప్ (21) ముగ్గురూ రాజేష్ పూనియా పిల్లలు కాగా.. మోనికా (29), ప్రీతి (27), సంజయ్ (30) ముగ్గురూ అమర్‌సింగ్ పూనియా పిల్లలు. అమర్‌సింగ్ కుమార్తెలు మోనికా, ప్రీతి ఇద్దరూ సొంత అన్నదమ్ములను పెళ్లి చేసుకోగా, రాజేష్, అమర్‌సింగ్‌ల కుమారులు సంజయ్, సందీప్ ఇద్దరూ సొంత అక్కాచెల్లెళ్లను వివాహం చేసుకున్నారు. ఒక పెళ్లి ఖర్చుతో అందరి పెళ్లిళ్లు పూర్తయ్యాయి. మొత్తం నాలుగు ఊర్లలో ఈ పెళ్లిళ్లకు సంబంధించిన ఊరేగింపులు జరిగాయి. ఆరుగురి పెళ్లిళ్లు ఒకేసారి చేసిన అన్నదమ్ములను అంతా పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు. అయితే పూనియా కుటుంబం చేసిన కార్యక్రమంపై గ్రామ వాసి రమేశ్ హవల్దార్ మీడియాతో మాట్లాడారు. 'మేము కూడా అలాగే చేస్తాం. కుటుంబాలు కలిసి వివాహం చేసుకోవడం ద్వారా డబ్బు ఆదా కావడమే కాకుండా, సమాజానికి సోదరభావ సందేశం ఇచ్చినట్లవుతుంది. ద్రవ్యోల్బణం, సమయాన్ని ఆదా చేయడానికి కలిసి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో సామాన్యులు సమాజానికి మంచి సందేశం ఇవ్వాలి' అని పేర్కొన్నారు.

## పార్లమెంటే సుప్రీం..

## ఉప రాష్ట్రపతి నోట మళ్లీ అదే తరహా వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** ఉప రాష్ట్రపతి, రాజ్య సభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగపరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే 'అల్టిమేట్ మాస్టర్స్' అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర గవర్నర్ పంపిన బిల్లులకు రాష్ట్రపతి నిర్ణీత గడువులోపు సమ్మతి తెలపాలని సుప్రీంకోర్టు గడువు విధించడంపై ధన్‌ఖడ్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మరోసారి అదే తరహా వ్యాఖ్యలు చేశారు. "ఎన్నికైన ప్రజాప్రతినిధులు జవాబుదారీతనంగా ఉండాలి. అది ఎమర్జెన్సీ విధించిన ప్రధాని అయినా సరే!. ప్రజలకు రక్షణ కల్పించేందుకే ప్రజాస్వామ్యం. రాజ్యాంగపరమైన అంశాల్లో ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైనది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదు. కాబట్టి పార్లమెంటే సుప్రీం" అని అన్నారాయన. ఈ సందర్భంగా మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయం గురించి కూడా ధన్‌ఖడ్ ప్రస్తావించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. ఇంతకు ముందు తాను చేసిన వ్యాఖ్యలపై వచ్చిన విమర్శలపై స్పందిస్తూ.. రాజ్యాంగ కార్యకర్తగా తాను మాట్లాడే ప్రతి మాట అత్యున్నత జాతీయ ప్రయోజనాలకు మార్గనిర్దేశం చేయబడుతుందని అన్నారు. అంతకు ముందు.. "రాష్ట్రపతికి గడువు నిర్దేశించేలా న్యాయవ్యవస్థ వ్యవహరించడం తగదు. ప్రజాస్వామ్యశక్తులపై అణుక్షిపణిని సుప్రీంకోర్టు ప్రయోగించరాదు. ఇప్పుడు.. శాసనాలు చేయగలిగే జడ్జీలు మనకు ఉన్నారు! కార్యనిర్వాహక విధులూ వారే నిర్వర్తించేస్తారు. సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు. వారికి మాత్రం ఎలాంటి జవాబుదారీతనం ఉండదు. ఎందుకంటే దేశ చట్టాలు వారికి వర్తించవు" అని ఢిల్లీ హైకోర్టు జడ్జి నోట్ల కట్టల వ్యవహారాన్ని సుప్రీం కోర్టు రాష్ట్రపతికి బిల్లుల విషయంలో గడువు విధించడానికి ముడిపెడుతూ ధన్‌ఖడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఓ సీనియర్ న్యాయవాది, పైగా ఉప రాష్ట్రపతి హోదాలో ఉండి ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని ప్రతిపక్షాలు సహా మేధో వర్గం తీవ్రంగా తప్పుబట్టింది. మరోవైపు.. బీజేపీ నేతలు సహా ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలపై పరోక్షంగా సుప్రీం కోర్టు స్పందించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తాము కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేసుకుంటున్నామనే ఆరోపణలు ఎదుర్కొంటున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అని బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం వ్యాఖ్యలు చేసింది.

## జమ్మూకశ్మీర్ ఉగ్రదాడిలో 20మంది మృతి



**జమ్మూ కశ్మీర్:** జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులు పేట్రగిపోయారు. అనంత్‌నాగ్ జిల్లా పహెల్ గామ్‌లో ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు టూరిస్టులపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల దాడిలో 20మంది టూరిస్టులు మరణించారు. పదిమందికిపై టూరిస్ట్‌లకు బుల్లెట్ గాయాలయ్యాయి. గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. సమ్మర్ సీజన్ కావడంతో మినీ స్విట్జర్లాండ్‌గా పేర్కొనే పహల్గాంలోని బైసరీన్ వ్యాలీ ప్రాంతాన్ని చూసేందుకు పర్యాటకులు పోటెత్తారు. అయితే, ఈ బైసరీన్ వ్యాలీని సందర్శించాలంటే కాలినడకన లేదంటే గుర్రాలమీద చేరాల్సి ఉంటుంది. దీన్నే అదునుగా భావించిన ముష్కరులు పర్యాటకులే లక్ష్యంగా కాల్పులు జరిపారు. ముష్కరుల కాల్పులపై అప్రమత్తమైన భారత భద్రతాబలగాలు కూంబింగ్ ముమ్మరం చేశాయి. పర్యాటకులపై దాడి చేసింది తామేనని టీఆర్ఎఫ్ ప్రకటించింది.

**ప్రధాని మోదీ ఆరా**

కాల్పుల ఘటనపై కేంద్రం అప్రమత్తమైంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అధ్యక్షతన ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించింది. మరోవైపు జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని దుబాయ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఖండించారు. కాల్పుల ఘటనపై అమిత్‌షాతో మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ఫోన్‌లోనే పరిస్థితులను అమిత్‌షా వివరించారు. అయితే ఘటనాస్థలికి వెళ్లాలని అమిత్‌షాకు సూచించారు.


## ఉగ్రవాదుల దష్టపన్నాగం ఎన్నటికీ నెరవేరదు



**న్యూఢిల్లీ:** టూరిస్టులే లక్ష్యంగా జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం లో జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ దురాగతానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతామని, ఎవరినీ విడిచిపెట్టే ప్రసకే లేదని అన్నారు. ఉగ్రవాదంపై పోరాటానికి భారత్ కృతనిశ్చయాన్ని ఇలాంటి దుష్టశక్తుల పన్నాగాలు నీరుగార్చలేవని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. దీనికి ముందు, సౌదీ పర్యటనలో ఉన్న మోదీ పహల్గాం ఘటనపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు ఫోన్ చేశారు. దాడి ఘటన గురించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తక్షణమే ఘటనా స్థలానికి వెళ్లి భద్రతా పరిస్థితిని సమీక్షించాలని చెప్పారు.

## ఉపరాష్ట్రపతి ధన్ ఖడ్ వ్యాఖ్యలకు

## కపిల్ సిబాల్ కౌంటర్!



**న్యూఢిల్లీ:** పార్లమెంటే సుప్రీం అంటూ ఉప రాష్ట్రపతి, రాజ్య సభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఎంపీ కపిల్ సిబాల్ పరోక్షంగా కౌంటరిచ్చారు. ఇక్కడ పార్లమెంట్ సుప్రిమా.. లేక కార్యనిర్వాహక శాఖ సుప్రిమా అనేది ప్రశ్నే కాదని, కేవలం రాజ్యాంగం మాత్రమే ఇక్కడ సుప్రీం అంటూ సిబాల్ తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా కపిల్ సిబాల్ స్పందించారు. భారతదేశంలో చట్టాన్ని ఎలా అర్థం చేసుకుంటుందనే దానికి కపిల్ సిబాల్ వివరణ ఇచ్చారు. ' పార్లమెంట్, కార్యనిర్వహాక శాఖ సుప్రీం కాదు.. రాజ్యాంగమే మన దేశంలో సుప్రీం. ఇప్పటివరకూ దేశం చట్టాన్ని ఇలానే అర్థం చేసుకుంది' అని స్పష్టం చేశారు. కాగా, రాజ్యాంగపరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే 'అల్టిమేట్ మాస్టర్స్' అని జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. . రాష్ట్ర గవర్నర్ పంపిన బిల్లులకు రాష్ట్రపతి నిర్ణీత గడువులోపు సమ్మతి తెలపాలని సుప్రీంకోర్టు గడువు విధించడంపై ధన్‌ఖడ్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసిన ధన్ ఖడ్.. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మరోసారి అదే తరహా వ్యాఖ్యలు చేశారు "ఎన్నికైన ప్రజాప్రతినిధులు జవాబుదారీతనంగా ఉండాలి. అది ఎమర్జెన్సీ విధించిన ప్రధాని అయినా సరే!. ప్రజలకు రక్షణ కల్పించేందుకే ప్రజాస్వామ్యం. రాజ్యాంగపరమైన అంశాల్లో ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైనది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదు. కాబట్టి పార్లమెంటే సుప్రీం అని పేర్కొ?న్నారు.

## ఉగ్ర హంతకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు




**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి ఘటనను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఖండించారు. ఈ ఘతుకానికి పాల్పడిన వారు తీవ్ర పరిణామాలను చవిచూస్తున్నారని, ఎవరినీ విడిచిపెట్టే ప్రసక్తి లేదని చెప్పారు. భద్రతా పరిస్థితిని సమీక్షించేందుకు శ్రీనగర్ వెళ్తున్నట్టు చెప్పారు. "పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రదాడి తీవ్రంగా బాధించింది. ఇందులో పాల్గొన్న వారికి విడిచిపెట్టే ప్రసక్తి లేదు. నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఘటన గురించి ప్రధానమంత్రి మోదీకి వివరించారు. సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం జరిపాను. అత్యవసర భద్రతా సమీక్ష కోసం శ్రీనగర్ వెళ్తున్నాను" అని అమిత్‌షా ఒక ట్వీట్‌లో తెలిపారు.

**రాజ్‌నాథ్ సింగ్ స్పందన**

హహల్గాంలో ఉగ్రదాడి ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురించేసిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. అమాయక పౌరులపై దాడి పిరికిపందల చర్య అని అన్నారు. బాధిత కుటుంబాలను తలుచుకుంటే ఆవేదన కలుగుతోందన్నారు. వారి క్షేమం కోసం ప్రార్థిస్తున్నట్టు చెప్పారు.

# మొదటిసారి ఇలాంటి దుర్మార్గాలు చూస్తున్నా

-మొదటిపేజీ తరువాయి

కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ పీఏసీ సమావేశంలో కూటమి ప్రభుత్వ కక్ష రాజకీయాలపై వైఎస్ జగన్ మండిపడ్డారు. ముంబై నటి జత్వానీని వేధించారంటూ సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయుల్ని కూటమి ప్రభుత్వం అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామంపై వైఎస్ జగన్ వైఎస్సార్‌సీపీ పీఏసీ మీటింగ్‌లో స్పందించారు. "రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. ప్రజా సమస్యలు, అన్యాయాలు, అక్రమాలు, అవినీతి ప్రజల్లోకి వెళ్లకుండా డైవర్షన్ చేస్తున్నారు. సీనియర్ ఐపీఎస్ అధికారి ఆంజనేయులును అరెస్ట్ చేయడం కూటమి కక్ష రాజకీయాలకు పరాకాష్ట. ఇదే కేసులో మరో ఇద్దరు పోలీస్ అధికారుల పట? ప్రభుత్వ తీరును కోర్టు తప్పుబట్టింది.

. మొదటి సారి ఇలాంటి దుర్మార్గాలు చూస్తున్నా. ఒక వ్యక్తిని ఇరికించడానికి కేసులు క్రియేట్ చేస్తున్నారు. తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారు. రాష్ట్రం ఎటువైపు వెళ్తుందో అర్థం కావడం లేదు. రాష్ట్రంలోని వ్యవస్థలను దిగజారుస్తున్నారు. దుష్ట సంప్రదాయాలకు తెర లేపుతున్నారు. ప్రభుత్వం ఇలా పోతే రాష్ట్రంలో అరాచకం తప్ప ఏం మిగలదు.

.. ఎంపీ మిథున్ రెడ్డిని(%వీూ వీఱ్త్రబఅ =వ౹౹ఎ%) కూడా టార్గెట్ చేశారు. ఎలాగైనా మిథున్‌రెడ్డిని ఇరికించాలని చూస్తున్నారు. కాలేజీ రోజుల్లో చంద్రబాబును పెద్దిరెడ్డి ఎదురించారు. కాబట్టే పెద్దిరెడ్డి కుటుంబంపై చంద్రబాబు కక్ష పెంచుకున్నారు. లేని ఆరోపణలు, తప్పుడు సాక్ష్యాలు సృష్టించి పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నారు. బాబు హయాంలో లిక్కర్ స్కాంపైనా గతంలో సీఐడీ కేసు పెట్టింది. మనం తెచ్చిన లిక్కర్ పాలసీ(%ూ=జూ ాఱనబశీతీ ్రాశీశ్రీఱఎ%) విప్లవాత్మకమైంది. ప్రైవేట్ దుకాణాలు తీసేసి ప్రభుత్వమే నిర్వహించింది. లిక్కర్ అమ్మకాలు తగ్గిస్తే లంచాలు ఇస్తారా? అమ్మకాలు పెంచితే లంచాలు ఇస్తారా? ఈ అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి.." అని పీఏసీ సభ్యులను ఉద్దేశించి వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు.

"విశాఖలో రూ.3వేల కోట్ల భూమిని ఊరు పేరులేని కంపెనీకి రూపాయికే కట్టబెట్టారు. లులూ గ్రూపునకు రూ.1500-2000 కోట్ల విలువైన భూమిని కట్టబెట్టారు. రాజధానిలో నిర్మాణపు పనుల అంచనాలను విపరీతంగా పెంచి దోచేస్తున్నారు. అప్పటి రేట్లతో పోలిస్తే సిమెంటు, స్టీల్ రేట్లు పెరిగాయి. రూ.36వేల కోట్ల పనులను ఇప్పుడు రూ.77 వేలకు పెంచారు. జ్యుడిషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ తీసేశారు. మొబలైజేషన్ అడ్వాన్స్‌లు తీసుకు వచ్చారు. ఇంత దోపిడీని గతంలో ఎప్పుడూ చూడలేదు. గతంలో అనేకసార్లు నేను చెప్పాను. గతంలో మనం చేసినట్టుగా ఎందుకు బటన్‌లు నొక్కలేదు అని అడిగాను. బటన్‌లు నొక్కితే చంద్రబాబు లాంటివారికి ఏమీ రాదు. ప్రజల ఖాతాలకే నేరుగా వెళ్తోంది. అందుకనే చంద్రబాబు బటన్‌లు నొక్కడంలేదు.

..రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు తగ్గిపోతున్నాయి. కాని, దేశవ్యాప్తంగా ఆదాయాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ పెద్దల జేబుల్లోకి ఆదాయాలు పెరుగుతున్నాయి. ఏదైనా ముఖ్యమైన ప్రజలకు సంబంధించిన సమస్య బయటకు వచ్చిందంటే, వెంటనే చంద్రబాబు డైవర్ట్ చేస్తున్నాడు. ఏమీలేకపోతే.. జగన్ మీద ఎవరో ఒకర్ని తీసుకు వచ్చి మాట్లాడిస్తున్నాడు. లేకపోతే ఎవరో ఒకర్ని అరెస్టు చేస్తున్నాడు. ప్రజల నోటిలోకి నాలుగేళ్లు ఇప్పుడు ఎందుకు పోవడంలేదు? మన ప్రభుత్వ పథకాలన్నీ ఎందుకు రద్దుచేశారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయి. ఆరోగ్యశ్రీ పూర్తిగా ఎత్తివేశారు. రూ.3500 కోట్ల బకాయిలు ఎందుకు పెట్టారు?

..ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడంలేదు. ప్రతి క్వార్టర్‌కు రూ.700 కోట్లు ఇవ్వాలి. ఫీజు రీయింబర్స్ మెంట్, వసతి దీవెన కింద రూ.3900 కోట్లు బకాయి గత ఏడాది పెట్టారు. ఇప్పుడు ఈ ఏడాది ప్రారంభమైంది. మళ్లీ ఈ ఏడాది ఫీజు రీయింబర్స్‌మెంట్ కలుపుకుంటే రూ.7వేల కోట్లకు గాను రూ.700 కోట్లు ఇచ్చాడు. ఏ రైతుకు గిట్టుబాటు ధరలేదు. పెట్టుబడి సహాయం లేదు. ఉచిత పంటల బీమా లేదు. వ్యవస్థల్లో పారదర్శకత లేదు. పెన్షన్లు నాలుగు లక్షలు తగ్గించాడు. కొత్తగా ఒక్క పెన్షన్ ఇచ్చింది లేదు. ఎక్కడ చూసినా రెడ్‌బుక్ పాలనే కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో %ూాజ% గణనీయమైన పాత్ర పోషించాల్సి ఉంటుంది. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు మమేకం కావాలి. జిల్లా అధ్యక్షులను సమన్వయం చేసుకోవాలి. పార్టీ నిర్మాణంలో భాగస్వామ్యాన్ని అందించాలి.

మొదటిసారి ఇలాంటి దుర్మార్గాలు చూస్తున్నా: వైఎస్ జగన్

..పార్టీ అధికారంలోకి వస్తుంది.. మరింతగా ప్రజలకు సేవలందిస్తుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. పార్టీకి చెందిన ప్రతీ కార్యక్రమాన్ని మనది అనుకుని చేసుకోవాలి. అందర్నీ కలుపుకుంటూ ముందుకు వెళ్లాలి. మన పార్టీకి పెద్దగా మీడియా లేదు. టీడీపీకి పత్రికలు, అనేక ఛానళ్లు ఉన్నారు. సోషల్ మీడియాలో వారికి ఉన్మాదులు ఉన్నారు. అందుకనే గ్రామస్థాయిలో కార్యకర్తను తయారు చేయాలి. అన్యాయాలను ఎదిరించడానికి, ప్రజల ముందు పెట్టడానికి ఫోన్ అనే ఒక బ్రహ్మాండమైన సాధనాన్ని వాడుకోవాలి. దీనిపై అందరికీ అవగాహన కల్పించాలి.

..కాంగ్రెస్ పార్టీని విభేదించి బయటకు వచ్చినప్పుడు మనపై ఇప్పటి మాదిరిగానే మనపై తప్పుడు ప్రచారాలు, దుర్మార్గపు ప్రచారాలు చేశారు. కాని ప్రజలు మనల్ని నమ్మారు, ఆశీర్వదించారు. ఇప్పుడు కూడా చంద్రబాబుపై వ్యతిరేకతను మూసేయడానికి వాళ్ల మీడియా ప్రయత్నిస్తుంది. కాని ప్రజల తీర్పే అంతిమం. వాళ్లిచ్చే నిర్ణయాన్ని ఎవ్వరూ మార్చలేరు. రాష్ట్రాన్ని ఒక భయంలో పెట్టి, పాలన కొనసాగించాలన్న చంద్రబాబు నాయుడి ధోరణిపై కచ్చితంగా ప్రజలు తగిన రీతిలో స్పందిస్తారు. చంద్రబాబు పెడుతున్న కేసులకు ఏమవుతుంది? జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరు. 16 నెలలు నన్ను జైల్లో పెట్టారు. పార్టీని నడిపే పరిస్థితులు లేకుండా చేశారు. కానీ ప్రజలు ఆశీర్వదించారు. ఇవాళ ప్రతి గ్రామంలో మన పార్టీ ఉంది. ఎవ్వరూ ఆపలేరు. ఈ ప్రభుత్వం ఎన్నికేసులు పెడితే, ప్రజలు అంతా స్పందిస్తారు.

..కలియుగంలో రాజకీయాలు ఈ రీతిలోనే ఉంటున్నాయి. కాని, భయపడి రాజకీయాలు మానుకుంటారు అనుకోవడం పొరపాటు. ఈ ప్రభుత్వం చేస్తున్న కుట్రలు, పన్నాగాలు తాత్కాలికం. మన పార్టీకి ఉన్న విలువలు, విశ్వసనీయత మనల్ని ముందుండి నడిపిస్తాయి. ప్రజలకు చేసిన మంచి ఇంకా ఆయా కుటుంబాల్లో బతికే ఉంది. ఈ మేరకు పీఏసీ సభ్యులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేయాలి. వారిలో స్ఫూర్తిని నింపాలి. కష్టాలనుంచే నాయకులు ఎదుగుతారు. ప్రతిపక్షంలో మనం చేసే పోరాటాలను ప్రజలు గుర్తిస్తారు. ఆశీర్వదిస్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మన చేసే పోరాటాలు, ప్రజా సమస్యలపట్ల స్పందిస్తున్న తీరును ప్రజలు గుర్తిస్తారు. ఒక పార్టీకి నాయకుడిగా వారి పనితీరు కూడా నా దృష్టికి వస్తుంది. ఇంకా టైముందిలే, తర్వాత చూద్దాంలే అన్న ధోరణి వద్దు.

..పార్టీలో అత్యున్నత స్థాయిలో ఉన్న మీరు స్పందిస్తే, ఆ సంకేతం పార్టీ శ్రేణులకూ వెళ్తుంది, ప్రజల్లోకి వెళ్తుంది. ఈ మూడు సంవత్సరాలు కూడా ప్రజల్లోకి ఉద్ధృతంగా వెళ్లాలి. ప్రజల తరఫున గట్టిగా ప్రశ్నించాలి.. పోరాటం చేయాలి. ఎలాంటి రాజీపడొద్దు. ప్రతి సమావేశంలోనూ అజెండాను నిర్దేశించుకుని దానిపైన డిస్కషన్ చేయాలి. పార్టీకి సూచనలు చేయాలి. పార్టీ ఐక్యంగా ఉండి, పార్టీ కార్యక్రమాలను బలోపేతంగా ముందుకు తీసుకెళ్లాలి. ఏ జిల్లాలో ఏ సమస్య వచ్చినా, ఆ సమస్య మనది అనుకుని దాని పరిష్కారం కోసం ప్రయత్నించాలి. వెంటనే కమిటీలు ఏర్పాటు చేసుకుని ముందుకు వెళ్లాలి. ఎవరో ఏదో ఆదేశాలు ఇస్తారని వెయిట్ చేయాల్సిన అవసరం లేదు, ప్రజలకు అండగా ఉండడం, పార్టీని బలోపేతం చేయడం అన్నది ముఖ్యం" అని వైఎస్ జగన్ చెప్పారు.

# 12 గంటల పాటు సుదీర్ఘ విచారణ..

-మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు రిమాండ్ రిపోర్టును కూడా సిట్ అధికారులు సిద్ధం చేశారు. వైద్య పరీక్షల అనంతరం రాజ్ కసిరెడ్డిని విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఏపీ లిక్కర్ స్కాంలో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి విచారణ ముగిసింది. సిట్ కార్యాలయంలో దాదాపు 12 గంటల పాటు విచారణ సాగింది. ఈ కేసుకు సంబంధించి సిట్ సేకరించిన ఆధారాలను చూపించి రాజ్ కసరెడ్డిని అధికారులు ప్రశ్నించారు. కొన్ని అంశాలు తనకు తెలియదని, సంబంధం లేదని కసిరెడ్డి చెప్పినట్లు సమాచారం. మద్యం కుంభకోణంలో కసిరెడ్డి నుంచి సిట్ బృందం కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. విచారణ ముగిసిన తర్వాత వైద్య పరీక్షల నిమిత్తం రాజ్‌ను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం కసిరెడ్డిని విజయవాడ కోర్టులో సిట్ అధికారులు హాజరుపర్చనున్నారు.


గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణానికి సంబంధించి రాజ్ కసిరెడ్డి కీలక సూత్రధారిగా సిట్ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో పలుమార్లు రాజ్‌కు నోటీసులు ఇచ్చినప్పటికీ దుమ్మాకొట్టేశారు. సిట్ అధికారులకు సహకరించకుండా తప్పించుకుని తిరుగుతుండటంతో



అతడిపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో నిన్న శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కసిరెడ్డిని అరెస్ట్ చేశారు పోలీసులు. రాత్రి సమయంలో హైదరాబాద్ నుంచి విజయవాడ సిట్ కార్యాలయానికి తీసుకొచ్చారు. ఈరోజు తెల్లవారుజామున నాలుగు గంటల వరకు కసిరెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించారు. మద్యం కుంభకోణానికి సంబంధించి వివిధ రూపాల్లో రాజ్‌ను విచారించారు. విచారణలో భాగంగా సాంకేతికపరమైన అంశాలతో పాటు మద్యం లావాదేవీలపై కూడా, డిస్టరీ కంపెనీలకు అనుమతులు ఏ విధంగా ఇచ్చారు అనే దానిపై ప్రశ్నించినట్లు తెలుస్తోంది.

ఇప్పటికే ఈ కేసులో పలువురి వద్ద నుంచి సేకరించిన స్టేట్‌మెంట్లను కసిరెడ్డి ముందు ఉంచి విచారించారు సిట్ అధికారులు. కొన్ని మంతనాలు చేసినట్టు కసిరెడ్డి ఒప్పుకున్నప్పటికీ మరికొన్నింటిలో తనకు ఎటువంటి సంబంధం లేదని చెప్పినట్లు తెలుస్తోంది. మరోవైపు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, మరికొంత మంది నుంచి సేకరించిన స్టేట్‌మెంట్ల ఆధారంగా మరికొన్ని ప్రశ్నలు సంధించినప్పటికీ కసిరెడ్డి తనకు తెలియదు అనే సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో మరోసారి ఈరోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండో విడతగా విచారణ జరిపారు. పదే పదే అనేక అంశాలు ప్రస్తావించినప్పటికీ కూడా కసిరెడ్డి పూర్తి స్థాయిలో సమాచారం ఇవ్వనట్లు తెలుస్తోంది.

# అమ్మకానికి విశాఖ



**విశాఖపట్టణం :** విశాఖ భూములంటే బంగారం. గోల్డ్ కంటే ఎంతో విలువైనవి. ఎందుకంటే విశాఖ అంటే నగరం కాదు.. అన్ని రాష్ట్రాల సంస్కృతలకు నిలయమైన సిటీ. ఇప్పుడే కాదు విశాఖలో 1990వ దశకం అంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ విశాఖలో కాస్ట్ ఆఫ్ లివింగ్ ఎక్కువగా ఉండేది. అక్కడ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సంస్థలతో పాటు నేవీ, సముద్ర తీర ప్రాంతం ఉండటంతో పర్యాటకుల సంఖ్య కూడా ఎక్కువగా ఉండటంతో ఉత్తరాంధ్రలో ఉన్న విశాఖపై ఏపీ వాసుల కన్ను పడింది అనేక మంది అక్కడకు వెళ్లి సెటలయి కోట్ల రూపాయలను ఆర్జించారు. మత్స్యకారులతో పాటు ఉత్తరాంధ్ర ప్రజలు అమాయకులు కావడంతో వారిని సులువుగా తమ బుట్టలో వేసుకోవడం సాధ్యమయిందని ఎవరైనా ఒప్పుకుంటారు. కోస్తాంధ్ర, రాయలసీమ నుంచి వెళ్లిన తర్వాతే విశాఖలో ఒకరకమైన వాతావరణం నెలకొందన్న వాదనలో నిజం లేకపోలేదు.. అయితే ఇప్పుడు ఈ సోది అంతా ఎందుకంటే.. కొన్ని దశాబ్దాలుగా విశాఖ నగరం విస్తరించింది. ఇప్పటికే విశాఖ, విజయనగరం దాదాపు కలసిపోయింది. ఇటువంటి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ కాబినెట్ కారు చౌకగా ఒక ఊరు పేరు తెలియని సంస్థకు 59 రూపాయలకే అరవై ఎకరాల వరకూ కట్టబెట్టడం చర్చనీయాంశమైంది. ది వైర్ పరిశోధాత్మక కథనంలోనూ అనేక ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూశాయి. సాఫ్ట్ వేర్ కంపెనీ అని చెప్పుకునే ఉర్సు కంపెనీ 2025లోనే రిజిస్టర్ అయిందని తెలిసి అందరూ అవాక్కవుతున్నారు. దీనిపై విశాఖలోనూ వ్యతిరేకత వ్యక్తమవుతుంది. సాఫ్ట్ వేర్ కంపెనీలను స్థాపించుకోవడానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇవ్వవచ్చు. అంతే తప్ప ఏకంగా భూములను కట్టబెట్టడమేంటన్న ప్రశ్న తలెత్తుంది. నిజానికి ప్రభుత్వమే హైటెక్ సిటీ లేదా మైండ్ స్పేస్ వంటి నిర్మాణాలు చేపట్టి నామమాత్రపు అద్దెకు లీజుకు ఇచ్చి ప్రోత్సహించవచ్చు. అంతే తప్పించి ఇలా భూములను విక్రయించుకుంటూ పోతే ఎలా అన్న ప్రశ్నకు మాత్రం ఎవరు సమాధానం చెప్పలేని పరిస్థితి. అసలు ఉర్సా అనే కంపెనీ పుట్టుకను వింటనే ఆశ్చర్యమేస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రిజిస్టర్ అయిన కంపెనీ ఎన్ని వేల కోట్ల పెట్టుబడులు పెడుతుంది? అదేమైనా కార్పొరేట్ కంపెనీయా అంటే అదీ కాకపోయె. ఉర్సా అనే పేరు కూడా వినని కంపెనీకి కాపులుప్పలపాడులో 56 ఎకరాలు, టీసీఎస్ కు ఇచ్చిన చోట3.6 ఎకరాలు కేటాయించింది. ఉర్సా క్లస్టర్ కంపెనీకి అప్పనంగా భూముల కేటాయించడంపై ఇప్పటికే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం ఇద్దరు డైరెక్టర్లతో ప్రారంభమైన ఈ కంపెనీ కేవలం పది లక్షల రూపాయల పెట్టుబడితో ప్రారంభమైందని ది వైర్ ఇన్విస్టిగేషన్ లో వెల్లడయింది. అంతేకాదు ఇందులో ఇద్దరు డైరెక్టర్లు సతీష్ అబ్బూరి, కౌశిక్ పెందుర్తి అమెరికాలో ఒక సాఫ్ట్ వేర్ కంపెనీలో పనిచేస్తూ వారు ఇక్కడ ఐటీ పరిశ్రమను నెలకొల్పేందుకు ముందుకు వచ్చారని ది వైర్ కథనం వెల్లడించింది.. కంపెనీ పేరుతో ఇప్పటి వరకూ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ లో ఒక్క కార్యాలయం కూడా లేదని తెలిసింది. కేవలం ఏదో ఒక ఇంటి అడ్రస్ ఇచ్చి భూములను కారు చౌకగా కొట్టేశారంటున్నారు. కనీసం కంపెనీకి ఫోన్ నెంబరు కూడా లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది. కనీం ఇంటి అడ్రస్ కూడా లేకపోవడం సందేహాలకు కారణంగా మారింది. రెసిడెన్షియల్ ఫ్లాట్ అడ్రస్ పెట్టి స్థలాలను విశాఖలో తీసుకునేందుకు ప్లాన్ చేశారని ది వైర్ కథనం ప్రచురించింది. ఈ కంపెనీ వయసు కేవలం రెండు నెలలు మాత్రమే. ఏపీ, తెలంగాణలలో ఇప్పటి వరకూ ఎలాంటి ఐటీ కార్యకలాపాలు నిర్వహించిన దాఖలాలు లేవని తేలింది. అయితే ఇదేకంపెనీ తెలంగాణ ప్రభుత్వంతోనూ ఐదు వేల కోట్ల రూపాయలతో ఒప్పందం చేసుకోవడం కూడా చర్చనీయాంశమైంది. ఉర్సా కంపెనీకి ఏపీ ప్రభుత్వం ఇచ్చిన భూమి విలువ వెయ్యికోట్లకుపైగానే ఉంటుందనిచెబుతున్నారు. ఇదే సమయంలో 2,500 మందికి మాత్రమే ఉపాధిఅవకాశాలు ఇవ్వనుందని కూడా ప్రభుత్వం చెబుతుంది.

## మే 2న అమరావతికి ప్రధాని రాక

-మొదటిపేజీ తరువాయి

రహదారుల్లో వచ్చే వాహనాలు అమరావతికి చేరుకోవడానికి పెద్దఎత్తున పోలీసులను మోహరించి ఎలా వెళ్లాలో సూచనలు చేస్తారు. అత్యధికంగా గుంటూరు రేంజ్ పరిధిలోని సిబ్బందికి విధులు కేటాయించారు. దీంతోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి రప్పిస్తున్నారు. దూర ప్రాంతాలకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది ఏప్రిల్ 30కల్లా రిపోర్టు చేసేలా విధులు కేటాయిస్తున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ఎవరైతే పర్యవేక్షణాధికారి ఉంటారో ఆయనే తన కింద పనిచేసే సిబ్బందిని కూడా వారి ప్రాంతాల నుంచి తీసుకు రావాల్సి ఉంటుంది. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన గ్యాలరీ..మార్గాల్లో విధి నిర్వహణ సీరియస్‌గా తీసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఐజీ, డీఐజీ, ఎస్పీ స్థాయి కలిగిన 10 మందికి పైగా ఐపీఎస్‌లు, 70 మంది వరకు ఏఎస్పీలు, 100 మంది దాకా డీఎస్పీలు..మిగిలిన వారు సీఐ, ఎస్సైలు, మెన్ ఉంటారు. బాంబు స్క్వాడ్ ఇతరత్రా బందాలు పెద్దఎత్తున బందోబస్తు విధుల్లో ఉండేలా చూస్తున్నారు. అమరావతిలో ప్రధాని పర్యటనకు సంబంధించి సీఆర్డీఏ చకచకా ఏర్పాట్లు చేస్తోంది. మే 2న సచివాలయం వెనుక 250 ఎకరాల్లో భారీ సభ ఏర్పాటు చేస్తున్నారు. వేదిక వద్దకు వచ్చేందుకు పలు మార్గాలను అధికారులు ఖరారు చేశారు. సాయంత్రం 4గంటలకు కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ఈ మార్గాల్లో రాత్రి సమయాల్లో అద్దె ప్రాతిపదికన లైటింగ్ ఏర్పాటు చేసేందుకు రూ.2.41 కోట్లతో స్వల్ప టెండరు ప్రకటనను పిలిచారు. రూ.55.92 లక్షలతో వేదిక వద్ద, రూ.24.31 లక్షలతో పార్కింగ్ ప్రదేశాలు, రూ.58.20 లక్షలతో కంటిన్‌జెంట్ రూట్, వీవీఐపీ, ఒకటో రూట్లలో, రూ.47.49 లక్షలతో 2, 3, 4 వీఐపీ రూట్లలో, రూ. 55.61 లక్షలతో 5, 6, 7 మార్గాల్లో విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ నెల 24వ తేదీ 3 గంటల వరకు బిడ్లు దాఖలు చేసుకునేందుకు అవకాశం ఇచ్చారు.

## తెదేపా నేతలపై వేధింపులకు సీఐడీని వినియోగించిన జగన్

-మొదటిపేజీ తరువాయి

నమోదయ్యాయి. మా వల్ల ఏ అధికారీ ఇబ్బంది పడిన పరిస్థితి లేదు. గత వైకాపా పాలనలో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టారు. మా పార్టీ నేతలందరిపైనా తప్పుడు కేసులు పెట్టారు. తెదేపా కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. మహిళలు అని చూడకుండా బెదిరింపులకు పాల్పడ్డారు. తెదేపా నాయకులను వేధించడానికి సీఐడీని వినియోగించిన వ్యక్తి జగన్. కూటమి ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకెళ్లడం లేదు. తప్పు చేసిన వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నాం. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల్లో ఎంత ఆవేశం ఉన్నా, గత ప్రభుత్వంలో తప్పు చేసిన వారి పట్ల ఓ పద్ధతి ప్రకారం చట్టపరంగానే వెళ్తున్నాం. వైకాపా ప్రభుత్వంలో పనిచేసిన అధికారులే ఎందుకు అరెస్టు అవుతున్నారో ఆ పార్టీ ఆత్మవిమర్శ చేసుకోవాలి. జగన్ వల్ల గతంలో శ్రీలక్ష్మి లాంటి అధికారులు జైలుకు కూడా వెళ్లారు" అని అనిత అన్నారు. జగన్ 4 గోడల మధ్య కాకుండా ప్రజల్లోకి వచ్చి అక్రమ కేసులు లాంటి మాటలు మాట్లాడితే, ప్రజలే సరైన సమాధానం చెప్తారన్నారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకే డోర్ డెలివరీ హత్య కేసు పునర్ విచారణ జరుగుతోందని అనిత తెలిపారు

## ఎన్విరాన్ మెంటల్ సిటీగా అమరావతి

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ముందు అద్భుత అవకాశం ఊరిస్తోంది. రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అమరావతిని నిర్మించే పనిలో ఉంది. అందులో భాగంగానే అమరావతిలో స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, అమరావతి ఎయిర్‌పోర్టు, అమరావతి రైల్వే లైన్.. ఇలా ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపడుతోంది. అలాగే ప్రపంచంలోనే పూర్తిగా పునరుత్పాదక శక్తితో నడిచే మొదటి నగరంగా అమరావతిని నిలిపేలా ప్రభుత్వం, అధికారులు పనిచేస్తున్నారు. అమరావతిని గ్రీన్‌ఫీల్డ్ నగరంగా అభివృద్ధి చేస్తున్న అధికారులు.. అమరావతి రాజధాని అవసరాల కోసం సౌర, పవన, జలవిద్యుత్ వనరుల నుంచి 2,700 మెగావాట్ల క్లీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మరోవైపు అమరావతి పునఃప్రారంభానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకానున్న సంగతి తెలిసిందే. మే 2వ తేదీన ప్రధాని మోదీ చేతుల మీదుగా అమరావతి రీలాంఛింగ్ కార్యక్రమం జరగనుంది. మొత్తం 65 వేలకోట్ల అంచనా వ్యయంతో అమరావతి నిర్మాణాన్ని చేపడుతున్నారు. 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో కృష్ణా నదీతీరంలో అమరావతి కొలువు దీరనుంది. విజయవాడ, గుంటూరు నగరాల మధ్య పర్యావరణహిత రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దనున్నారు. పూర్తిగా గ్రీన్ ఎనర్జీ వినియోగం ద్వారా అమరావతిని ప్రపంచానికి ఓ రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దాలని అధికారులు భావిస్తున్నారు. ఇందుకోసం 2,700 మెగావాట్ల విద్యుత్‌ను సౌర, పవన, జలవిద్యుత్ ద్వారా ఉత్పత్తి చేయనున్నారు. పునరుత్పాదక శక్తి వనరుల వినియోగం ద్వారా శిలాజ ఇంధనాల అవసరాన్ని తొలగించాలని.. పర్యావరణహిత నగరంగా అమరావతిని తీర్చిదిద్దాలని అధికారుల ఆలోచన. మరోవైపు 2050 నాటికి అమరావతికి 2.7 గిగావాట్ల విద్యుత్ అవసరమవుతుందని అధికారుల అంచనా. ఇందులో కనీసం 30 శాతాన్ని సోలార్, విండ్ పవర్ ద్వారా ఉత్పత్తి చేయాలని ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందుకోసం రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థలను తప్పనిసరి చేయాలనే ఆలోచన ఉంది. ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టులలో కనీసం మూడో వంతు వాటికి ఈ రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. అలాగే అమరావతి ప్రజా రవాణా వ్యవస్థలో కూడా రెన్యువబుల్ ఎనర్జీ వినియోగించాలని ఆలోచిస్తున్నారు. మెట్రో, ఎలక్ట్రిక్ బస్సులను రెన్యువబుల్ ఎనర్జీతోనే నడిపించాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పార్కులు, బస్ స్టాపులు, నడకదారుల్లో సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయడం ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి చేయాలని ఆలోచిస్తున్నారు. మొత్తంగా పూర్తి స్థాయిలో పునరుత్పాదక శక్తితో నడిచే మొదటి నగరంగా అమరావతిని తీర్చి దిద్దాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు.

మరో కొత్త రైల్వే లైన్

కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏపీలో మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణంలో వేగం పెరిగింది. ఇప్పటికే పలు జాతీయ రహదారుల విస్తరణ పనులు జోరందుకున్నాయి. అలాగే కొత్త రహదారి ప్రాజెక్టులు, నూతన రైల్వే లైన్లకు కూడా కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఇక ఏళ్ల తరబడి స్తబ్దుగా ఉన్న రైల్వే ప్రాజెక్టు పనుల్లో కూడా కదలిక వచ్చింది. ఈ క్రమంలోనే కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ నిర్మాణ పనుల్లో కదలిక వచ్చింది. కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ ఆ ప్రాంతవాసుల 60 ఏళ్ల కల. ఇటీవల రాష్ట్ర ఎంపీలు కూడా కోటిపల్లి-నర్సాపురం రైల్వే లైన్ పనులు వేగవంతం చేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ క్రమంలోనే కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ పనుల గురించి అప్ డేట్ ఇచ్చారు. కోటిపల్లి- నరసాపురం రైల్వే లైన్ నిర్మాణానికి అయ్యే ఖర్చును పూర్తి కేంద్రమే భరించేలా ఆలోచన చేస్తున్నట్లు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. కొంతమంది రైతులు కోర్టుకు వెళ్లటంతోనే కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ అలైన్‌మెంట్ పనులలో జాప్యం జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. అన్ని సమస్యలను పరిష్కరించి రైల్వేలైన్ నిర్మాణ పనులు వేగవంతం చేస్తామన్నారు. కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ నిర్మాణానికి 2001లో కేంద్రం ఆమోదించింది. రూ.1,045.20 కోట్లతో నిర్మాణం చేపట్టేందుకు 2001 డిసెంబర్‌లో ఆమోదం తెలిపింది. 2009 నాటికల్లా ఈ రైల్వే లైన్ నిర్మాణం పూర్తికావాల్సి ఉంది. అయితే వివిధ కారణాలతో ఈ ప్రాజెక్టు ముందుకు కదలడం లేదుమరోవైపు కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం భూమిని కేటాయించాల్సి ఉందని 2024 ఆగస్టులో రైల్వేశాఖ తెలిపింది. 57.21 కిలోమీటర్ల ఈ లైన్ నిర్మాణానికి 416.79 హెక్టార్ల భూమి అవసరమని.. ఈ భూమిని రాష్ట్ర ప్రభుత్వం అప్పగించాల్సి ఉందని పేర్కొంది. కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్.. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను కలిపే ముఖ్యమైన రైల్వే ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టులో భాగంగా గోదావరి నదిపై మూడు ప్రధాన వంతెనలు నిర్మించాల్సి ఉంటుంది. అయితే అలైన్‌మెంట్ ఖరారు. భూ కేటాయింపుల కారణంగా కోటిపల్లి నరసాపురం రైల్వేలైన్ నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. అయితే కేంద్ర మంత్రి తాజా ప్రకటనతో ఈ ప్రాజెక్టు పనుల్లో వేగం పెరుగుతుందేమో చూడాలి.

## సంపాదకీయం

# సంకుచిత రాజకీయాలతో మతతత్త్వానికి ఆజ్యం

మహారాష్ట్రలో ముస్లిం సత్యశోధక్ మండలి వ్యవస్థాపకుడు, ముస్లిం లౌకిక, ప్రజాస్వామ్య, సంస్కరణవాది హమీద్ దల్వాయి ఇస్లాం మత, సామజిక, రాజకీయ చరిత్రతో పాటుగా ముస్లిం మనస్తత్వాన్ని ఎలాంటి అపోహలు లేకుండా నిస్పాక్షికంగా విశ్లేషిస్తూ 'లౌకిక భారతదేశంలో ముస్లిం రాజకీయాలు' అనే గ్రంథాన్ని రాశారు. ఈ పుస్తకాన్ని ఆనందేశి నాగరాజు తెలుగులోకి అనువదించారు. నేటి భారతంలో ఒకవైపు అన్నిరకాల అభివృద్ధి నిరోధక, ఛాందస, పునరుద్ధరణ సంప్రదాయవాదులు, మరోవైపు ఆధునిక ఉదారవాదుల మధ్య నిజమైన సంఘర్షణ జరుగుతున్నది. భారతీయ రాజకీయ నాయకులు దూరదృష్టి లోపించి స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల వారు ఎల్లప్పుడూ సంప్రదాయవాదాన్నీ, మతతత్వాలను బుజ్జగిస్తారు. ఏనాడూ వాటిని వ్యతిరేకించరు. అందువల్ల, అన్ని రకాల మతతత్వాలపై రాజకీయాలకతీతంగా ఉమ్మడి పోరు చేయడానికి అన్నివర్గాల ఉదారవాద మేధావుల మధ్య అంగీకారం ఏర్పడాల్సిన అవసరం ఉన్నది. ఇదిగనుక జరగకపోతే, భారత దేశంలో ఉదారవాదం, ప్రజాస్వామ్యం క్రమంగా నశించి తీరుతాయి. దల్వాయి భారతదేశంలోని సెక్యులర్ పార్టీల నిజ స్వరూపాన్ని బట్టబయలు చేస్తూ ఇలా అన్నాడు భారతదేశంలో మతతత్వాన్ని సమూలంగా నిర్మూలించడానికి ఏ రాజకీయ పార్టీ కూడా కచ్చితమైన చర్యలు తీసుకోవడం లేదు. వారు ముస్లింలను సంతృప్తి పరచడానికే చూస్తారు. నా సొంత పార్టీ ఎస్ఎస్‌పీ కూడా ఇందుకు మినహాయింపు కాదు. రాజకీయాలకతీతంగా ఈ సమస్య పరిష్కారం కోసం ఒక సంస్థ ఏర్పడాలి. హమీద్ దల్వాయి మహారాష్ట్రలోని ఒక పల్లెటూరులో నిరుపేద ముస్లిం కుటుంబంలో 1932లో జన్మించారు. మూడుసార్లు తలాక్ (విడాకులు) పదాన్ని ఉచ్చరించి ముస్లిం వివాహితకు భర్త యథేచ్ఛగా విడాకులు ఇవ్వవచ్చని చెప్పే ముస్లిం వ్యక్తిగత షరియా చట్టాన్ని ఆధునీకరించాలనీ, ముస్లింలలో బహు భార్యత్వాన్ని నిషేధించాలనీ, ఉమ్మడి పౌర చట్టాన్ని రూపొందించాలనే డిమాండ్‌తో దేశంలోనే మొట్టమొదటి సారిగా ఉద్యమించిన నిజమైన లౌకికవాద ముస్లిం మేధావి, సాంఘిక సంస్కర్త హమీద్. హేతువాది అయిన దల్వాయి అన్ని మతాల్లోని మూఢ నమ్మకాలను ప్రశ్నించి పౌర సమాజంలో అన్నిరకాల మత ప్రమేయాన్ని నిషేధించాలని కోరారు. మొదట జయప్రకాశ్ నారాయణ నేతృత్వంలోని ఇండియన్ సోషలిస్ట్ పార్టీలో పనిచేసినా, తర్వాత రాజకీయ పార్టీలకు అతీతంగా ముస్లిం సమాజంలో సాంఘిక సంస్కరణల కోసం అవిశ్రాంతంగా కృషిచేశారు. పత్రికా విలేకరిగా పనిచేసినా, మరాఠీలో కథలతో పాటుగా జాతీయ సమగ్రత, లౌకిక, ప్రజాస్వామ్య వ్యవస్థల ఏర్పాటుకు ముస్లిం సమాజంలో, హిందువులలో సాంఘిక సంస్కరణల ఆవశ్యకతపై మరాఠీలో గ్రంథాలు రాశారు. అన్ని మతాల బోధనలలో శాంతి, సహనంతో పాటుగా కాలంచెల్లిన అశాస్త్రీయ భావాలూ, లౌకిక, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన అంశాలూ ఉంటాయి. ఆయా మతానుయాయులలో ఆధునిక మానవీయ, లౌకికవాద, ప్రజాస్వామ్య భావాలతో ప్రేరేపితులైన వ్యక్తులు కాలానుగుణంగా తమ తమ మతాలలో సంస్కరణలు తెచ్చినట్టయితే, ఆ మతస్థులు దేశ లౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థలో భాగస్వాములవుతారని దల్వాయి చెప్తూ నేను కొందరు ముస్లింల వైఖరిని విమర్శిస్తున్నానంటే, అది తమ మత విశ్వాసాలతో సంబంధం లేకుండా సమస్త భారతీయుల, దేశ విశాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చేస్తున్న విమర్శ మాత్రమే. ముస్లింలందరిపై చేస్తున్న విమర్శ కాదని స్పష్టం చేశారు. భారతదేశంలో లౌకికవాదానికి దిశా నిర్దేశం చేస్తూ భారతదేశంలోని నాగరీకులందరికి ఉమ్మడి పౌర స్మృతిని ఏర్పాటుచేయాలని పట్టుబట్టాలి. దేశంలోని అన్ని వివాహాలను ఉమ్మడి పౌర స్మృతి ప్రకారం నమోదు చేయడాన్ని తప్పనిసరి చేయాలి. మత మార్పిడులను అనుమతించరాదు. రహదారులలో రాకపోకలకు ఇబ్బందికరంగా నిర్మించిన మందిరాలనూ, మసీదులను, ఇతర ప్రార్థనా స్థలాలను తొలగించాలి. అన్ని మతాల ఆస్తులపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. వీటిద్వారా వచ్చిన ఆదాయాన్ని కేవలం విద్య, సంక్షేమ పథకాలపైనే వెచ్చించాలి. కశ్మీర్‌కు ఇచ్చిన ప్రత్యేక ప్రతిపత్తిని రద్దుచేయాలి. ఉర్దూ భాషాభివృద్ధికి అవకాశాలు కల్పించాలి. పూర్తిగా ఉర్దూ మాధ్యమంలో బోధించే పాఠశాలలకు పూర్తి భద్రత కల్పించాలి. అయితే, రాష్ట్రాల్లో ఉర్దూను 2వ అధికార భాషగా ప్రకటించాలనే డిమాండ్‌ను కచ్చితంగా తిరస్కరించాలి. భారత దేశంలోని మహిళల స్థాయిని, హక్కులను ఒకే ఒక ఉమ్మడి పౌరస్మృతి ప్రకారం నిర్దేశించాలి. ముస్లిం మహిళలు ధరించే పరదా (బురఖా) విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలి. దేశ ఆర్థిక, వ్యవసాయరంగాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మాత్రమే గోవధనిషేధంపై నిర్ణయం తీసుకోవాలి. కుటుంబ నియంత్రణను పౌరులందరికీ తప్పనిసరి చేయాలి. తమ మతం కారణంగా ఈ సంస్కరణలను వ్యతిరేకించే ముస్లింలకు షరియా చట్టంలోని అన్ని అంశాలను కచ్చితంగా వర్తింపజేయాలి. భారతదేశ ప్రజలందరినీ లౌకిక విలువలతో సమైక్య పరచడం ఒక్కటే భారత మతతత్వ సమస్యకు పరిష్కారం అని ప్రతిపాదించారు. ఇస్లాం మతంలో సంస్కరణల ఆవశ్యకతను హమీద్ దల్వాయి ఈ పుస్తకంలో వివరించాడు. నిజమైన ప్రజాస్వామ్య, లౌకికవాదం మన దేశంలో వేళ్లూనుకోవాలంటే హమీద్ దల్వాయి రచనలు ప్రతీ భారతీయుడు చదివి తీరాలి.

# రిచ్ రిచ్చర్... పూర్... పూరర్

నిత్యావసరాల ధరలు నింగిని తాకుతుండడంతో సామాన్య ప్రజల జీవన పరిస్థితులు తారుమారవుతున్నాయి.దేశాన్ని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య ఆర్థిక అసమానత. జనాభాలోని ఒక్క శాతం మంది వద్ద ఐదింట ఒకవంతు జాతి ఆదాయం పోగుపడి ఉంటోందని అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. జనాభాలో సగం మంది దేశ ఆదాయంలో 13 శాతాన్ని మాత్రమే పొందుతున్నారు. ప్రధాని మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో దీనిని నిర్మూలించడానికి ప్రగల్భాలు తప్ప చేసిందేమీ లేదు. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన దేశ ఆర్థిక పరిస్థితి భేషుగా ఉందని మోడీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే పైన పటారం లోన లొటారం. ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువగా సామాన్య ప్రజలు సతమతమవుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగాలు దొరుకుతున్నాయి. కానీ ఆదాయమే అనుకున్నంత స్థాయిలో ఉండడం లేదు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఇంకా అధ్వాన్నం. పట్టణ ప్రజలు తమ ఆదాయాలు స్తబ్ధుగా ఉన్నాయని, ఖర్చులు మాత్రం పెరిగిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఏడాది మార్చి నెలలో 19 ప్రధాన నగరాల్లో నిర్వహించిన సర్వేలో కొన్ని వాస్తవాలు బయటపడ్డాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది మార్చి నాటికి సరకుల ధరలు బాగా పెరిగాయని పట్టణ వాసుల్లో 90 శాతం మంది చెప్పారు.దీంతో సామాన్యుల జేబులకు చిల్లులుపడుతున్నాయి. దేశంలో వేతనాల అంతరం పెరుగుతోంది. అధికార రంగాలు జీతాల పెంపుదలతో రాణిస్తుండగా, సామాన్య కార్మికుడి జీతాలుమాత్రం ఎక్కడ వేసిన గొంగళి అన్నచందంగా ఉంటోంది. గత దశాబ్దకాలంలో సాధారణ జీతాలు పొందే కార్మికులు కానీ, స్వయం ఉపాధి పొందే వ్యక్తులు కానీ సగటు వాస్తవ ఆదాయాలు స్తబ్ధుగా లేదా తగ్గుదలలో ఉండడం గమనార్హం. తక్కువ ఆదాయంతో జీవనం సాగిస్తున్న సాధారణ కార్మికులు తమ ఆదాయంలో కంటితుడుపు పెరుగుదలను మాత్రమే చూశారు.ఇది పాలకులకు, పాలింపబడేవారికి మధ్య పెరుగుతున్న అగాధాన్ని స్పష్టంగా గుర్తు చేస్తోంది. ఇది నాణ్యమైన ఉపాధి కోసం ఆరాటం, పోరాటం సాగించే పరిస్థితికి ఆందోళనకరమైన సంకేతం. ఈ పరిస్థితుల్లో పార్లమెంట్ సభ్యుల జీతాలు, భత్యాలు ఇప్పుడు 2018 ఏప్రిల్ తరువాత మొదటిసారిగా సవరణకు నోచుకోవడం చర్చనీయాంశం అవుతోంది. ఎంపిలకు ఇదివరకు రూ. 1 లక్ష ఇస్తుండగా, ఇప్పుడు నెలకు రూ. 1.24 లక్షలు ఇస్తారు. అలాగే వారి రోజువారీ భత్యం రూ. 2000 నుండి రూ. 2500కు పెరిగింది. మాజీ ఎంపిలకు పెన్షన్ రూ.25,000 నుంచి రూ.31,000 కు పెరిగింది. ఐదేళ్లు దాటి సేవ చేసినందుకు సంవత్సరానికి అదనంగా రూ. 2500 లభిస్తాయి. ఆదాయం పన్ను చట్టం ప్రకారం వ్యయ ద్రవ్యోల్బణ సూచిక ఆధారంగా ఈ పెంపు జరిగినట్టు



పార్లమెంట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ తన నోటిఫికేషన్‌లో వివరించింది. ఇక రెగ్యులర్ జీత కార్మికుల పరిస్థితిని పరిశీలిస్తే సగటు నెలవారీ వాస్తవ ఆదాయాలు ఏటా 1.2 శాతం వంతున తగ్గాయని ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024 వెల్లడించింది.2012లో రూ. 12,100 వరకు ఉండగా, 2019 నాటికి రూ. 11,155 వరకు తగ్గింది. అలాగే 2022 నాటికి 0.7 శాతం వరకు తగ్గి, రూ. 10,925కు చేరుకుంది. ఇక స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తుల సగటు వాస్తవ ఆదాయాలు ఏటా 0.8 శాతం తగ్గాయి. 2019లో రూ. 7017 వరకు ఉండగా, 2022 లో రూ.6843 వరకు తగ్గడం గమనార్హం. క్యాజువల్ కార్మికుల సగటు నెలవారీ వాస్తవ ఆదాయాలు పరిశీలించగా, వార్షికంగా 2.4 శాతం పెరిగింది. 2012లో రూ. 3701 నుండి 2019లో రూ. 4364కి పెరిగింది. మళ్లీ వార్షికంగా 2.6 శాతం పెరిగి, 2022లో రూ. 4712కు చేరింది. కార్మికుల వాస్తవ ఆదాయాలు లేదా వేతనాల్లో నిరంతరం పెరుగుదల ఉంటే ఆర్థిక వ్యవస్థకు సానుకూల సంకేతంగా, మెరుగైన నాణ్యతగల ఉపాధి సృష్టికి సూచికగా పేర్కొనవచ్చు. కానీ దేశంలో సాధారణ కార్మికులకు వాస్తవ వేతనాల్లో స్వల్పపెరుగుదల మాత్రమే ఉంటోంది. సాధారణ జీతం పొందే కార్మికులు, స్వయం ఉపాధి పొందే వారి వాస్తవ ఆదాయాలు పెరగకపోగా, తగ్గుతున్నాయని నివేదిక వెల్లడించింది. 2000 2022 మధ్య ఉపాధి కల్పన నాణ్యత పేలవంగా ఉందని సూచిస్తున్నట్టు నివేదిక పేర్కొంది. రూ. 5000 వరకు నెలవారీ వేతనాలు కలిగిన రెగ్యులర్ కార్మికుల నిష్పత్తి పదేళ్ల కాలంలో 7.7% పాయింట్లు తగ్గిందని 2012 లో 34.6 శాతం ఉండగా, 2022 లో 26.9 శాతానికి తగ్గిందని నివేదిక వివరించింది.దీనివల్ల కుటుంబ ఖర్చులు భరించలేని విధంగా పెరిగాయని వెల్లడించారు. ఉద్యోగాల సంగతి ఎలా ఉన్నా అవసరాలు తీర్చుకోడానికి అనేక ఇబ్బందులు పడవలసివస్తోందని తమ పరిస్థితిని వివరించారు. దేశ ప్రజల్లో 20 కోట్ల మంది దారిద్ర్యరేఖ దిగువన కునారిల్లుతున్నారు. 23 కోట్ల మంది రోజుకి రూ. 375 కంటే తక్కువ ఆదాయంతో జీవితాలు భారంగా గడుపుతున్నారు. మరోవైపు కుబేరులు మరీ కుబేరులవుతున్నారు. ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ మరోసారి సంపన్నుల జాబితాలో తొలిస్థానంలో నిలిచారు. ఫోర్బ్ సంస్థ విడుదలచేసిన సంపన్నుల జాబితా 2025లో ముందు వరుసలో ఉన్నారు. 342 బిలియన్ డాలర్ల నికర విలువతో ఆయన అగ్రస్థానం దక్కించుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే మస్క్ సంపద 147 బిలియన్ డాలర్లు పెరిగింది. ప్రపంచ కుబేరుడు మస్క్‌కు టెస్లా, స్పేస్ ఎక్స్, ఎక్స్ వంటి ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలు ఉన్నాయి. ప్రస్తుతం యుఎస్ 902 మంది సంపన్నులతో బిలియనీర్ హబ్‌గా కొనసాగుతోంది.చైనాలో 516 మంది బిలియనీర్లు ఉండగా, భారత్‌లో 205 మంది ఉన్నారు. ప్రముఖ భారత వ్యాపారవేత్త ముకేశ్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థానంలో నిలిచారు. ఆసియాలో అత్యంత సంపన్న భారతీయుడిగా కొనసాగుతున్నారు. మరో భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ 56.3 బిలియన్ డాలర్ల సంపదతో 28వ స్థానంలో ఉన్నారు. ఆసియాలో అత్యంత ధనవంతుడైన నాలుగో వ్యక్తి, దేశంలో అత్యంత ధనవంతుడైన రెండో వ్యక్తిగా నిలిచారు. చైనాకు చెందిన జాంగ్ యిమింగ్ 65.5 బిలియన్ డాలర్లతో ఈ జాబితాలోని బిలియనీర్లలో 23వ స్థానం దక్కించుకోగా, అదే దేశానికి చెందిన జాంగ్ షాన్షాన్ 57.7 బిలియన్ డాలర్లతో 26 వ స్థానంలో ఉన్నారు. ఫోర్బ్ బిలియనీర్ల జాబితా ప్రకారం ఈసారి 288 మంది కొత్త వ్యక్తులు ఇందులో చేరారు.

# ఆకాశవాణి తొలి స్వరకర్త

సుప్రసిద్ధ వాగ్గేయకారునిగా, స్వరకర్తగా, గీత రచయితగా, విజయవాడలోని ఆకాశవాణి సంచాలకులుగా రేడియో శ్రోతలకు చిరపరిచితులు. అయన తొలితరం సంగీత దర్శకుల్లో ఒకరు. ఆయన రచించిన వాగ్గేయకార చరిత్ర 20వ శతాబ్దంలో తెలుగులో వచ్చిన గొప్ప పుస్తకాల్లో ఒకటి. 1947 లో దేశం స్వాతంత్ర్యం పొందిన అర్థరాత్రి భారత ప్రధాని సుప్రసిద్ధ ప్రసంగం పూర్తవగానే రజనీ రచించి, స్వరపరచిన 'మాదీ స్వతంత్రదేశం, మాదీ స్వతంత్ర జాతి' టంగుటూరి సూర్యకుమారి గానం ఆసేతుహిమాచలం ప్రతిధ్వనించింది. తొలి స్వాంత్ర్య దినోత్సవం రోజున స్వయంగా రచించి స్వరపర్చిన 'జయభేరి, వాయించు నగారా గీతం' మద్రాసు ఆకాశవాణి కేంద్రం నుంచి ప్రసారమయ్యాయి. ఆ తర్వాత అర్థశతాబ్దం పైగా ఆయన తెలుగునాట లలిత సంగీతమనే ఒక నూతన గాన సంప్రదాయాన్ని సృష్టించి, పెంపొందించి, తానొక వాగ్గేయ కారుడిగా అవతరించడమే కాక, మరెందరో వాగ్గేయకారులకు మార్గదర్శకులుగా ఉన్నారు. 1920 జనవరి 29న పశ్చిమ గోదావరి జిల్లా నిడదోలులో రజనీకాంత రావు జన్మించారు. ఆయన తండ్రి బాలాంత్రపు వేంకటరావు ప్రసిద్ధి చెందిన వేంకట పార్వతీశ కవుల్లో ఒకరు కావడం విశేషం. 1940-41 ప్రాంతంలో ఇరవయ్యేళ్ల నాడు ఆల్ ఇండియా రేడియో సంస్థలో ఉద్యోగంలో చేరగా, నాటి నుండి రిటైరయ్యే వరకూ దేశంలోని వివిధ ప్రాంతాల్లోని కేంద్రాల్లో పనిచేసి 1978లో రేడియో స్టేషన్ డైరెక్టరుగా రిటైరయ్యారు. ఆకాశవాణిలో తొలి స్వరకర్తగా శ్రోతలను అలరించారు. విజయవాడ ఆకాశవాణి కేంద్రానికి జాతీయస్థాయి గుర్తింపు తెచ్చిన వారిలో రజనీకాంతరావు కీలకమైన వారు. అలాగే తొలితరం సంగీత దర్శకుల్లోనూ బాలాంత్రపు కూడా ఒకరు. రజనీ" అని పిలుచుకునే బాలాంత్రపు రజనీ కాంతరావు ఒక వ్యక్తి కాదు, ఆయన ఏదో ఒక కళకే పరిమితం కాదు. ఆయన ఒక రచయిత, వాగ్గేయ కారుడు, రేడియో కళాకారుడు, సినీ పాటల - మాటల రచయిత, సంగీత దర్శకుడు. సంగీతంలో , సాహిత్యంలో, ముఖ్యంగా కవిత్వంలో రజనీది ఒక ప్రత్యేక శైలి. సాధారణత్వం - సంక్లిష్టత, ప్రాచీనత - ఆధునికత, అచ్చ తెలుగు మాటలు - సంస్కృత భూయిష్ట సమాసాలు, అనేక పరస్పర విరుద్ధ విషయాలు అయన కవిత్వంలో పదబంధాల్లో చోటు చేసుకున్నాయి. ప్రయోగాలు - సంగీత రూపకాలు, యక్షగానాలు, నాటికలు, సంగీత శిక్షణ, ఉషశ్రీ గారి ధర్మ సందేహాలు, ఈ మాసపు పాట, బావగారి కబుర్లు, ఇంకా ఎన్నో కార్యక్రమాల రూపకర్త ఆయన. వీటికి సంబంధించిన రచనలు చేయడం, బాణీలు సమకూర్చడం ఒక ఎత్తు, వాటిని గాయనీ గాయకులతో, వాద్య బృందంతో నిర్వహించడం మరొక ఎత్తు, రేడియో కోసం రచయిత గుడిపాటి వెంకటాచలంను అయన చేసిన ఇంటర్వ్యూ ఈ నాటికి కూడా అపురూపమైనదిగా పరిగణిస్తారు. ఆలిండియా రేడియో లలిత సంగీత విభాగాన్ని తన ప్రతిభతో సుసంపన్నం చేశారు. రజనీ రచించి, స్వరపరిచిన అనేక కృతులు తెలుగు వారి సాంస్కృతిక, సంగీత రంగాల్లో నిలిచి పోయాయి. ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ తన సంగీతంలో లిరిసిజం రజనీ ప్రభావమేనన్నారు. లలిత సంగీతానికి, తెలుగు సాహిత్యానికి మధ్య సంబంధాన్ని నెలకొల్పి, దానికి రూపకల్పన చేసిన గొప్ప సంగీత కారులుగా ఘంటసాల వెంకటేశ్వరరావు, సాలూరి రాజేశ్వరరావులతో పాటు రజనీకాంతరావు తెలుగు సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారు. ఠాగూర్ అకాడమీ రత్న - రవీంద్రనాథ్ ఠాగూర్ 150 జయంతి సందర్భంగా సంగీత నాటక అకాడమీ ప్రదానం, కళాప్రపూర్ణ - ఆంధ్ర విశ్వ విద్యాలయం 1981 లో బహుకరించిన గౌరవ డాక్టరేట్, కళారత్న అవార్డు - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007 లో ఇచ్చిన పురస్కారం, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం - 1961. ఆంధ్ర వాగ్గేయకారుల చరిత్ర ఉత్తమ పరిశోధనా గ్రంథానికి, ప్రతిభా మూర్తి జీవితకాల సాఫల్య బహుమతి - అమెరికాలోని అప్పజోస్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్ వారి పురస్కారం, నాథ సుధార్ణవ - మదరాసు మురళీరవళి ఆర్ట్ అకాడమీ, పుంభావ సరస్వతి, నవీన వాగ్గేయకార, 2008లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారాలు ఆయనకు లభించాయి. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, రజనీకాంతరావు 2018, ఏప్రిల్ 22 ఆదివారం రోజున మరణించాడు

## రవివర్మ చిత్రాలకు ప్రేరణ అంజనీబాయి మాల్పేకర్‌

"రవివర్మకే అందని ఒకేఒక అందానివో" "రవి చూడని పాడని నవ్య నాదానివో" అంటూ "రావణుడే రాముడైతే" చిత్రం (1980)కోసం, వేటూరి సుందర రామమూర్తి కలం నుండి జాలువారి, బాలు - జానకి గళాల నుండి అలవోకగా, సుమధురంగా గానం చేయబడిన పాట, సంగీత ప్రియులకు సుపరిచితమే.చిత్రకళకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెచ్చిన చిత్రకారుడు రాజా రవివర్మ. హైందవ సంస్కృతిలో అంతర్భాగమైన రామాయణ, మహాభారత ఆది పురాణాలలో ఘట్టాలను, చిత్రాలుగా మలిచి, గుర్తింపు పొందారు రాజా రవివర్మ. ఆయన తన చిత్రాలను, దక్షిణ భారత స్త్రీల లాగా ఊహించి, అందంగా చిత్రించే వాడు. ముఖ్యంగా మహా భారతంలోని నల దమయంతుల, శకుంతల దుష్యంతుల కథలలోని ఘట్టాలను, చిత్రాలుగా చిత్రించి ఎంతో పేరు సంపాదించారు. భారతీయుల ఊహలలో, తమ పురాణాలలో ఉన్న పాత్రలు రవివర్మ రూప కల్పన చేసిన చిత్రాల్లాగా మారిపోయాయి అంటే అతిశయోక్తి లేదు. రవివర్మ చిత్రాలకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులున్నారు. మరి ఆయన చిత్రాల్లో కనిపించే ముగ్ధమనోహర సౌందర్యవతి నిజంగానే ఈ భూమి మీద ఉందా లేదా ఊహా సుందరియా అన్న అనుమానం చాలామందికి వస్తుంది. అయితే అంజనీ బాయి మాల్పేకర్ రవివర్మ చిత్రాలకు నమూన అని అంటారు. సంగీత కళాకారిణిగానే ఎక్కువ మందికి తెలిసిన ఆమె... రవివర్మ కుంచెతో ప్రాణం పోసుకున్న లేడీ ఇన్ ది మూన్లైట్", "లేడీ ప్లేయింగ్ స్వర్బాట్", "మోహిని" ,"ది హార్ట్‌బ్రోకెన్" తదితర చిత్రాలకు ప్రేరణ అని అతి తక్కువ మందికి తెలుసు. పండిత్ అంజనీబాయి మాల్పేకర్ (22 ఏప్రిల్ 1883 - 7 ఆగస్టు 1974) ప్రముఖ భారతీయ సంప్రదాయ సంగీత గాత్ర కళాకారిణి. హిందూస్థానీ సంగీతంలో భెండి బజార్ గరానా శైలిలో ఆమె ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. ఆమె ప్రముఖ సంగీత విద్యాంసుడు ఉస్తాద్ నజీర్ ఖాన్ శిష్యురాలు. గోవాలోని మాల్పేలో 22 ఏప్రిల్ 1883లో కొంకణి భాష మాట్లాడే గోవా సంగీత కారుల కుటుంబంలో అంజనీ జన్మించారు. ఆమె తాత గుజాబాయి, తల్లి నబుబాయిలు సంగీత ప్రపంచంలో చాలా ప్రసిద్ధి చెందిన వారు. తన 8వ ఏట ఉస్తాద్ నజీర్ ఖాన్ వద్ద భెండి బజార్ గరానా శైలిలో సంగీత శిక్షణ తీసుకున్నారు. గురువుతో పాటు ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ అందుకున్న మొదటి మహిళగా ఆమె పేరు నమోదు చేసుకున్నారు. ఎనిమిదేండ్ల పాటు కఠోన సంగీత సాధన చేసిన ఆమె 1899లో తన 16వ ఏట ముంబైలో మొదటిసారి కచేరి చేశారు. ఆ సమయంలో మహిళలు ప్రదర్శనలు ఇచ్చేవారు కాదు. కానీ అంజనీ మాత్రం తన కచేరీల ద్వారా ఎంతో గౌరవం పొందారు. 1920 వరకు ఆమె సంగీత కెరీర్ చాలా బాగా సాగింది. అయితే ఆమె గురువు చనిపోవడంతో ప్రజా ప్రదర్శనలకు దూరమైనారు. అందమైన ఆమె రూపం కూడా ప్రదర్శనలకు దూరం కావడానికి ఒక కారణం. కచేరిలో కొందరు ప్రేక్షకుల నుంచి వచ్చే వేధింపులు ఆమెను బాధించేవి. దాంతో ఆమె కచేరిలు ఆపేసి 1923 నుంచి పూర్తిగా సంగీత శిక్షణకే సమయం కేటాయించేవారు. ఆమె వద్ద సంగీతం నేర్చుకున్న కుమార్ గాంధర్వ, కిషోర్ అమోంకర్ ప్రసిద్ధ సంగీత కళాకారుడిగా పేరు తెచ్చుకున్నారు. అద్భుతమైన గాత్రంతో పాటు అపూర్వమైన అందం ఆమె సొంతం. ప్రముఖ చిత్రకారుడు ఎం.వి. ధురంధర్ ఆమె చిత్రాన్ని గీసినప్పుడు రవివర్మ చూసి అబ్బురపడ్డారట. తమ చిత్రాల ర్పూప కల్పనకు ఆమెను ప్రేరణగా తీసుకున్నారు. "లేడీ ఇన్ ది మూన్లైట్", "లేడీ ప్లేయింగ్ స్వర్బాట్", "మోహిని", "ది హార్ట్‌బ్రోకెన్" తదితర చిత్రాలకు అంజనీ ప్రేరణగా నిలిచారు.

### నియోజకవర్గంలోని భూ ఆక్రమణలపై అధికారులవి

# ఆర్భాటపు ప్రచారాలు, హడావుడి పర్యటనలే

**- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఘాటు విమర్శ**



**బద్వేల్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గంలోని కాశినాయన, కలసపాడు, అట్లూరు మండలాలలో జరిగిన భూ అక్రమాలపై రెవెన్యూ అధికారులు కేవలం ఆర్భాటపు ప్రకటనలు చేస్తూ హడావుడి పర్యటనలు చేస్తున్నారు తప్ప నేటి వరకు ఒక్క సెంటు భూమి కూడా స్వాధీనం చేసుకున్న దాఖలాలు లేవని ఒక్కరికి కనీసం నోటీసు కూడా పంపలేదని ఈ భూ అక్రమాలపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించి ఆక్రమణదారులపై కేసులు నమోదు చేయించి వారికి సహకరించిన ఇంటి దొంగలపై చట్టపరమైన చర్యలు తీసుకోని తమ వృత్తి పట్ల తమ నిజాయితీని నిరూపించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు సంగటి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం తమ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో తమ పార్టీ నాయకులతో కలిసి వారు మాట్లాడారు. ఈ సందర్భంగా సంగటి చంద్రశేఖర్ మాట్లాడుతూ, బద్వేల్ నియోజకవర్గంలో దాదాపుగా గత ప్రభుత్వ హయాంలో 30 వేల ఎకరాల పైబడి ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని నాటి ప్రభుత్వంలో క్రియాశీలకపు పాత్ర పోషించిన కొంతమంది బడా బడా నాయకులు తమకున్న పలుకుబడిని ఉపయోగించుకొని కొంతమంది పేదలను మభ్యపెట్టి వారిని లోపర్చుకొని కొంత భూమి తమ పేరు మీద ఆన్లైన్ చేయించుకుని దాని మాటున ఆ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూమిని సైతం ఆక్రమణ చేసుకొని దర్జాగా కబ్జా చేసి వాటిలో ఫామ్ హౌస్ సైతం నిర్మించుకొని పంటలు సాగు చేస్తూ యదేచ్ఛగా పెద్ద మనుషులుగా తిరుగుతున్నారని ఈ విషయాలు ప్రభుత్వాధికారుల దృష్టికి పదేపదే రోజు వారి కథనాలుగా పత్రికా మిత్రులు వెలువరిస్తున్నా రెవెన్యూ అధికారులలో చలనం లేకపోవడం చూస్తుంటే వారి నిజాయితీపట్ల ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నాయని వారు ఆరోపించారు. కాశి నాయన కలసపాడు మండలాలలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సర్వే నెంబర్ల వారీగా వివరాలు తెలిసినప్పటికీ రెవెన్యూ అధికారులు నామమాత్రపు పర్యటనలు ఆర్భాటపు ప్రకటనలు చేస్తూ కాలం గడుపుతున్నారు తప్ప నేటికీ ఒక్కరిపై కూడా చర్యలు తీసుకున్న సందర్భాలు మరియు ఒక్క సెంటు ఆక్రమిత భూమిని స్వాధీనం చేసుకున్న సందర్భాలు లేకపోవడం, ఈ కబ్జాలకు సహకరించిన ఒక్క రెవెన్యూ అధికారిపై చర్యలు నేటికీ లేకపోవడం చూస్తుంటే రెవెన్యూ అధికారులకు కబ్జాదారులకు మధ్యలో లోపాయికారి ఒప్పందాలు జరిగి లక్షలాది రూపాయలు చేతులు మారాయని ప్రజల్లో అనుమానాలు కలుగుతున్నాయని దీనిపై జిల్లా కలెక్టర్ గారు జాయింట్ కలెక్టర్ గారు ఆర్డీవో గారు పత్రికాముఖంగా సమాధానం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పేదవాడు తమ గూడు కోసం చిన్నపాటి గుడిసె వేసుకుంటే క్షణాల్లో వచ్చి ఆ గుడిసెలను తొలగించి వారిపై కేసులు నమోదు చేసే రెవెన్యూ అధికారులు నేడు ఇంత మొత్తంలో భూములు ఆక్రమణ జరుగుతుంటే మౌనం ఎందుకు వహిస్తున్నారో సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అలాగే గతంలో ఆర్డీవో గా పనిచేసిన ఆకుల వెంకటరమణ గారు మరియు కలసపాడు కాశినాయన అట్లూరు మండలాల రెవెన్యూ అధికారులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్న సందర్భంలో తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సహకరించిన రెవిన్యూ సిబ్బందిపై శాఖపరమైన చర్యలకు ఆదేశించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో కబ్జా భూములలో ప్రత్యక్ష పర్యటనలు చేపట్టి మీ లోపాలను ప్రజలు పత్రికలు ఎదుట పెడతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు చంద్రమోహన్ రాజు, జకరయ్య మరియు నియోజకవర్గ పార్టీ నాయకులు రామరాజు, నారాయణ, జయరామరాజు, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.


# సుందరయ్య కాలనీలో మార్నింగ్ వాక్ నిర్వహించిన కమీషనర్





**బద్వేల్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ పురపాలక సంఘం పరిధిలోని సుందరయ్య కాలనీలో మునిసిపల్ మరియు సచివాయాలసిబ్బందితో కలసి మార్నింగ్ వాక్ నిర్వహించిన కమీషనర్ .ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ చాలా మంది చిన్న చిన్న రేకుల షెడ్ లు మరియు తాత్కాలిక నిర్మాణాలు ఏర్పాటు చేసుకొని వేరే ప్రాంతాలలో నివాసం వుండటం వలన ఇక్కడ పన్నులు చెల్లించడం లేదన్నారు. కావునా అటువంటి వారందరూ కూడా తక్షణమే మీ సచివాలయంలో గానీ, పురపాలక కార్యాలయం లో గానీ పన్ను బకాయిలు చెల్లించాలన్నారు. అట్లు చెల్లించని యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. అలాగే భవనాలు నిర్మించేటప్పుడు కంకర,సిమెంట్ ,ఇసుక మొదలగునవి రోడ్డు మీద వదలి రోడ్లను అపరిశుభ్రం చేయడంతో పాటు పాదాచారులకు అసౌకర్యంగా ఉందన్నారు. అలా చేయకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీటిని వృధా చేయకుండా అవసరం మేరకే వాడుకోవాలన్నారు. నీటి సరఫరా,వీధి లైట్లు ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ సమస్య లేకుండా చూడాలని ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. అక్రమకుళాయి లు తక్షణమే రెగ్యులర్ చేయించుకోవాలని లేని యెడల కుళాయి కనెక్షన్ లు తొలగిస్తామన్నారు. అలాగే చెత్త బయట వేయకుండా కేటాయించిన చెత్త సేకరణ వాహనాల్లోనే వేస్తూ పట్టణ పరిశు భ్రతకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమములో కమీషనర్ తో పాటు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్, మునిసిపల్ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, సీడ్యాక్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సదస్సు ప్రారంభం



**ఏప్రిల్ 22,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సిడ్యాక్ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, క్వాంటం కంప్యూటింగ్ అండ్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టం పైన రెండు రోజుల జాతీయ సదస్సు మంగళవారం విశ్వవిద్యాలయంలోని రమారంజన్ ముఖర్జీ ఆడిటోరియం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఐటి మద్రాస్ డైరెక్టర్ ప్రొ.కామకోటి ఆన్లైన్ మాధ్యమంలో మాట్లాడుతూ ఆధునిక కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్, మిషన్ లెర్నింగ్ ఏ విధంగా సంస్కృత శాస్త్రాలతో సమన్వయం చేసి ముందుకు వెళ్లొచ్చు అనే విషయం పైన ఆయన మాట్లాడడం జరిగింది. సంస్కృతంలో గనుక ఎ.ఐ. టెక్నాలజీని విరివిగా ఉపయోగించినట్లయితే కొత్త లక్ష్యాన్ని మనం సాధించవచ్చని తెలియజేశారు.అనంతరం సన్మాన అతిథులు సీడ్యాక్ బెంగళూరు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.ఎస్.డి సుదర్శన్ మాట్లాడుతూ సంస్కృత శాస్త్రాల్లో ఆధునిక టెక్నాలజీని ప్రత్యేకించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏ విధంగా ఉపయోగించవచ్చు? అదే విధంగా వ్యాకరణ సంబంధిత అంశాలకి మరియు నూతన పదాల సృష్టి ఏఐ టెక్నాలజీతో అనుసంధానం చేస్తూ శాస్త్రీయ జ్ఞానాన్ని ఆధునిక తరానికి ఏ విధంగా పంపించవచ్చు అనే అంశాలను మాట్లాడుతూ ప్రస్తుతం భారతీయ జ్ఞానపరంపర ఏదైతే ఉందో దాన్ని టెక్నాలజీ ద్వారా ఆధునిక తరానికి అందించాలని సూచించారు. అనంతరం విశిష్టాతిథి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ కె.వి నారాయణరావు మాట్లాడుతూ ఆధునిక కాలంలో ఎ.ఐ ప్రసిద్ధి చెందినప్పటికీ కూడా ఈ టెక్నాలజీని యుద్ధ సంబంధిత విద్యల్లో ఆర్మీ అదేవిధంగా భారతీయ సైనిక వ్యవస్థ ద్వారా ఎప్పటి నుండో ఉపయోగిస్తూ శత్రుదేశాలపైన చేసేటువంటి ఆపరేషన్స్ కి ఈ టెక్నాలజీని చక్కగా ఉపయోగించినట్లు తెలియజేశారు. ఆయన ఉదహరిస్తూ మహాభారతంలో అర్జునుడు ఉపయోగించినటువంటి బ్రహ్మాస్త్రాన్ని న్యూక్లియర్ వెపన్గా వర్ణించడం ఏదైతే ఉందో దాన్ని ప్రాచీన శాస్త్రాల్లోనే ఈ విధమైనటువంటి టెక్నాలజీని ఎంతో చక్కగా మన ఋషి పరంపర ద్వారా లభించిందని తెలియజేశారు. అనంతరం సభాధ్యక్షులు విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ సిడ్యాక్ సంస్థ ద్వారా ఏదైతే టెక్నాలజీ ఉందో ఆ టెక్నాలజీని విరివిగా సంస్కృత శాస్త్రాల్లో ఉపయోగిస్తూ, ఈ సంస్కృత జ్ఞానాన్ని ఆధునిక తరానికి ఏ.ఐ టెక్నాలజీ ద్వారా అందిస్తూ, మిషన్ లెర్నింగ్, వ్యాకరణ సంబంధిత పదనిర్మాణ వ్యవస్థలో కూడా ఎ.ఐ.ని ఉపయోగిస్తూ అద్భుతాలు సృష్టించవచ్చని ఆయన వర్ణించడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో ఇంటర్ డిస్పినరీ రీసెర్చ్ ఎక్కువగా ప్రోత్సహిస్తూ, విశ్వవిద్యాలయంలో ఎన్.ఇ.పి 2020 అనుసరించి కొత్త కొత్త ఆవిష్కరణలు చేస్తూ పేటెంట్ సంపాదించే విధంగా అధ్యాపకులు, విద్యార్థులు ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా మోడరన్ స్కూల్ ప్రత్యేకించి విశ్వవిద్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేశామని, ఈ మోడరన్ స్కూల్ ద్వారా ఈ టెక్నికల్ అస్పెక్ట్స్, టెక్నికల్ రీసెర్చ్, టెక్నికల్ ఇన్నోవేషన్స్ ఏవైతే ఉన్నాయో వాటిని పరస్పర అనుసంధానం చేస్తూ ముందుకు వెళ్లాలని ఆయన సూచించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమ చైర్పర్సన్ మరియు కోఆర్డినేటర్ అద్వైత వేదాంత విభాగ అధ్యక్షులు ప్రొ.కె.గణపతి భట్ మాట్లాడుతూ వేదాంతాది శాస్త్రాల్లో ఎ.ఐ టెక్నాలజీని ఏ విధంగా మనం ఉపయోగించవచ్చు, తద్వారా ఆధునిక తరానికి వేదాంత్ఞనాన్ని ఏ విధంగా పంపించవచ్చనే విషయంపై ఆయన వివరించడం జరిగింది. అనంతరం కంప్యూటర్ సైన్స్ విభాగ అధ్యక్షులు ప్రొ.ఆర్.జె.రమాశ్రీ మాట్లాడుతూ విభాగం ద్వారా సంస్కృతంలో ఎ.ఐ టెక్నాలజీని ఎక్కువగా ఉపయోగించడా నికి, విద్యార్థులు కంప్యూటరీకరణ ద్వారా ప్రస్తుత సమాజంలో సంస్కృతాన్ని ఆధునిక తరానికి ఏ విధంగా తీసుకెళ్లొచ్చు అనే అంశం పైన విశేష పరిశోధన చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకించి తిరుపతి ఐఐటి నుండి ప్రొ.బి.కృష్ణ ప్రపూర్ణ, డిపార్ట్మెంట్ ఆఫ్ సివిల్ అండ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ మరియు డా.కాళిదాసు ఏటూరు, అసోసియేట్ ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విచ్చేసి కంప్యూటర్ విజన్ ఫర్ ఇండియన్ కల్చర్ హెరిటేజ్ నాలెడ్జ్ సోర్సెస్ ప్రాబ్లం స్టేట్మెంట్స్ అనే విషయం పైన ప్రజెంటేషన్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగ అధ్యక్షులు ప్రొ.బి. చంద్రశేఖరం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యాపకులు ప్రొ.శ్రీధర్, డా.మేరీ సుజాత, డా.జి.నాగలక్ష్మి, శ్రీమతి జి.ప్రసన్న, కె.సంకీర్తి విశ్వవిద్యాలయం విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయడం జరిగింది.

## వృక్షాలే ఆత్మబంధువులు వృక్ష సంబంధ జీవవరణాన్ని పరిరక్షిస్తూ



**కాకినాడ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి )** వృక్షాలే ఆత్మబంధువులు వృక్ష సంబంధ జీవవరణాన్ని పరిరక్షిస్తూ మానవాళికి జీవనోపాధి కల్పిస్తూ ఆత్మబంధువుగా నిలుస్తుందని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి రక్షిత దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భూతాపం వల్ల జీవరాశి మనుగడకు ముప్పు ముంచుకొస్తుందన్నారు. న్యాయవాది రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ దట్టమైన అడవులను నరికి వేయడం, సహజ నిక్షేపాలను అంతు పొ0తు లేకుండా తవ్వడం వల్ల పర్యావరణ సమతుల్యత దారుణంగా దెబ్బ తింటుందని అన్నారు. పుడమి తల్లి చల్లగా ఉంటేనే సమస్త జీవరాశి సజావుగా మనుగడ సాగిస్తుందని అన్నారు. విలువైన భూ వనరులను పొదుపుగా వాడుకొని మన భవిష్యత్తు తరాలకు అందించడం మనందరి కనీస ధర్మమని అన్నారు. విరివిగా మొక్కలు నాటి అవి పెరిగే వరకు సంరక్షించాలని పట్నాయక్ తెలిపారు. అనంతరం వస్త్ర సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు , సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## పేరెంట్స్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రదర్శన



**కాకినాడ జిల్లా ప్రతినిధి ఏప్రిల్22 ( ప్రజా జ్యోతి) :** ఈరోజు యు కొత్తపల్లి మండలం పొన్నాడ గ్రామంలోని ఒకటవ వార్డు ఎస్ సి పేట లో ఉన్న ప్రాథమిక పాఠశాల ను మూసివేస్తున్నారని తెలిసి పేరెంట్స్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రదర్శన చేసి స్కూలు దగ్గర ధర్నా చేయడం జరిగినది ఈ ధర్నాకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జి అప్పారెడ్డి నాయకత్వం వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్ పేరుతో గ్రామంలో ఉన్నటువంటి ఏకైక స్కూలును మూసివేసి కిలోమీటర్ దూరంలో ఉన్న మాకంటే తక్కువ పిల్లలు ఉన్న స్కూల్లో చేరమనడం ఎంతవరకు న్యాయమని పేరెంట్స్ గగోలు పెట్టడం జరుగుతున్నది చిన్నపిల్లలు అంత దూరం వెళ్లాలంటే కష్టంతో కూడుకున్న పని అని అప్పారెడ్డి అన్నారు ఇప్పటికే పేదరికం పనులు లేకపోవడం తో పిల్లలు డ్రాప్స్ పెరుగుతున్నాయని నాడు నేడు పేరుతో జగన్మోహన్ రెడ్డి మోడల్ స్కూల్ పేరుతో చంద్రబాబు నాయుడు మండలంలోని జిల్లాలోనూ అనేక స్కూల్స్ మూసేస్తున్నారని ఈ విధానం పేద పిల్లలకు విద్యను దూరం చేయడమే అని అప్పారెడ్డి అన్నారు కాబట్టి మా స్కూలు మా గ్రామంలోనే ఉంచాలి. మా బడి మూసేయొద్దు అనే నినాదంతో స్కూలు దగ్గర ధర్నా చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీనివాసరావు గారు సురేఖ మంగారత్నం తదితరులు పాల్గొన్నారు.

## చెన్న కృష్ణారెడ్డి సహకారంతో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన - అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ



**బద్వేల్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మంగళవారం మధ్యాహ్నం మైదుకూరు రోడ్డు అన్నా క్యాంటీన్ వద్దనున్న మంచినీటి చలివేంద్రం వద్ద సుమారు 4,00 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ కీర్తిశేషులు పెద్దిరెడ్డి మాధవరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పెద్దిరెడ్డి చెన్న కృష్ణారెడ్డి గారి ఆధ్వర్యంలో బద్వేల్ ఎస్సై సత్యనారాయణ చేతుల మీదుగా మజ్జిగ వితరణ కార్యక్రమానికి ప్రారంభించారు, అనంతరం ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు కూల్ ఫ్రిజ్ ద్వారా మంచినీరు వితరణ చేయడమే కాకుండా మధ్యాహ్నం సమయంలో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరమన్నారు, మంగళవారం మజ్జిగ వితరణ చేపట్టిన కృష్ణారెడ్డిని వారు అభినందించి శాలుతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో అరవ శ్రీనివాసులు రెడ్డి, మెట్ట సుబ్బారావు, చాటకుండు కామేశ్వరరావు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టెక్కలిలో పర్యటించిన జలవనరులశాఖ మంత్రి రామానాయుడు..



**పాతపట్నం ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి న్యూస్** టెక్కలి నియోజకవర్గంలో మంగళవారం సాయంత్రం రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో కలిసి టెక్కలి సమీపంలోని మధనగోపాలసాగరం ఎత్తిపోతల పథకాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సాగునీటి అంశాలపై మంత్రి అచ్చెన్నాయుడు,అధికారులు పలు విషయాలను నిమ్మల రామానాయుడుకు వివరించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, పలువురు ఇరిగేషన్ అధికారులు ఉన్నారు

# శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఘనంగా ప్రపంచ భూ దినోత్సవవం







**ఏప్రిల్ 22,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** ప్రపంచ భూ దినోత్సవవం అవగాహన కార్యక్రమం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, సైన్ సిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, అమరావతి సంయుక్తంగా ఆధ్వర్యంలో వేప, మామిడి, చింత, ఉసిరి, రాగి చెట్లను శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ వి ఉమా మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుదాం భూమికి పునర్జీవం ఇవ్వమని పిలుపునిచ్చారు.ఈ విప్లవంలో మనం కూడా బాధ్యత తీసుకొని, మనం పాటించడానికి సంకల్పం చేసుకొని చిన్నచిన్న అలవాట్లు పెద్ద మార్పుకు శ్రీకారం చుట్టవచ్చని పిలుపునిచ్చారు . ప్రపంచ భూ దినోత్సవ అవగాహన కార్యక్రమం 22-4-2025 వ తేదీన ముఖ్య అతిథిగా విచ్చేసిన టిటిడి అడిషనల్ ఈవో వెంక య్య చౌదరి మాట్లాడుతు ప్రకృతిలో జీవ రాశులన్నీ భూమిపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఆధారపడి ఉన్నాయి అని అటువంటి భూమిని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని సూచించారు. పారిశ్రామిక విప్లవం తర్వాత అభివృద్ధి ,సంపద సృష్ట కారణంగా వర్షాలు పెరగడానికి , దీనివల్ల వాతావరణంలో 50 శాతం కార్బన్ వ్యర్ధాలు పెరిగాయి అని చెప్పారు .అంతర్జాతీయంగా వివిధ దేశాలు తీసుకుంటున్న జాగ్రత్తలు వివరించారు. రాజ్యాంగం లో ఆదేశ సూత్రాలు చెప్పిన పర్యావరణ పరిరక్షణ , మన బాధ్యతను గుర్తు చేస్తుందని వివరించారు. క్రమశిక్షణతో కూడిన జీవితం ముఖ్యమని ఉన్నత స్థానాలకు ఎదుగుతారని విద్యార్థులకు పిలుపునిచ్చారు . సైన్స్ సిటీ ఆఫ్ ఏపీ సీఈవో కేసినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో అపారమైన ఆవిష్కరణలు కారణంగా భవిష్యత్తులో భూమిపై భారాన్ని తగ్గించే విధంగా మరిన్ని కొత్త ఆవిష్కరణలతో ప్రతి ఒక్క విద్యార్థికి అర్థం అయ్యేలా సైన్స్ పార్క్ ను శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసుకోవడానికి చూస్తామన్నారు. అంతర్జాతీయ సంస్థల సహకారంతో యువ శాస్త్రవేత్తలను, ఆకర్షించి అంకుర పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా చూడడమే వారి కర్తవ్యం అని వివరించారు. మ్యూజియంను ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థులకు సైన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడమే వారి ముఖ్య ఉద్దేశమని ప్లాస్టిక్ ఫ్రీ ఎన్విరాన్మెంట్ కోసం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రీన్ ఆంధ్ర ఛాలెంజ్ టూకే 25 పోస్టర్ను ఆవిష్కరించారు.

శివాజీ ఎన్విరాన్మెంట్ కార్యకర్త మాట్లాడుతూ భూమి తల్లి భవిష్యత్తు గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని పిలుపునిచ్చారు. తిరుమల దర్శనానికి రోజుకు 73 వేల మంది నుంచి ఒక లక్ష మంది యాత్రికులు వస్తున్నారని వారు 9 లక్షల మిలియన్ టన్స్ ఆఫ్ కార్బన్ వ్యర్థాలు. వదిలి వెళ్తున్నట్లు తిరుపతిలో ఉన్న మనము ఒక లక్ష చెట్లను నాటి కార్బన్ వ్యర్థాలను తగ్గించాలని పిలుపునిచ్చారు. శేష చెల అడవుల జంతు ప్రపంచం కాపాడవలసిన బాధ్యత మనపై ఉందని గుర్తు చేశారు శివాజీ తన టీం తో కలిసి 16 వేల టన్నుల ప్లాస్టిక్ ను వ్యర్థాలను తొలగించినట్లు చెప్పారు. వీటివల్ల జంతువులు తమ మాతృత్వాన్ని కోల్పోయే పరిస్థితిలో ఉన్నాయని వివరించారు .భూగర్భ జలం చాలా లోతుకు వెళు ందని లోతుకు వెళ్లే కొద్దీ ఖనిజాలు కలిసిన నీటిని తాగడానికి వ్యవసాయానికి వాడటం వలన క్యాన్సర్ కు ఒక కారణంగా గుర్తించారని వివరించారు. మన దేశంలో సూర్యరశ్మిని ఉపయోగించుకొని దాని ద్వారా ఎనర్జీ జనరేషన్ చేసుకోవడానికి అవకాశాలు చాలా ఉన్నాయని చెప్పారు ఫీడ్ బాల్ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి సేవ్ సాయిల్ ఎన్జీవో మంచి దామోదరం నాయుడు . మార్కండేయులు రెడ్డి ,విజయ్ కుమార్ నాయుడు, ప్రొఫెసర్ ఆర్. రమణమూర్తి ఫార్మర్ విసి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రొఫెసర్. ఆర్.ఉష. టీం సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో వి ఐ లెనిన్ చిత్రపటానికి ఘన నివాళులు

**బద్వేల్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలో మంగళవారం నాడు సోషలిస్టు రాజ్య నిర్మాత, అక్టోబర్ విప్లవ మహా నాయకుడు కామ్రేడ్ వి ఐ లెనిన్ 155వ జన్మదినాన్ని పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని మాట్లాడుతూ దోపిడి, పీడనల నుండి మానవ జాతిని విముక్తి చేసేందుకు ఈ భూమండలంపై ఆవిష్కరించబడిన గొప్ప శాస్త్రీయ సిద్ధాంతం మార్క్సిజం. అన్ని సంపదలకు మూలం శ్రమ అని, చరిత్ర పురోగతికి పరస్పర విరుద్ధ శక్తుల ఘర్షణే కారణమని, చరిత్రను నిర్మించేది ప్రజలేనని, ప్రస్తుత దశలో కార్మికవర్గ ప్రత్యేకత, దాని నాయకత్వ శక్తిని ప్రకటించి, రానున్న సమసమాజ నిర్మాణానికి మార్క్స, ఎంగెల్స్‌లు సిద్ధాంత పునాది వేశారని, ఆ అత్యున్నత మేధో సిద్ధాంతాన్ని ఆచరణ సాధ్యం చేసిన విప్లవ సారథి లెనిన్. నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అంచనా వేసి, సరైన ఎత్తుగడలు రూపొందించి రష్యాలో విప్లవాన్ని జయప్రదం చేసిన విప్లవ యోధుడు లెనిన్ అసలు పేరు వ్లదిమిర్ ఇల్యిచ్ ఉల్యనోవ్. 1870 ఏప్రిల్ 22న జన్మించిన ఆయన 54 ఏళ్ళ వయసులో అస్తమించారని, జీవించింది తక్కువ కాలమే అయినా, ఆయన అనుసరించిన అనేక ఆచరణాత్మక మార్గాలు, రూపొందించిన బోధనలు నేటికీ నిత్యనూతనమే, ఆచరణీయమే. నేడు భారతదేశంలో మితవాద శక్తులు రాజ్యాధికారాన్ని స్వాధీనం చేసుకొని పెట్టుబడిదారీ ప్రజాస్వామ్య వ్యవస్థలను, విలువలను ధ్వంసం చేస్తున్నాయని, ఈ ఆధునిక కాలంలో ప్రాచీన కాలం నాటి మత విశ్వాసాలను, మూఢాచారాలను అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాయని, దేశ చరిత్రను వక్రీకరిస్తున్నాయని, ఒకవైపు కార్మిక వర్గ హక్కులను కాలరాచి, వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించి, నిరుద్యోగం, దారిద్ర్యం, ఆకలిని పెంచి పోషిస్తున్నాయని, మరోవైపు దేశ సంపదను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు, వ్యక్తులకు అప్పగించేస్తున్నాయని, రాజకీయ పక్షాలన్నింటిని తమ గుప్పిట్లోకి తెచ్చుకొని దేశాధిపత్యం సాధించాలని చూస్తున్నాయని, భారతదేశంలోని భిన్న సంస్కృతులు, ఆచారాలు, భాషలు, జాతులన్నింటిని మతం ఆధారంగా ఏకీకృతం చేయడానికి సిద్ధమయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ సైద్ధాంతిక, రాజకీయ శక్తిగా ప్రజల ముందు నిలిచి, ప్రజలను సమీకరించి,



పోరాడాల్సిన చారిత్రక కర్తవ్యం నేటి కమ్యూనిస్టు ఉద్యమంపై వుంది. ఆ కృషిని కొనసాగించేందుకు లెనిన్ బోధనలు ఎంతో అవసరమన్నారు. రష్యాలో విప్లవానికి ముందున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక పరిస్థితులను లెనిన్ ఎప్పటికప్పుడు మార్క్సిజం వెలుగులో పరిశీలించి అనేక రచనలు చేశారని,సామాజిక మార్పు కోరే భావజాలానికి, సమాజాన్ని తిరోగమన దిశకు మళ్లించాలనే ఆలోచనలకు మధ్య నిరంతరం పోరాటం జరుగుతూ వుంటుందని, మానవ జీవితంలో ఆర్థిక వ్యవస్థ ఎంత ప్రాధాన్యత వహిస్తుందో, దానికి ఏ మాత్రం తీసిపోకుండా సాంస్కృతిక అంశాలు కూడా అంతే పాత్ర నిర్వహిస్తాయని, ఆర్థిక పోరాటాల్లో భూస్వాములకు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కార్మికవర్గం ఒక్కటే నిలబడుతుందని, కాని ప్రజాతంత్ర కార్యక్రమాల్లో అనేక మంది మిత్రులు దొరుకుతారని, వివిధ ప్రతిపక్షాలకు చెందిన వ్యక్తులు, బృందాలు, మేధావుల్లోని ఒక భాగం ప్రజాస్వామ్య హక్కులను సాధించుకునేందుకు, వున్న హక్కులను నిలుపుకునేందుకు, సమాజంలో ప్రజాస్వామిక విలువలను బలపర్చేందుకు ముందుకు వస్తారని, ఇందుకు కలిసి వచ్చే శక్తులతో విశాల ప్రాతిపదికన బహుముఖాలుగా కృషి చేయాలని,అనేక సమూహాలతో ఇచ్చి పుచ్చుకునే పద్ధతుల్లో పనిచేయాలని, ఇలాంటి వారితో కలిసి పనిచేసేటప్పుడు ఎలా వ్యవహరించాలో లెనిన్ బోధించాడని,దేశంలో చిన్న పిల్లల్లో మతోన్మాద విషబీజాలు నాటుతూ, యువతను పెడదారి పట్టిస్తూ, దళితులను, మహిళలను సనాతన సంప్రదాయాల పేరుతో సామాజికంగా అణచివేస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున కృషి చేయాల్సిన అవసరముందని, అనేక శక్తులు ఈ కృషిలో భాగస్వాములు కావాలని, అలాంటివారికి వేదికలు కల్పించడం, వారి భావాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకవెళ్లడం కమ్యూనిస్టుల కర్తవ్యమని,ఒకనాడు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు ఉద్యమం వర్గపోరాటాల్లో, సామాజిక, సాంస్కృతిక, సాహిత్య రంగాల్లో గర్వించదగ్గ కృషి చేసిందని,లెనిన్ నిరంతర అధ్యయనశీలి, బోధకుడు, కార్యసాధకుడు. తన బలాన్ని, బౌద్ధిక శక్తులను పూర్తిగా శ్రమజీవుల ప్రయోజనాల కోసం, సౌభాగ్యం కోసం జరిగే పోరాటానికి అర్పించిన మహోన్నత మార్గదర్శకుడని, నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అంచనా వేస్తూ, సమాజ మార్పును వేగం చేయడమే లెనిన్‌కు నిజమైన నివాళిఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు షేక్ కైరున్ బీ,పసుపుల మోక్షమ్మ,పార్టీ కార్యకర్తలు ఫాతిమా,బాలస్వామి, గోవర్ధన్ సుభాన్,సుబ్బారెడ్డి,రమాదేవి, సోనియా,అరుణ, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇంటెర్న్ షిప్ కోర్స్ ధ్రువపత్రాలు అందజేత

**పాతపట్నం ఏప్రిల్ 22, ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం లో స్థానిక ఏపీ మోడల్ స్కూల్ - జూనియర్ కళాశాలలో సమగ్ర శిక్ష వారి ఆదేశాల మేరకు దసరా,సంక్రాంతి,వేసవి సెలవు దినాలలో 2024-2025 ఇంటర్న్ షిప్ ను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పాతపట్నం మండల ఏపీ మోడల్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిధులుగా విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది చేతుల మీదుగా విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాధారణ విద్యతో పాటు వృత్తి విద్యలో నైపుణ్యం అవసరం అని విద్యార్థులకు జీవితంలో కంప్యూటర్ రంగం ఒక భాగం కావాలని భవిష్యత్తులో సాఫ్ట్వేర్ కార్యక్రమాలకు అనుగుణంగా ఇప్పటినుంచి విద్యార్థులు ఐటీ కోర్సులను అలాగే ఆటోమోటివ్ కోర్సుల ద్వారా నేర్చుకోవడం అనేది జరుగుతుందని ప్రిన్సిపాల్ కె.వి రత్నకుమారి తెలిపారు. ఒకేషనల్ టీచర్ యెన్ని. నరేష్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి మరియు ఇంటర్మీడియ ట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థిని విద్యార్థులు ఐటి/ఐటిఈఎస్ మరియు ఆటోమోటివ్ శిక్షణకు రోజుకు 8 గంటలు చొప్పున 10 రోజులకు గాను 80 గంటల పాటు శిక్షణా కార్యక్రమం అమలు చేశామని మీసేవ లో



రేషన్ కార్డు తయారీ, జనన మరణ ధ్రువీకరణ పత్రాలు తయారీ, టైపు అండ్ జిరాక్స్, కంప్యూటర్ జాబ్ వర్క్స, ఇంటర్నెట్ సెంటర్స్, ఫోటో స్టూడియోస్, ఫ్లెక్సీ బ్యానర్ సెంటర్స్ , కంప్యూటర్ ఇన్స్టిట్యూట్స్, ప్రింటర్ కేర్ అండ్ హార్డ్వేర్ సెంటర్స్,. పాతపట్నం,పర్లాకిమిడి నందు క్షేత్ర పర్యటనకు వెళ్లారని మొదలైన అంశాలపై శిక్షణ పొందారని, తెలియజేశారు.ఒకేషనల్ టీచర్ (ఆటోమోటివ్) నల్ల.రాంప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు వివిధ మెకానిక్ షాపులను పరిశీలించి వాటి విడిభాగాలు, పనిచేసే విధానం, లూబ్రికేషన్ సిస్టం వంటి అంశాలపై శిక్షణ పొందారని తెలిపారు. ఈ కార్ర్యమానికి ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం



**గుంతకల్లు ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** మంగళవారం పట్టణంలోని మస్తాన్ పేట 2 లో పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పవతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్వైజర్ పుష్పావతి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మరియు బాలింత తల్లులు పోషకాహారం తీసుకోవాలని, ఎండాకాలంలో టీవీ మొబైల్లో ఎక్కువగా సమయం గడప రాదని, పిల్లలతో ఎక్కువ సమయం పాటించాలని ఎండాకాలం ఎండకు పిల్లలను బయటికి పంపవద్దని, అలాగే వర్షాలు ఎక్కువగా వస్తున్నాయి కాబట్టి చిన్న చిన్న కుంటలు కాలువలకు ఎక్కువగా నీరు పారే ప్రదేశాలకు పిల్లలను పంపవద్దని వివిధ అంశాల పైన మహిళలకు అవగాహన కల్పించారు.అనంతరం అంగన్వాడి కేంద్రంలో ఐదు సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలను బెంచి కొట్టాల సుభాష్ చంద్రబోస్ పాఠశాలలో చేర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్ ఎం రమేష్,ఏఎన్ఎం ఉల్లిగమ్మ, మహిళా పోలీస్ తస్లీమ్, అంగనవాడి కార్యకర్తలు నాగమణి, సుభాషిని,జూలియా కుమారి, పిల్లల తల్లులు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

## ప్రకృతితో అనుసంధానమైన జీవనశలిని అవలంబించాలి:



**ఏప్రిల్ 22,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 3 మరియు 13 ఆధ్వర్యంలో 55వ వరల్డ్ ఎర్త్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ నాచురల్ ఫామింగ్ తిరుపతి డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రకృతి వ్యవసాయ విధానాలు భూమికి జీవం పోస్తాయని పర్యావరణ పరిరక్షణకు ఇది సహజమైన మార్గమని ప్రకృతితో అనుసంధానమైన జీవనశలిని అవలంబించుకోవాలని అన్నారు. భూమి ఆరోగ్యం గా ఉంటే మానవ జాతి ఆరోగ్యం గా ఉంటుందని చెప్పారు. అనంతరం గౌరవ అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నాచురల్ ఫామింగ్ అడిషనల్ డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ పట్టాభి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు రసాయన రహిత వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కల్పించాలని కాలుష్య రహిత సమాజం నిర్మించుకోవలసిన బాధ్యత యువత దేనని కోరారు. అనంతరం సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవం అనే మాట విన్న ప్రతీసారీ మనసుకు ఒక అందమైన పుష్పం, రుచికరమైన పండ్లు, ఆరోగ్యకరమైన కూరగాయలు గుర్తుకు వస్తాయని, ఈ భూమి మనందరినీ పోషించే తల్లి లాంటిదనీ మనం ఈ భూమిని ప్రేమగా, జాగ్రత్తగా సంరక్షించుకోవాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎన్.ఎస్.ఎస్, బ్యూరో కోఆర్డినేటర్ ప్రొఫెసర్ లలిత కుమారి మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రత, జీవ వైవిధ్యం కలిగిన సమాజాన్ని మన భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందనీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమ సమన్వయకర్తలు డాక్టర్ నీరజ, డాక్టర్ సుజాత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రకృతి వ్యవసాయం మరియు సుస్థిరమైన జీవన విధానాలపై విద్యార్థినులలో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో 150 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు కార్యక్రమం అనంతరం పర్యావరణ పరిరక్షణకై కృషి చేస్తామంటూ ప్రతిజ్ఞ తీసుకోవడం జరిగింది

## ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ వద్ద గంజాయి అక్రమ రవాణ 5కిలోల తో పట్టుబడి నిందితుడు.



**పాతపట్నం ఏప్రిల్ 22, ప్రజా జ్యోతి న్యూస్..** శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో మంగళవారం ఐదున్నర కేజీల గంజాయిని పట్టుకున్నట్లు సీఐ వి రామారావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పాతపట్నం ఎస్సై బి లావణ్య సిబ్బందితో కలిసి చెక్పోస్ట్ వద్ద తనిఖీలు చేస్తూ ఉండగా శ్రీకాకుళం జిల్లా గార మండలం పొగాకు వాని పేట గ్రామానికి చెందిన దువ్వు సాయి సురేష్ రెడ్డి అనే యువకుడు ఐదున్నర కేజీల గంజాయిని పట్టుకుని వెళ్తుండగా గుర్తించి పట్టుకున్నట్లు తెలిపారు. ఒడిస్సా నుంచి గంజాయిని తీసుకొస్తూ శ్రీకాకుళం జిల్లా మీదుగా నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట తరలించేందుకు ప్రయత్నించగా పట్టుకున్నట్లు తెలిపారు. సాయి సురేష్ రెడ్డి ఐటిఐ వరకు చదువుకొని కుటుంబ పరిస్థితి దీనంగా ఉండడంతో వెల్డింగ్ పనులు చేస్తుండేవాడు గంజాయి సరఫరా చేస్తే నగదు వస్తుందని ఆశపడి ఇటువంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సీఐ తెలిపారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సిఐ పేర్కొన్నారు.

# మోడల్ స్కూల్ లో ధరిత్రీ దినోత్సవం








**పాతపట్నం ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం లో స్థానిక ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ కె. వి.రత్న కుమారి అధ్యక్షతన ప్రపంచ ధరిత్రీ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఆమె మాట్లాడు తూ మాతృభూమికి కృతజ్ఞతలు చెప్పాల్సిన రోజు ఇది. భూమిని పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచేందుకు మనమందరం దృఢంగా సంకల్పించాల్సిన రోజు. మనం చేసిన చేస్తున్న అనాలోచిత పనుల వల్లే విపత్తులు సంభవిస్తున్నాయన్న విషయాన్ని గ్రహించాలని పుడమి తల్లి బాగుంటేనే మనం కూడా బాగుంటాం అన్న విషయం గుర్తు పెట్టుకోండి అని విద్యార్థులకు తెలియజేశారు.ముఖ్యంగా విద్యార్థులు గ్లోబుని మధ్యలో పెట్టుకుని దాని చుట్టూ చెట్లను పెట్టి భూమిని పచ్చదనంతో నింపితే మనం భూతాపం నుంచి భూ కాలుష్యం నుంచి రక్షింపబడ్డవాళ్ళం అవుతామని అది మన బాధ్యత అన్నట్టు విద్యార్థులు మానవహారాన్ని నిర్మించారు. అలాగే పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలో ఉన్న మొక్కల వివరాలు తెలియజేసే విధంగా క్యూఆర్ కోడ్లను రూపొందించి మొక్కలకు ఆవిష్కరించారు.ఆ క్యూఆర్ కోడ్ను వినియోగించుకొని విద్యార్థులు మొక్కల యొక్క వివరాలు తెలుసు కొనుటలో ఆసక్తిని చూపించారు. ధరత్రి దినోత్సవం సంబంధించి విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రీన్ టీచర్స్ అయిన అప్పలరాజు, సురేష్,రమ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వీరు మాట్లాడుతూ మనం ఉంటున్న భూమి, భూమి మీద వాతావరణం గురించి తెలుసుకోవడం, రాబోయే తరాలకు పరిశుభ్రమైన, స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడం ప్రపంచ ధరిత్రీ దినోత్సవం యొక్కముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.1970 నుంచి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22 వ తేదీన ప్రపంచ ధరిత్రీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. 1969 జనవరిలో అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో శాంటా బార్బరలో చమురు విస్ఫోటనం జరిగింది. దీనివల్ల జరిగిన విపరీతమైన నష్టం జరిగింది. అక్కడి తీరప్రాంతంలో దాదాపు 10000 సముద్రపు పక్షులు , డాల్ఫిన్స్, సీల్స్ చనిపోవడం జరిగింది . ప్రకృతి బిడ్డలైన పక్షులు , సముద్రపు జంతువులు వేల సంఖ్యలో మరణించడం స్థానికులను తీవ్రంగా కలచివేసింది . ఈ ప్రకృతి విధ్వంసానికి వ్యతిరేకంగా పర్యావరణ పరిరక్షణ ఉద్యమం మొదలైంది.ఈ ఉద్యమం నుండి ప్రేరణ పొందిన అమెరికన్ సెనేటర్ గేలార్డ్ నెల్సన్ మరియు హార్వర్డ్ యూనివర్సిటీ విద్యార్థి డెనిస్ హేస్ మొదలగువారు వాతావరణం లో జరిగే మార్పులను వివరిస్తూ మనం ఎంత జాగ్రత్తగా ఉండాలో, మన వంతుగా ఏమి చెయ్యాలో అందరికీ తెలియజెప్పడానికి సంవత్సరంలో ఒకరోజుని కేటాయించాలని ,తమ మిత్రులకు, ప్రజలకూ ఒక వార్తాపత్రిక ద్వారా ధరిత్రీ దినోత్సవం గూర్చి వివరించారు.వాతావరణం కలుషితమవడం గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావడంలో భాగంగా విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచడానికి స్ప్రింగ్ బ్రేక్ మరియు ఫైనల్ పరీక్షల మధ్య వారపు ఒక రోజైన ఏప్రిల్ 22 ను ప్రపంచ ధరిత్రీ దినోత్సవాన్ని జరుపుకోవడానికి ఎంచుకున్నారు.

## శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం హాస్టల్ డే వేడుకలు

# ఉర్రూతలూగించిన విద్యార్థులు





**ఏప్రిల్ 22,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో హాస్టల్ డే వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఉమా ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఆమె తన ప్రసంగంలో హాస్టల్ జీవితం అద్భుతమైన జ్ఞాపకాలతో నిండినదని, విద్య, అనుభవం, స్నేహబంధాలు ఇదే సమయంలో ఏర్పడతాయని తెలిపారు.హాస్టల్ జీవితం విద్యార్థుల స్వావలంబనకు, మానసిక బలానికి, స్నేహసంబంధాల పెంపుదలకుమంచి వేదిక అన్నారు. జీవితంలో అనేక సవాళ్లు ఎదురవుతాయనీ, అయితే ప్రతి అడుగులో జాగ్రత్తగా ధైర్యంగా పట్టుదలతో ముందుకెళితే తప్పకుండా వ్యక్తిగతంగా మరియు వృత్తిపరంగా విజయం సాధించవచ్చని చెప్పారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజని మాట్లాడుతూ, హాస్టల్ అనేది విద్యార్థుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే ప్రదేశంగా, పరస్పర గౌరవం, క్రమశిక్షణ, సమూహ జీవనాన్ని అలవర్చే స్థలంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. హాస్టళ్లను మరింత సౌకర్యవంతంగా, విద్యార్థులకు సురక్షితంగా మార్చేందుకు విశ్వవిద్యాలయం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ విజయానికి హాస్టల్ జీవితం పునాది వంటిదని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వార్డెన్ ప్రొఫెసర్ సావిత్రి మాట్లాడుతూ, హాస్టల్ విద్యార్థులు దరూ ఒక కుటుంబ సభ్యులలా ఉండేలా, సౌహార్ద వాతావరణాన్ని కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు రూపొందించిన సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా సాగాయి. నృత్యం, సంగీతం, నాటికలు వంటి ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా ఆస్వాదించారు. హాస్టల్ డే వేడుకలు అందరికీ మధురానుభూతిని కలిగించాయి.

# యస్వీయూలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం






**ఏప్రిల్ 22,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం %డ% యువజన సర్వీసుల శాఖ ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రిల్ 22 న ప్రపంచ ధరిత్రీ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. విశ్వవిద్యాలయంలోని 'డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్' విభాగంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య సి హెచ్. అప్పారావు మాట్లాడుతూ భూమి మన ఇల్లు లాంటిదని , భూమి నుంచే మనకు అవసరమైన నీరు ,గాలి ,ఆహారం అందుతుందని ,ప్రస్తుతం ఇవి అన్నీ కూడా కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడిందని , ఇటువంటి పరిస్థితుల నుండి కాపాడడానికి నేటి యువతరం నడుం బిగించాలని కోరారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ , రైతు రసాయనిక ఎరువులు వాడడం వలన భూమిలో పోటాషియం సాంద్రత కోల్పోతుందని, ఆ ఆహారాన్ని స్వీకరించడం వల్ల మనిషి రకరకాల జబ్బులను ఎదుర్కోవలసి వస్తుందని, కావున సేంద్రియ వ్యవసాయ పద్ధతులు అలవాటు చేసుకున్నట్లయితే ,దీనిఉడితో పాటు భూమి కాలుష్యం కూడా తగ్గుతుందని తెలియజేశారు. కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ముఖ్య కార్యనిర్వహణాధికారి 'సెట్విన్ ' కె. మోహన్ కుమార్ మాట్లాడుతూ సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి అని ,ఇలాంటి భూమి పరిరక్షణపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని, భూమిని పరిరక్షించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోకపోతే పోయారు కానీ , దానికి హాని కలిగించడం మంచిది కాదని సూచించారు. భూమి మీద రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయని ,కొన్ని లక్షల సంవత్సరాల భూమి చరిత్రలో ఇంత అధిక ఉష్ణోగ్రతలు ఎప్పుడూ నమోదు కాలేదని ,అందుకే 'రండి మన భూమిని మనమే కాపాడుకుందాం 'అని పిలుపునిచ్చారు. డైరెక్టర్ ఆచార్య మురళీధర్ మాట్లాడుతూ 1970 నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22వ తేదీన ప్రపంచ ధరిత్రి దినోత్సవం జరుపుకుంటున్నామని , గత 54 సంవత్సరాల్లో మనకు పూర్తి అవగాహన కలిగి , పర్యావరణాన్ని కాపాడి ఉంటే నేటి దుస్థితి వచ్చేది కాదని తెలియజేశారు.కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ వివేక్ మాట్లాడుతూ , ప్రస్తుతం ప్రపంచ అగ్రరాజ్యాల పోటీ తత్వంలో రాజకీయ కాలుష్యంతో పాటు , వాతావరణం కాలుష్యం కూడా పెరిగిపోయిందని ,నేటి యువత దీని అర్థం చేసుకుని వాతావరణ కాలుష్యం నుండి మనల్ని కాపాడడం కోసం ప్లాస్టిక్ వాడకం వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఓ.వి.ఎస్ రెడ్డి ,పరిశోధకులు ,విద్యార్థిని విద్యార్థులు స్టాటిస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మొదటి నాలుగు నిమిషాలకు కీలకం జిల్లా అగ్నిమాపక సహాయ అధికారులు



**ఏప్రిల్ 22,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే నివారించ దానికి ప్రయత్నించాలని, ఏ మాత్రం ఆలస్యం చేసినా పెనుప్రమాదం సంభవిస్తుందని జిల్లా అగ్నిమాపక సహాయ అధికారులు కిరణ్ కుమార్ రెడ్డి,ఆదినారాయణ రెడ్డి (టీటీడీ)అన్నారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వాహనం మండపంలో మంగళవారం ఆలయ ఏఈవోఎస్. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణపై అగ్నిమాపక డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ సిబ్బంది, పోటు సిబ్బంది , అర్చకులకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా వ్యవహరించాలో అలాగే అగ్ని ప్రమాదాలను నివారించడానికి అగ్ని ఆర్పే పరికరాలను ఎలా ఉపయోగించాలో ప్రదర్శించారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మొదటి నాలుగు నిమిషాలు చాలా కీలకమైనదని అన్నారు. వేసవికాలంలో పోటులో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు లేదా ఆలయం వెలుపల అగ్ని ప్రమాదాలు ఎటువంటి చర్యలు చేపట్టాలి అలాగే అగ్నిని ఆర్పే యంత్రాలను ఎలా ఉపయోగించాలో ప్రదర్శించామని అన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే సమాచారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, పోటు సిబ్బంది, ఆలయ సిబ్బంది విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విశాలాంధ్ర సీనియర్ జర్నలిస్ట్ కలిశెట్టి వెంకట రమణ ను పరామర్శించిన లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు..



**కొత్తూరు ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి న్యూస్ :** విశాలాంధ్ర సీనియర్ జర్నలిస్ట్ కలిశెట్టి వెంకట రమణ భార్య అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించింది. ఈ విషయం తెలుసుకున్న లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు ఆయన్ని పరామర్శించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన తో పాటు లోతుగెడ్డ లక్ష్మీ నారాయణ నాయుడు, కోయిలాపు సంజీవరావు, రేగేటి కన్నయ్య స్వామి,పడాల వెంకట క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు

### కృషి, పట్టుదల ఉంటేనే లక్ష్యాన్ని చేరుకోగలం ..





**శ్రీకాకుళం ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి న్యూస్..** యువత మేలుకో... జగతిని ఏలుకో అని బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. కష్టపడే తత్వాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని అప్పుడే ఉన్నత శిఖరాలని అధిరోహించొచ్చని అన్నారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బోర గోపి ఆధ్వర్యంలో యువత మేలుకో జగతిని ఏలుకో అనే కార్యక్రమాన్ని బాపూజీ కళామందిర్ లో మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులంతా దాక్టర్లు అవుతాం, ఇంజనీర్లు అవుతాం అని ఆలోచనతోనే చదవడం కంటే సమాజానికి ఉపయోగపడే విద్యను అభ్యసిస్తామన్నదే ప్రధానమన్నారు. ప్రతిభా పురస్కారం అందుకోవడం అంటే మీ మీద మరింత బాధ్యతని పెంచడమేనని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ గల ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహం-4 చదువుతున్న విద్యార్థులు చెన్నం శెట్టి జ్యోతి, చెన్నం యామిని, ప్రైవేట్ కళాశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దుస్సాలువతో సత్కరించి మెమొంట్యాను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోకతోట సింహాచలం, ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సూర శ్రీనివాసరావు, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి చంద్రమౌళి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జి. లలిత, ఏబీవీపీ జాయింట్ సెక్రెటరీ కీర్తి భార్గవ నాయుడు, మాదారపు వెంకటేష్ లతో పాటు.... ఏబీవీపీ నాయకులు, పలు కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం కింద నిరుపేదలకు జీవనోపాధి కల్పించాలి

**జిల్లా కలెక్టర్ వెంకట మురళి..**
**యంత్రాలతో పని చేస్తే కఠిన చర్యలు..**
**దొంగ హాజరులు వేస్తున్నట్లు ఆరోపణలు..**
**క్షేత్రస్థాయిలో పరిశీలిస్తా నిజమైతే చర్యలు..**
**అక్రమాలకు తావు లేకుండా పనిచేయాలి..**
**కొన్నిచోట్ల పనులు పురోగతి లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం..**
**అధికారులకు కలెక్టర్ దిశ నిర్దేశం..**





**బాపట్ల, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ఉపాధి హామీ పథకం కింద అధికారులు విస్తృతంగా పనులు గుర్తించి, నిరుపేదలకు జీవనోపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపడుతున్న అభివృద్ధి పనులపై జిల్లా, మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమీక్ష నిర్వహించారు. వీక్షణ సమావేశం ద్వారా క్షేత్రస్థాయి అధికారులతోను ఆయన మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాలలో వలసలు పూర్తిగా నివారించాలంటే నిరుపేదలకు జీవనోపాధి చూపాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా అభివృద్ధి పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో చెరువులు, పంట కాల్వల పూడికతీత, మరమ్మతులు చేయాలని, అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు బాపట్ల జిల్లాలో 50 వేల పని దినాలు దాటేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యాలకు మించి పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏడాదిలో 73 లక్షల పని దినాలు కల్పించాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలన్నారు. నిరుపేదలకు పని కల్పిస్తే జిల్లా జిడిపి పెరుగుతుందనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. యంత్రాలతో పని చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చుండూరు మండలంలో పనుల పురోగతి లేకపోవడం ఏమిటని సంబంధిత ఎంపీడీవోను కలెక్టర్ నిలదీశారు. కథలు చెప్పడంమాని, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలన్నారు. లక్ష్యాలను 50 శాతం చేరుకోలేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. యద్దనపూడి, వేమూరు మండలాలలోనూ పురోగతి లేకపోవడం ఏమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. దొంగ హాజరు వేస్తున్నారనే ఆరోపణలు వినపడుతున్నాయని, వాటిపై విచారణ కు అధికారులను నియమిస్తాం, క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలిస్తానని చెప్పారు. ఉపాధి హామీ పనులలో అవినీతి, అక్రమాలు జరిగితే కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అక్రమాలకు తావులేకుండా చిత్తశుద్ధితో అధికారులు పనిచేయాలని మార్గ నిర్దేశం చేశారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో జిల్లా వ్యాప్తంగా 1.09 లక్షల మొక్కలు ఈ సంవత్సరంలో అధికారులు నాటించాలని కలెక్టర్ చెప్పారు. రహదారుల వెంట 120 ఎకరాలలో మొక్కలు నాటాలని తెలిపారు. 52 కిలోమీటర్ల మేర పంట కాల్వల గట్లపై మొక్కలు నాటడం లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. 3,257 ఎకరాలలో ఉద్యాన పంటలు నాటాలన్నారు. అందులో భాగంగా బాపట్ల మండలంలోనే 484 ఎకరాలలో మొక్కలు నాటాలన్నారు. మిగిలినవి ఆయా ప్రాంతాలలో నాటాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలోని కనీసం 20 ఎకరాలలో మొక్కలు నాటడం లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఐదు హెక్టార్లలో మడ అడవులు పెంచాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు. ఒక వెయ్యి ఎకరాలలో సామాజిక వనాలు ఏర్పాటు చేయాలన్నారు. 25 మండలాలలో 25 పల్లె వనాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.తీర ప్రాంతాలలో పండ్ల మొక్కలు విస్తృతంగా నాటాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. జిల్లాలోని తీర ప్రాంతం వెంట 30 వేల మొక్కలు నాటాలని, అవి పెరిగే వరకు పర్యవేక్షణ ఉండాలన్నారు. తీర ప్రాంతాలలో 40 రిసార్ట్స్ లు ఉన్నందున వాటి ఎదురుగా నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత రిసార్ట్స్ యజమానులదేన్నారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. సూర్యలంక, వాడరేవు, రామాపురం తదితర బీచ్ లు సుందరీకరణ చేసి అహ్లాదాన్ని పంచే పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఆయన చెప్పారు. ఉపాధి హామీ పనులను ఈనెలాఖరులోపు గుర్తించాలని, మే నెలలో ప్రతిపాదనలు, తదుపరి మంజూరు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జూన్ నెలలో పనులు ప్రారంభించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో కమిటీలు వేయాలన్నారు. నాలుగువేల ఇంకుడు గుంతలు నిర్మించాలని లక్ష్యం కాగా ప్రస్తుతం 1,952 ఇంకుడు గుంతలు నిర్మించడం ఏమిటన్నారు. ఉపాధి హామీ పనుల అనుసంధానంపై అధికారులకు కనీసం అవగాహన లేకపోవడం ఏమిటని పలువురిని నిలదీశారు. మీరు పనిచేస్తున్న విధుల పట్ల కనీసం అవగాహన లేకపోతే ఎలా పని చేస్తారు, నిబద్ధతతో పనిచేయాలని ఆయన మందలించారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉద్యాన పంటలు లక్ష్యం మేరకు నాటాలని ఆయన చెప్పారు. పంట కాల్వలలో నీరు లేనప్పుడే పనులు చేపట్టాలని ఆయన సూచించారు. సమావేశంలో డ్వామా పిడి విజయలక్ష్మి , ఎంపీడీవోలు, ఏపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అదనపు ధాన్యం కొనుగోలుకు చర్యలు

**కలెక్టర్ వెంకట మురళి..**
**జిల్లాలో ధాన్యం కొనుగోలుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష..**



**బాపట్ల, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం నుండి 30 వేల మెట్రిక్ టన్నులుఆదనపు లక్ష్యాలను సాధించ డానికి చర్యలుతీసు కుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో వరి ధాన్యం కొనుగోలు చేయడానికి తీసుకోవలసిన చర్యల పై జిల్లా కలెక్టర్ వ్యవ సాయశాఖ అధికారు లు, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైతు సంఘాలు ప్రతిని ధులు,రైతులు మరియు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ మరియు లేట్ ఖరీఫ్ రబీ సీజన్లుతో కలిపి 1లక్ష 80 మెట్రిక్ టన్నులు వరి ధాన్యం దిగుబడులు వచ్చా యని అన్నారు.ప్రభుత్వం జిల్లాలో 30 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించ డం జరిగిందని చెప్పారు. బాపట్ల నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే రైతుల నుండి 47 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. బాపట్ల నియోజ కవర్గంలో రైతులు వద్ద 47 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నిల్వలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం రైతులు పండించిన వరి ధాన్యం పదివేల మెట్రిక్ టన్నుల రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడానికి చర్యలుతీసు కుంటా మని కలెక్టర్ చెప్పారు. గ్రామాలలో రైతు సేవా కేంద్రాలకు ముందుగా ధాన్యం తెచ్చిన రైతుల నుండి ముందుగా పంట కొనుగోలు చేయాలని తెలిపారు రాబోయే సీజన్ లో 5204 బి.పి.టి రకం పంటలు సాగు చేసే విధంగా రైతులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు వరి ధాన్యంలో కొత్త రకాలు పండించే విధంగా వ్యవసాయ శాఖ అధికారుల నుండి సూచనలు సలహాలు తీసుకో వాలని చెప్పారు. రైతులు ఒకే రకమైన పంటలు కాకుండా పంట మార్పిడి విధానానికి వెళ్లాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. బాపట్ల నియోజకవర్గంలో ఖరీఫ్,లెట్ ఖరీఫ్ రబీ తో కలిపి 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయవలసి ఉందన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా మంత్రులతో కలిసి జిల్లాకు మరో 30 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడానికి అదనపు లక్ష్యాలను ఇవ్వ వలసిందిగా కోరతా మని చెప్పారు. రాబోయే సీజన్ లో డిమాండ్ మేరకు వరి సాగును చేయాలని ఎమ్మెల్యే రైతులను కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి విలియం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ , జిల్లామార్కెటింగ్ శాఖ అధికారి రమేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు, వివిధ రకాల సేవలను పారదర్శకంగా ప్రజలకు అందించాలి

**ప్రజల నుండి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చే విధంగా పనిచేయాలి**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**



అనంతపురం, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం ద్వారా అందే వివిధ రకాల సేవలను పారదర్శకంగా ప్రజలకు అందించాలని, ప్రజల నుండి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చే విధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవిన్యూ భవనంలో జిల్లాలోని తహసీల్దార్లు, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దారులు,విలేజ్ సర్వేయర్లు సంబంధిత అధికారులకు ఐవిఆర్ఎస్ కు సంబంధించి కౌన్సిలింగ్ మరియు అవగాహన కార్యక్రమంలో పాల్గొని వారికి జిల్లా కలెక్టర్ దిశ, నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ ప్రభుత్వ సర్వీసులు, పథకాలకు సంబంధించి ప్రజల నుండి వారి అభిప్రాయాన్ని ఐవిఆర్ఎస్ ద్వారా గత మూడు నెలలుగా సర్వే చేయడం జరుగుతున్నదని, ఐవిఆర్ఎస్ సర్వేలో భూ సర్వే నిమిత్తం రైతులకు నోటీసులు జారీ చేస్తున్నారా.. ఈ సేవకు సంబంధించి నిర్ణయించిన రుసుము కంటే రైతుల నుండి ఎక్కువ రుసుము వసూలు చేశారా! క్షేత్రస్థాయి పర్యటన చేసి మీరు నిర్ణయాలు తీసుకుంటున్నారా! ఇలాంటి ప్రశ్నలను భూ సమస్యకు సంబంధించి ప్రజలను అడగడం జరుగుతూ ఉంటుందని, అందులో మన జిల్లాలో కళ్యాణదుర్గం డివిజన్ లో 37 మంది, అనంతపురంలో డివిజన్ 30 మంది, గుంతకల్లు డివిజన్14 మంది విలేజ్ సర్వేయర్లపై నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రావడం జరిగింద ని తెలిపారు.ఇలా కొంత మంది ఒక్క విలేజ్ సర్వేపై చాలా నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రావడం జరిగిందని తెలిపారు. సివిల్ సప్లై సంబంధించి దాదాపు 17 నెగిటివ్ ఫీడ్ బ్యాక్ లు రావడం జరిగిందని, ఎవరైతే ఎండియులు కార్డుదారుల నుండి అదనంగా డబ్బులు వసూలు చేసిన ఎండియులపై చర్యలు తీసుకోవాలని, అలాగే జాబ్ చార్ట్ ప్రకారం ప్రతి నెల అన్ని ఎండియులలో విచారణలు నిర్వహించాలని, ఐవిఆర్ఎస్ నెగిటివ్ ఫీడ్ బ్యాక్ ద్వారా వచ్చినటువంటి ప్రాంతానికి వెళ్లి ఎంక్వైరీ చేసి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లను, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్లను ఆదేశించారు. ఈకేవైసీకి సంబంధించి 1 లక్ష 39 వేల యూనిట్లు పెండింగ్లో ఉన్నాయో వాటిని ఈనెలా ఖరు నాటికి పూర్తిచేయాల ని అధికారులకు ఆదేశించా రు. రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్ ద్వారా లబ్ధిదారునితో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయా న్ని తెలుసుకోవడం జరుగుతున్నదని,కావున ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుం డా పారదర్శకంగా పనిచేయా లన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీవో కేశవ నాయుడు, సర్వే ఏడి రూప్ల నాయక్, ఏఎస్ఓ జగన్మోహ న్, తహసీల్దార్ లు, సిఎస్డిటీలు,విలేజ్ సర్వేయర్లు,తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు మండలంలో మహిళలకు ఐవిఆర్ఎస్ కాల్స్‌పై అవగాహన.



**కొత్తూరు ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి న్యూస్..** కొత్తూరు మండలం లబ్బ గ్రామంలో ఐవిఆర్ఎస్ కాల్స్ పై డిప్యూటీ ఎంపీడీవో కె. వసంతకుమారి మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు తడి, పొడి చెత్త, చెత్త సేకరణ గురించి అవగాహన కల్పించారు. చెత్తను ఆరుబయట వేయకూడదని, చెత్త బుట్టలను వినియోగించుకోవాలని సూచించారు. ఐవిఆర్ఎస్ కాల్స్ కు సరైన సమాధానం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి,కార్యాలయ సిబ్బంది, క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

## నాడు ఐపిఎస్‌లో 467వ ర్యాంక్... నేడు ఐఏఎస్ లో 15వ ర్యాంక్..

**పాతపట్నం ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి న్యూస్..** జలుమూరు మండలం అల్లాడపేట గ్రామానికి చెందిన బాన్న వెంకటేష్ 2023 సివిల్ సర్వీస్ 467 ర్యాంక్ సాధించి ఐపీఎస్ కు ఎంపికై ప్రస్తుతం హైదరాబాద్లో శిక్షణ పొందుతున్నాడు. ఐతే ఐఏఎస్ కావాలనే దృఢ సంకల్పంతో వెంకటేశ్ మరల సివిల్స్ పరీక్షలు రాశాడు. మంగళవారం విడుదలైన సివిల్స్ ఫలితాల్లో 15వ ర్యాంక్ తో ఐఏఎస్ సాధించాడు. దీంతో వెంకటేశ్ తల్లిదండ్రులు చందర్రావు, రోహిణి ఆనందం వ్యక్తం చేశారు. వెంకటేష్ ను ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు మన్మధరావు, సర్పంచ్ కళ్యాణం శ్రీనివాసరావు తదితరులు అభినందించారు. మరిన్ని ఉన్నత శిఖరాలు ఆయన అధిరోహించాలని ఆకాంక్షించారు.



## ఉపాధి కూలీలకు వెంటనే పని కల్పించాలి ఏపి రైతు సంఘం

**పోదూరు, ఏప్రిల్ 22,ప్రజాజ్యోతి న్యూస్.** ఫీల్డ్ అసిస్టెంట్ ను నియమించి ఉపాధి కూలీలకు పని కల్పించాలని రైతు సంఘం మండల కార్యదర్శి మోడీ మోజెస్ అధికారులను కోరారు.పోదూరు మండలం తూర్పుపాలెం సచివాలయం సెక్రటరీని, పోదూరు ఎంపీడీఓ ని కలిసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోజేష్ మాట్లాడితూ ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్ కావడంతో ఫీల్డ్ అసిస్టెంట్ లేక ఉపాధి కూలీలకు పని కలిపించ లేదన్నారు. ఉపాధి కూలీలు పనిలేక జీవనోపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఉపాధి పనులు తక్షణమే చూపాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ ని ఏర్పాటు చేసి పని కల్పించాలని ఆయన ఎంపీడీవోని కోరారు. ఎంపీడీవో సానుకూలంగా స్పందించి ఈ వారంలో సోమవారం లాగా పని కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు సిఐటియు నాయకులు పిల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దుంపల శివ ప్రసాద్ కు శుభాకాంక్షలు వెల్లువ

**విశాఖపట్నం విమానాశ్రయ సలహా కమిటీ కొత్త సభ్యుడిగా దుంపల శివప్రసాద్**
**శుభాకాంక్షలు తెలిపిన తాడివలస సర్పంచ్ తమ్మినేని మణెమ్మ**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** విమానాశ్రయాల కార్యనిర్వాహక సామర్థ్యాన్ని, మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు జనవరి 6, 2025న విశాఖపట్నం విమానాశ్రయ సలహా కమిటీను పునఃఆవిష్కరించారు. ఈ కమిటీకి పార్లమెంటు సభ్యుడు శ్రీ భారత్ అధ్యక్షత వహించారు. ఈ కమిటీ సభ్యునిగా మేనేజింగ్ డైరెక్టర్, సీబ్రీజ్ రిసార్ట్స్ అండ్ ఎపెక్స్ ఇన్‌ఫ్రా దుంపల శివప్రసాద్ నియమితులయ్యారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సిఫార్సుతో శివ ప్రసాద్ ను కమిటీ సభ్యునిగా నియమించారు. ఈ సందర్భంగా పొందూరు మండలం తాడివలస సర్పంచ్ తమ్మినేని మణెమ్మ శివ ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర పౌర విమాన శాఖా మంత్రిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు భాద్యతలు నిర్వహించడమే కాకుండా విమాన రంగం పురోగతికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ,శివ ప్రసాద్ ని విమాన సలహా కమిటీ సభ్యునిగా ప్రతిపాదించినందుకు గాను ఆమె ధన్యవాదాలు తెలిపారు.ఈయన తో పాటు శివ ప్రసాద్ నేడు ఈ స్థాయిలో ఉన్నందుకు కారణమైన ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాతపట్నం నుండి విద్యారంగంలో మరో ఆణిముత్యం..

**జేఈఈ మెయిన్ 2025లో ఆల్ ఇండియా 53వ ర్యాంక్ సాధించిన శాసనపూరి నిర్మిత్ ను అభినందించిన స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు.**



**పాతపట్నం ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి న్యూస్..** జేఈఈ 2025 పరీక్ష ఫలితాల్లో ఆల్ ఇండియా 53వ ర్యాంక్ సాధించి రికార్డు సృష్టించిన పాతపట్నం నియోజక వర్గ కేంద్రం రత్నాల పేటకు చెందిన శాసనపురి నిర్మిత్ %ూ/ూ% గోపీకృష్ణ .ముందు ముందు మరిన్ని రికార్డులతో వారి కుటుంబానికి, చదువుల నిలయమైన పాతపట్నం నియోజక వర్గానికి మంచి పేరు ప్రఖ్యాతలు,తీసుకురావాలని,ఆశీర్వదించి..శుభాకాంక్షలు తెలియజేసిన పాతపట్నం శాసన సభ్యులు మామిడి గోవిందరావు..

## ఉమ్మడి అనంతపురం జిల్లాను ఆర్టికల్ హబ్బును, సోలార్ హబ్‌గా

# మార్చడాటిన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

### సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్




**గుంతకల్లు ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి అనంతపురం జిల్లాను ఆర్టికల్ హబ్బును, సోలార్ హబ్ గా మార్చడాటిన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ అన్నారు.మంగళవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ మాట్లాడుతూ,విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాటలు అభ్యంతరకరమైన వ్యాఖ్యలు ఉపసంహరించు కోవాలి. ఇటీవల మడకశిరలో విద్యుత్ సబ్ స్టేషన్లు ,. తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభించడా నికి వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉమ్మడి అనంతపురం జిల్లాలను సోలార్ హబ్ గా మారుస్తామని ప్రకటించినాడు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మరియు రాయలసీమలోనూ దేశంలో ఎక్కడ లేనివిధంగా 30 రకాల పండ్లు ఇక్కడ పండుతాయి. రైతులు పండించిన పండ్లను ఎగుమతి చేయడానికి గత ప్రభుత్వం మాజీ ఎంపీ రంగయ్య కిసాన్ రైలు ప్రారంభించినారు. ఆ రైలు ఢిల్లీ కి రైతులు పండించిన పండ్లను ఎగుమతి చేయడాని కి ఉపయోగకరంగా ఉండేది. తర్వాత ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ రైతుల ఉత్పత్తులను ఎగమతులు చేయడానికి కార్గో విమానాశ్రయం కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ప్రతి సభలోను ఉమ్మడి అనంతపురం జిల్లా ఇది ఆర్టికల్ హబ్ అని ప్రకటించుచున్నాడు ఆర్టికల్ హబ్ గా అధికారులకు వివరించడం జరిగింది. అట్లాంటప్పుడు ప్రభుత్వంలో మార్పు వచ్చిందా? అని జగదీష్ అన్నారు. సోలార్ హబ్బుగా మంత్రి చెప్పిన మాటల్లో చూస్తే అది వాస్తవమని అనిపిస్తుంది అని అన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు చేస్తున్నారు ఇది సంతోషకరమైన విషయం. అయినప్పటికీ ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి డిస్ట్రిబ్యూటర్లు ఏర్పాటు చేయకుండా రెండో దశలో కాంక్రీట్ పనులు చేస్తున్నారు. అలా చేయకుంటే కుప్పం వరకు నీరు చేరవు,అందువ ల్లనే కాంక్రీట్ పనులు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నది. హంద్రీనీవా కింద ఉన్న సుమారు 6 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వకుండా, కాంక్రీట్ పనులు చేస్తే భూగర్భ జలాలను అడుగంటి పోతాయి. ప్రస్తుతము అనంతపురం జిల్లాలో భూగర్భ జలాలు పెరిగి సంతృప్తిగా బోర్లు రీఛార్జ్ అయ్యి వ్యవసాయం జరిగేది. కాంక్రీట్ పనులు చేపడితే, హంద్రీనీవా కాలువను అధునీకరణ చేస్తే, అనంతపురం ,సత్య సాయి జిల్లాలుఎడారిగా మారుతాయి. వ్యవసాయ భూములను ఎడారిగా మార్చే ప్రక్రియకు ప్రభుత్వం చేపట్టి సోలార్ హబ్బుగా చేయాలని చూస్తున్నారా? అని జగదీష్ మండిపడ్డారు. ఉమ్మడి అనంతపురంలో సోలార్ హబ్ గా చేయాలని చూస్తున్నారు. అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలో వ్యవసాయ భూములను కార్పొరేట్ వాళ్లకి సంవత్సరానికి 30,000 వేలు ఎకరాకు ఇస్తూ 30 సంవత్సరాలు వారికి కట్టబెడితే పొలాలన్నీ కాంక్రీట్ తో సోలార్ తొ నిండిపోతా యి. అలాంటప్పుడు ఈ రెండు జిల్లాలకి హంద్రీనీవా నీరు ఏమిటికి ఉపయోగప డవు అందుకని ఆయకట్టుకు నీళ్లు ఇవ్వకుండా కాంక్రీట్ వేస్తున్నట్లు కనిపిస్తున్నది. చూస్తున్నారునీ మండిపడ్డా రు. వ్యవసాయ భూములకు రెండు జిల్లాల్లో నీరు ఇవ్వము, ఆయకట్టు లేదు ,అని సంకేతాలు ఇస్తున్నారు .ఇది సరైనది కాదని జిల్లాకు ప్రత్యేకంగా ఆయకట్టుకు నీరు ఇవ్వాలని ఉంది. ఈ విషయంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతామని తెలుపుతూ ఈ హంద్రీనీవా కాల్వను వెడల్పు చేస్తే పరిష్కారం అవుతుంది . అలా చేయకపోతే అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్షం ఏర్పాటు చేసి,,పోరాటం చేస్తామని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్రస్వామి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండివి గౌస్, రూరల్ కార్యదర్శి రాము రాయల్, రూరల్ సహాయ కార్యదర్శి రామాంజ నేయులు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ఏఐటియుసి మండల ఉపాధ్యక్షులు మల్లయ్య సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలే తనకు ప్రాధాన్యం.

**ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు..**

**పట్టణంలోని మూడవ వార్డులో ఎమ్మెల్యే పర్యటన..**

**ప్రజల సమస్యలను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే..**





**బాపట్ల, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** "ప్రతి మనిషి అభివృద్ధే నా లక్ష్యం %-% ప్రజల అభీష్టమే నా మార్గం" అని నమ్మే ప్రజానాయకుడు,బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు,మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమం సందర్భంగా బాపట్ల పట్టణంలోని 3వ వార్డులో పర్యటించి, ప్రజల దైనందిన సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, పంపిణీకి వేగం చేకూర్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మురుగునీటి కాలువలు నిండిపోయి సురక్షితంగా ప్రవహించని ప్రాంతాల్లో తక్షణ స్పందనతో శుభ్రపరిచే పనులకు ఆదేశాలిచ్చారు.డ్రైనేజీ సమస్యలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని వెంటనే పరిష్కరించాలని అధికారులకు స్పష్టంగా తెలిపారు.ప్రత్యక్షంగా ప్రజల సమస్యలను విని,తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు,తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురువులు మార్గదర్శకాలను అవలంబిస్తూ

# లక్ష్య సాధనకు కృషి చెయ్యాలి





**బాపట్ల ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** లక్ష్య సాధనలో కృషి, పట్టుదలతో పాటు సృజనాత్మకత కూడా అవసరమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ విద్యార్థులకు తెలిపారు. బాపట్ల జిల్లా ఇంకొల్లులోని ఆదర్శ శ్రీ సాయిరామ పాఠశాలకు చెందిన విద్యార్థులు మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీని కలిశారు. విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 60 మంది విద్యార్థులను పాఠశాల యాజమాన్యం తీసుకొచ్చారు. జిల్లా ఎస్పీ విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలు, ఉపాధ్యాయులు బోధన తదితర విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తులో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్యాలను సాధించడం కోసం అనునిత్యం కృషి చేయాలన్నారు. లక్ష్యాలను చేరుకోవడం కోసం పుస్తకాలతో పాటు, జనరల్ నాలెడ్జ్, గురువులు నేర్పించే మెలకువలను అనుసరిస్తూ కృషి చేయాలన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించడానికి కృషి, పట్టుదలతో పాటు సృజనాత్మకత మేళవించి కృషి చేస్తే ఆశించిన ఫలితాలు సులభంగా పొందవచ్చునన్నారు. చదువుపై దృష్టి పెడుతూనే నిర్దేశించుకున్న లక్ష్యం వైపు అడుగులు వేస్తూ ఉండాలన్నారు. ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే క్రమంలో ప్రతి విషయం గురించి పరిశోధనాత్మకంగా విశ్లేషించుకోవాలన్నారు. వేసవి సెలవులను ప్రతి ఒక్కరు ఆహ్లాదకరంగా గడిపి రాబోయే విద్య సంవత్సరంలో మరింత ప్రతిభ కనబరచాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్తోటకూర విజయభాస్కర్ ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు తనిఖీ చేసిన...

## ఎండిఓ విశ్వ మోహన్




**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం పరిధిలోని రామకొండ గ్రామంలో జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా గ్రామ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ హెచ్ నాగరాజు ఆద్వర్యంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మండల ఎం డి ఓ విశ్వ మోహన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీల గురించి ఎం డి ఓ విశ్వ మోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోని ప్రజలకు ఉపాధి పనులు కల్పించి వలసలను నివారించాలని తెలియజేస్తూ గత జనవరి నెల నుంచి జరిగిన ఉపాధి హామీ పనులను చేసిన పనులకు గాను ఇంకా వేతనాలు చెల్లించలేదని గ్రామాల్లోని ప్రజలు అడగడం జరిగిందని ప్రభుత్వం నిధులను విడుదల చేసినప్పటికీ త్వరలోనే ఉపాధి కూలీల పనులు చేసిన ప్రతి ఉపాధి కూలీలకు వేతనాలు త్వరలోనే వారి అకౌంట్లలో పడుతాయని తెలియజేశారు.

## సుంకులమ్మను దర్శించుకున్న నాయకులు.



**ప్రజా జ్యోతి తుగ్గలి :** మండల కేంద్రమైన తుగ్గలి ఎస్సీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సుంకులమ్మ దేవాలయంలో సుంకులమ్మ విగ్రహాన్ని స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ పుల్లన్న, మాజీ ఎంపీటీసీ వెంకటేశు, టిడిపి నాయకుల కృష్ణయ్య, బిజెపి నాయకులు ఆకుల శ్రీనివాసులు, సంజన్న లు దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి బంగి ఈరన్న వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, దేవాలయం పెద్దలు పాల్గొన్నారు.

## సివిల్స్ ఫలితాల్లో సత్తా చాటిన తెలుగు అమ్మాయి



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** అఖిల భారత సివిల్ సర్వీస్ నియామకాల్లో శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల కు చెందిన రావాడ సాయి పల్లవి సత్తా చాటింది. సివిల్ 2025 ఫలితాల్లో మంచి మార్కులు సాధించి 975 వ ర్యాంకు సాధించుకుంది. దీంతో శ్రీకాకుళం జిల్లా కే పేరు తీసుకువచ్చింది. ఈమె స్వగ్రామం పొందూరు మండలం అల్మాజీ పేట . ప్రస్తుతం ఎచ్చెర్ల లో నివాసం ఉంటున్నారు. ఈమె ఘన విజయం పట్ల అల్మాజీ పేట ఉప సర్పంచ్ పొన్నాడ సత్యం , పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి ఒక్కరు ప్రకృతిని కాపాడుకోవాలి:జిల్లా ఎస్పీ



**బాపట్ల ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణను పాటిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రజలకు సూచించారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లిలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఏప్రిల్ 22 తేది వరల్డ్ ఎర్త్ డే పురస్కరించుకొని ప్రజలకు పర్యావరణ స్పృహ బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసినారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు నిర్వాహకులు కలిసి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత ప్రజలకు గుర్తు చేసే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎస్పీ తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి పై కాలుష్య సమస్య తీవ్రంగా మారిపోయిందన్నారు. ఇది ప్రకృతికి ఎంతో హాని కలిగిస్తుందన్నారు. భూమిని రక్షించుకోవడం మన బాధ్యత ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు జీవనశైలిలో మార్పులు తీసుకురావాలన్నారు. పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం నుండి భూమిపై ఉన్న జీవరాసులు, చెట్లను కాపాడుకోవాలన్నారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ పాటిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. వాటి స్థానంలో త్వరగా భూమిలో కలిసిపోయే పదార్థాలతో తయారుచేసే కవర్ లు, సంచులను వినియోగించుకోవాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వాహుకులు ఏడుకొండలు రెడ్డి, వందన శర్మ, సుభాష్ చంద్ర బోస్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతితో

# భూ సమస్యల పరిష్కారం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం
ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు
మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక
రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**కమాన్ పూర్ రామగిరి), ఏప్రిల్ -22:** నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో భూ సమస్యల పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు.ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారిసురెష్ , రామగిరి తహసిల్దార్ సుమన్, సిగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు కాంగ్రెస్ నాయకులు తొట్ల తిరుపతి యాదవ్ రోడ్డు బాపన్న మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపిటిసి చిందం మహేష్ పటేల్ తోట చంద్రయ్య, ఆ రెల్లి కొమురయ్య గౌడ్ ,బర్ల శ్రీనివాస్, బుద్ధార్తి బుచ్చయ్య రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం

**ఐసీడీఎస్ సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ**

**కోరుట్ల :** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అంకితభావంతో కృషి చేద్దామని మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ అన్నారు. కోరుట్ల పట్టణంలోని 24వ వార్డు గోవిందగిరి నగర్, పద్మపురివాడ అంగన్ వాడి కేంద్రంలో మంగళవారం పోషణ పక్వాడ్, పోషణ పక్షంలో భాగంగా తల్లులకు పౌష్టికాహారం చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ, సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను గర్భిణీ, బాలింతలు, తల్లులు వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనానికి సంపూర్ణ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని వివరించారు. పిల్లల ఎదుగుదలకు పోషక విలువలతో కలిగిన ఆహారం తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధి నిరోధక టీకాలు, తక్కువ బరువు ఉన్న పిల్లలు లోపపోషణ లేకుండా శ్రద్ధ కనబర్చాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాల్లో ఆదించే పూర్వ ప్రాథమిక విద్య గురించి తల్లులకు పరిపూర్ణ అవగాహన కల్పించారు. పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలని, సంభాషణ, ఆట, కథ ద్వారా పిల్లలకు మానసిక మేధో వికాసం పెరుగుతుందని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు




సీమంతం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రసన చేయడం జరిగిందని వెల్లడించారు. ఎత్తు, బరువు, జబ్బ చుట్టు కొలత తీసుకోవాలని సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ, సూపర్ వైజర్ అలవాల భారతి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ సుజాత, లక్ష్మీ, ఏఎన్ఎం, ఆశలు పాల్గొన్నారు.

# ధరిత్రి దినోత్సవ స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

**మణుగూరు :** ధరిత్రి దినోత్సవ స్ఫూర్తితో మొక్కలు నాటడం వాటిని పరిరక్షించడం ప్రజల్లో అవగాహన కల్పించడం దీన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించడం సముచితమని సింగరేణి ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు అన్నారు ధరిత్రి దినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో కొండాపురం సి ఎస్ పి రైల్వే సైడింగ్ ఆవరణలో సి ఎస్ పి ఇన్ చార్జ్ డీజీఎం వి మదన్ నాయక్ తో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ నిర్లక్ష్యం చేయడం ఫలితంగా మానవాళి ఎనలేని మూల్యాన్ని చెల్లించు కుంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సందర్భం ఏదైనా ఎండి బలరాం నాయక్ స్ఫూర్తితో సివిల్ డిపార్ట్మెంట్ ప్రోత్సాహంతో ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం స్ఫూర్తిదాయక కార్యక్రమంగా నిర్వహిస్తున్న సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను ఆయన అభినందించారు అదేవిధంగా పీవీ కాలనీ సింగరేణి ఏరియా హాస్పిటల్ ఆవరణలో ఉప ముఖ్య వైద్యాధికారిణి మేరీ కుమారి ముఖ్య అతిథిగా వైద్యులతో కలిసి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో సివిల్ సూపర్డెంట్ ఇంజనీర్ పాత్రుడు, సింగరేణి వైద్యులు డాక్టర్ పి శేషగిరిరావు , డాక్టర్ తాళ్లూరి సురేష్, డాక్టర్




ఇన్నయ్య, సివిల్ సూపర్వైజర్లు నవీన్ కుమార్, వత్సవాయి రవి వర్మ, సింగరేణి సేవా సమితి సభ్యులు ఎస్డి నాసర్ పాషా, కార్యక్రమ సమన్వయకర్త ఏ మంగీలాల్, రైల్వే కాంటాక్ట్ కార్మికులు యు శివరామకృష్ణ, కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికులు, ఏ ఉత్తర కుమారి, ఏ ఉమామహేశ్వరి, జి కాంతమ్మ, సిహెచ్ రేణుక సింగరేణి సెక్యూరిటీ గార్డ్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు

# యదేచ్ఛగా గంజాయి...


**వరంగల్ :** అధిక ధరలకు విక్రయించి సొమ్ముచేసుకుంటున్న వ్యాపారులు రోగాల పాలవుతున్న యువత గుట్కా అమ్మకాలు రాష్ట్రంలో నిషేధం కానీ బహిరంగ మార్కెట్లో మాత్రం విచ్చలవిడిగా దొరుకుతున్నాయి.పట్టణా లనుంచి మొదలుకొని మారుమూల గ్రామా లలోని ఏ కిరాణా షాప్ దగ్గరికి వెళ్లిన గుట్కాలు అందుబాటులో ఉంటున్నాయి. నిషేధిత గుట్కాలపై ఎలాంటి చర్యలు లేకపోవడంతో గుట్కా విక్రయదారులు మూడు పువ్వులు అరు గుట్కాలుగా దందాను యదేచ్ఛగా నడుపుతున్నారు. ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లు దందా వనపర్తి, గద్వాల జిల్లాలో జోరుగా సాగుతున్నాయి. గంజాయి ఇతర మత్తు పదార్థాలతో పాటు ప్రభుత్వం గుట్కా, పాన్ మసాలా, తంబాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించింది. అయినప్పటికీ సంబంధిత అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహారించడంతో ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. గుట్కా, తంబాకు, పాన్ మసాలా ఉత్పత్తులను పక్క రాష్ట్రాలైన కర్ణాటక ఆంధ్రప్రదేశ్ నుండి గద్వాల తో పాటు వనపర్తి జిల్లాలో రవాణా జోరుగా సాగుతుంది. హైదరాబా ద్ నుండి కొంత మంది వ్యాపారులు రాత్రి వేళలో జిల్లా కేంద్రాలకు చేరుస్తున్నారని విమర్శలు సైతం ఉన్నాయి. పట్టణాలతో మొదలుకొని గ్రామాల వరకు ఈ దందా కొనసాగుతున్నప్పటికీ పోలీసులు పట్టించుకోక పోవడం వెనుక పలు విమర్శలకు దారితీస్తున్నాయి గుట్కా పాన్ మసాలా తంబాకు వివిధ రకాల ఉత్పత్తులను తీసుకున్న వారు అనారోగ్యానికి గురవుతున్నారని క్యాన్సర్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని ప్రభుత్వం నిషేధించింది. సంబంధిత అధికారులు ఈ గుట్కా దందాపై దృష్టి సారించకపోవడంతో కొన్ని కిరాణా షాపుల్లో పాన్ షాపుల్లో గ్రామాల్లోని దుకాణాలలో గుట్కాలు యదేచ్ఛగా దొరుకుతున్నాయి. వీటికి అలవాటు పడిన వారు అనారోగ్యానికి గురవుతున్నా రు. వనపర్తి, గద్వాల జిల్లా కేంద్రాలలో బీ హార్ ఉత్తర ప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు భవన నిర్మాణాలు ఇతర కార్మికులుగా పనిచేస్తున్నారు. వారిలో దాదాపు ఎక్కువ మటుకు గుట్కా ప్యాకెట్లు తీసుకొని అనారోగ్యానికి గురి అవుతున్నారు. జిల్లా లోని కొంతమంది బడా వ్యాపారులు పక్క రాష్ట్రాల నుండి గుట్కా ప్యాకెట్ల ను భారీగా దిగుమతి చేసుకొని కిరాణా షాపులకు పాన్ షాప్ లకు సరఫరా చేస్తున్నారు. గుట్కాలు, పాన్ మసాలా తంబాకు ఉత్పత్తులకు రకరకాల పేర్లను పెట్టి వినియోగదారులను ఆకర్షిస్తున్నారు. ఈ గుట్కా ప్యాకెట్లు అమ్మకాలపై నిషేధం ఉండడంతో మార్కెట్లో భారీగా డిమాండ్ ఉండడంతో ఆసరాగా చేసుకున్న కొంతమంది వ్యాపారులు ఎమ్మార్పీకి కాకుండా అధిక రేట్లకు అమ్మకాలు చేపడుతున్నట్లు సమాచారం. ప్రభుత్వం నిషేధించిన గుప్తవిక్యాలు జిల్లాలో జోరుగా సాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు దృష్టి సారించ డం లేదని విమర్శిస్తున్నారు. కొన్ని షాపుల్లో బహిరంగంగా అమ్ముతున్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం
## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపివో పద్మావతి...




**కాకినాడ ఏప్రిల్ 22 జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు బాలలకు ఆరోగ్యకరమైన జీవన శైలి నేర్పించాలని ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి అన్నారు. మండలంలోని రాచపల్లి గ్రామంలో గల అంగన్ వాడి సెంటర్ల నందు మంగళవారం పౌష్టిక పక్షోత్సవాల్లో భాగంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ కిషోర బాలికలకు పళ్ళు,కూరగాయలు తదితర ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను చేయాలని సూచించారు.అలాగే గర్భవతులకు,బాలింతలకు పౌష్టికాహారంలో గల తగు జాగ్రత్తలను చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ చక్రవేణి,అంగన్ వాడి వర్కర్లు మరియు హెల్పర్లు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల ద్వారా
## ధాన్యం కొనుగోలు-ఏవో జోకా అమృత...



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** కిర్లంపూడి మండలంలోని రబి 2024-25 సీజన్ గాను ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత తెలిపారు.మండలంలోని వివిధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, రైతులందరూ కూడా ధాన్యం నాణ్యత ప్రమాణాలు మరియు తేమశాతం 17% కన్నా తక్కువ ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి కె చిరంజీవి మాట్లాడుతూ రైతులెవరు దళారులను నమ్మి మోసపోవద్దని రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరను పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు,మండలంలోని ధాన్యం కొనుగోలు సిబ్బంది మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు,రోగులకు మజ్జిగ పంపిణీ

దాతలైన చిలకమర్తి రమణ, భాస్కరరావులని అభినందించి న డాక్టర్ సౌమ్య






**కాకినాడ జిల్లా ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** మానవతా దృక్పథంతో వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య మైఖేల్ అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి ప్రతి మంగళవారం వైద్యం నిమిత్తం వచ్చే గర్భిణీ స్త్రీలకు,రోగులకు దాహార్తిని తీర్చేందుకు వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి చిలకమర్తి చెల్లయ్యమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు చిలకమర్తి రమణ,భాస్కరరావులు సహాయం చేశారు.ఈ మజ్జిగ చలివేంద్రాన్ని డాక్టర్ సౌమ్య మైఖేల్ ప్రారంభించి మీడియాతో మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ఎండలు ఎక్కువగా ఉండడంతో ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు,రోగులు డీహైడ్రేషన్ కి గురి కాకుండా వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవలను కొనియాడారు.మైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి మంగళవారం ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా దాతలు సహకరిస్తే గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ఏర్పాటు చేస్తామన్నారు.ఈ మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి దాతలైన చిలకమర్తి రమణ, భాస్కరరావులని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో మద్దాల అంజి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# వాహనాలకూ సైబర్ రిస్కులు

## జియోకి షాక్.. కొత్త కస్టమర్లు ఎయిర్‌టెల్‌కే ఎక్కువ!




దేశీయంగా టెలికం యూజర్ల సంఖ్య జనవరిలో స్వల్పంగా పెరిగి 119 కోట్లకు చేరింది. వైర్‌లైన్, మొబైల్ సెగ్మెంట్లలో కొత్త సబ్‌స్క్రయిబర్స్‌ను దక్కించుకోవడంలో ఎయిర్‌టెల్ అగ్రస్థానంలో నిల్చింది. టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ విడుదల చేసిన గణాంకాల్లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. వీటి ప్రకారం గతేడాది డిసెంబర్‌లో 118.99 కోట్లుగా ఉన్న టెలికాం సబ్‌స్క్రయిబర్స్ సంఖ్య జనవరిలో 119.20 కోట్లకు పెరిగింది. మొబైల్, వైర్‌లైన్ సెగ్మెంట్‌లో ఎయిర్‌టెల్ యూజర్లు వరుసగా 16.53 లక్షలు, 1.17 లక్షల మేర పెరిగారు. 5జీ ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్‌ను వైర్‌లెస్ సర్వీసుగా ట్రాయ్ వర్గీకరించింది. ప్రస్తుతం ఈ విభాగంలో 48.44 లక్షల యూజర్లతో రిలయన్స్ జియో అగ్రస్థానంలో, 8.72 లక్షల సబ్‌స్క్రయిబర్స్‌తో ఎయిర్‌టెల్ రెండో స్థానంలో ఉన్నాయి.

**మరిన్ని ముఖ్యాంశాలు..**

‘ మొబైల్ సెగ్మెంట్‌లో జియో 46.5 కోట్ల యూజర్లతో నంబర్‌వన్‌గా, 38.69 కోట్ల మందితో ఎయిర్‌టెల్ రెండో స్థానంలో ఉన్నాయి. వొడాఫోన్ ఐడియా 13 లక్షల కనెక్షన్లను, ప్రభుత్వ రంగ బీఎస్ఎన్ఎల్ 3.69 లక్షలు, ఎంటీఎన్ఎల్ 2,617 మంది కస్టమర్లను కోల్పోయాయి. ‘ వైర్‌లైన్ విభాగంలో బీఎస్ఎన్ఎల్ 39,953, ఎంటీఎన్ఎల్ 9,904, క్వాడ్రాంట్ 4,741, వొడాఫోన్ ఐడియా 3,447 మంది కస్టమర్లను పోగొట్టుకున్నాయి. ‘ జియో, ఎయిర్‌టెల్ నిర్దేశిత ఫార్మాట్‌లో డిసెంబర్, జనవరి డేటాను సమర్పించకపోవడంతో ట్రాయ్ బ్రాడ్‌బ్యాండ్ యూజర్ల వివరాలను అప్‌డేట్ చేయలేదు.

## ఆల్‌టైమ్ రికార్డ్.. రూ.లక్ష దాటిన బంగారం ధరలు



ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా బంగారం ధరలు రాకెట్ వేగంతో దూసుకెళు_న్నాయి. సంపన్నులకే దడ పుట్టించేలా ప్రస్తుతం బంగారం రేట్లు పెరుగుతూపోతున్నాయి. తాజాగా బంగారం ధరలు ఆల్‌టైమ్ హైకి తాకాయి. మంగళవారం దేశీయంగా 24 క్యారెట్ 10 గ్రాముల పుత్తడి ధర ఏకంగా రూ.లక్ష దాటింది. ఢిల్లీ ముంబై, కోల్‌కతా, చెన్నై సహా అన్ని ప్రధాన నగరాల్లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన ఒక గ్రాము బంగారం ధర రూ.10,000 పైనే పలుకుతోంది. అత్యధికంగా దేశరాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన పది గ్రాముల బంగారం ధర రూ.1,02,160కు చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన గ్రాము బంగారం ధర రూ.10,150గా ఉంది. నోయిడా, గురుగ్రామ్, ముంబై, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా నగరాల్లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన గ్రాము బంగారం ధర రూ.10,135గా ఉంది. రానున్న రోజుల్లో తులం బంగారం ధర రూ.1.50 లక్షలకు చేరుకునే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కరెన్సీ మార్కెట్‌లో అమెరికన్ డాలర్ బలహీనపడటం, అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం కొనసాగుతుండటం.. గోల్డ్ మార్కెట్‌ను షేక్ చేస్తున్నది. స్టాక్ మార్కెట్లలో ఒడిదుడుకులు నెలకొనడంతో మదుపరులు తమ పెట్టుబడులను పసిడి వైపునకు మళ్లిస్తున్నారు. ఇక బహిరంగ మార్కెట్‌లో ధరల పెరుగుదలతో కొనుగోలుదారుల నుంచి పెద్దగా గిరాకీ లేకున్నా.. జ్యుయెల్లర్స్, రిటైలర్స్ నుంచి డిమాండ్ కనిపిస్తున్నది. ఈ క్రమంలోనే మార్కెట్‌లో పుత్తడి ధరలు దౌడు తీస్తున్నాయని మెజారిటీ నిపుణుల విశ్లేషణ. కాగా, అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ ప్రతీకార సుంకాల ప్రభావం చైనా మినహా మిగతా దేశాలపై ఆగినా.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మాత్రం ఆ సెగ తగులుతూనే ఉన్నది.



కార్లు, రవాణా వాహనాలు మరింత కనెక్టెడ్‌గా, సాఫ్ట్‌వేర్ ఆధారితమైనవిగా మారిపోతున్న నేపథ్యంలో ఎయిర్‌బ్యాగ్‌ల లాగా ఆటోమోటివ్ సైబర్‌సెక్యూరిటీ కూడా ప్రామాణిక ఫీచరుగా మారనుందని పరిశ్రమ నిపుణులు చెబుతున్నారు. అంతర్గతంగా వాహన నెట్‌వర్క్ ట్యాంపరింగ్, జీపీఎస్ సిగ్నల్ స్పూఫింగ్, స్టీరింగ్..బ్రేకింగ్ మొదలైన సిస్టమ్‌లను రిమోట్‌గా కంట్రోల్ చేయడం వంటి సైబర్‌సెక్యూరిటీపరమైన ముప్పులు కొత్త తరం వాహనాల్లో గణనీయంగా ఉంటున్నాయని పరిశ్రమవర్గాలు తెలిపాయి. ఇలాంటి రిస్కుల నుంచి వాహనాలను కాపాడేందుకు అధునాతన సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు కంపెనీలు చెబుతున్నాయి. అంతర్జాతీయంగా పలు సంస్థలు వాహన రంగం కోసం సైబర్‌సెక్యూరిటీ సొల్యూషన్స్‌ను రూపొందించేందుకు కసరత్తు చేస్తున్నాయి. నియంత్రణ సంస్థలు నిర్దేశించినట్లుగా ఎయిర్‌బ్యాగ్‌లు, ట్రాక్షన్ కంట్రోల్ వంటి ఫీచర్ల తరహాలోనే డిజిటల్ భద్రత సాధనాలూ వాహనాల్లో తప్పనిసరి ఫీచర్లుగా మారొచ్చని సైబర్‌సెక్యూరిటీ సంస్థ హ్యాకర్స్‌ఎరా వ్యవస్థాపకుడు వికాస్ చౌదరి తెలిపారు. ఐడీపీఎస్ (ఇన్‌ట్రూజన్ డిటెక్షన్ అండ్ ప్రివెన్షన్ సిస్టమ్స్), వీఎస్ఓసీ (వెహికల్ సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్స్) లాంటి సిస్టమ్‌లు ముప్పులను నివారించడానికే కాకుండా కొనుగోలు ప్రణాళికలనూ ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు.

**రియల్ టైమ్‌పర్యవేక్షణ..**

పెద్ద ఎత్తున వాహనాలను నిర్వహించే ఫ్లీట్ ఆపరేటర్లు, కనెక్టెడ్ ప్రజా రవాణా వ్యవస్థలు మొదలైన వాటికి సంబంధించి ఏ ఒక్క వాహనంలోనైనా సెక్యూరిటీపరమైన సమస్యలు తలెత్తితే అవి మొత్తం నెట్‌వర్క్ అంతటికీ వ్యాపించే అవకాశం ఉంటుందని చౌదరి తెలిపారు. ఇలాంటి వాటిని కట్టడి చేసేందుకు రూపొందించిన వీఎస్‌వోసీలు సాంప్రదాయ ఐటీ సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్లలాగానే పని చేస్తాయి. కానీ ఇవి ప్రత్యేకంగా వాహనాల కోసం రూపొందించినవై ఉంటాయి. వాహనాల నుంచి వీటికి రియల్ టైమ్‌లో డేటా లభిస్తుంది. తద్వారా రిస్కులకు దారి తీసే ధోరణులను, ముప్పులను ఇవి పసిగట్టగలవు. కొత్త తరం వాహనాలకు డిజిటల్ సేఫ్టీ ప్రోగ్రాంలను రూపొందించడం కోసం వాహనాల తయారీ సంస్థలు, సరఫరాదారులు, మొబిలిటీ స్టార్టప్‌లతో తాము కలిసి పని చేస్తున్నట్లు చౌదరి వివరించారు. ఎథర్‌నెట్, ఆర్ఎఫ్, బ్లూటూత్ మొదలైన వాటన్నింటికీ దేని రిస్కు దానికి ఉంటుందని, ఒక్కో దానికి ఒక్కో రకమైన రక్షణ అవసరమని పేర్కొన్నారు. కనెక్టెడ్ వాహనాల్లో బలహీనతలను గుర్తించేందుకు, తగిన విధంగా పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాల్సి ఉంటుందని టాటా మోటార్స్ ప్రతినిధి తెలిపారు. ఐఎస్‌వో/ఎస్ఏఈ 21434లాంటి పరిశ్రమ ప్రమాణాలకు కట్టుబడి ఉండటం ద్వారా ఉత్తమ విధానాలను పాటించవచ్చని పేర్కొన్నారు. కంపెనీలు ఎప్పటికప్పుడు వాహన సాఫ్ట్‌వేర్‌ను లేటెస్ట్ సెక్యూరిటీ ప్యాచ్‌లతో అప్‌డేట్ చేస్తున్నట్లు తెలిపారు. సైబర్ సెక్యూరిటీకి సంబంధించి ఏఐఎస్ 189 ప్రమాణాలు భారత్‌లో కూడా అమల్లోకి రానున్నట్లు చౌదరి చెప్పారు. ఇక యూఎన్ ఆర్155, ఐఎస్‌వో 21434లాంటి గ్లోబల్ ప్రమాణాలు కూడా ప్రాచుర్యంలోకి వస్తున్న నేపథ్యంలో వాహనాల సైబర్‌సెక్యూరిటీ కేవలం ఉత్తమ విధానంగానే కాకుండా చట్టబద్ధంగా అమలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చని చెప్పారు. ఇప్పటి వరకు వాహనం ‘ఎంత మైలేజీ’ ఇస్తుందనే మాట్లాడుకుంటూ ఉండగా.. ఇకపై ‘ఎంత సెక్యూర్‌గా ఉంటుంది’ అని మాట్లాడుకునే రోజులు వస్తాయని పేర్కొన్నారు.

## ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ చీఫ్‌పై ట్రంప్ విమర్శలు.. అమెరికా స్టాక్స్, డాలర్ పతనం



న్యూఢిల్లీ: అమెరికా స్టాక్ మార్కెట్లు మళ్లీ పడిపోయాయి. ఆ దేశ కరెన్సీ డాలర్ విలువ కూడా తగ్గిపోయింది. దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు అమెరికాను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు చీఫ్ జెరోమీ పావెల్ గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆ దేశ స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపాయి. జెరోమీ పెద్ద లూజర్ అని, వడ్డీ రేట్లను తగ్గించడం లేదని ట్రంప్ విమర్శించారు. తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా ట్రంప్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక అభివృద్ధి అంశాల్లో పావల్ చాలా నమ్మెదిగా స్పందిస్తున్నారని ఆరోపించారు. అమెరికా ఆర్థిక వ్యవస్థను పావెల్ సరైన రీతిలో హ్యాండిల్ చేయడం లేదని ట్రంప్ పేర్కొన్నారు. సుంకాలను పెంచుతూ ట్రంప్ తీసుకున్న నిర్ణయం .. స్టాక్ మార్కెట్లను కుప్పకూల్చాయి. ఆర్థిక సంక్షోభం వస్తుందేమో అన్న భయంలో అమెరికన్లు ఉన్నారు. అయితే ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలతో సోమవారం ఎస్ అండ్ పీ 500 కంపెనీల్లో స్టాక్స్ పడిపోయాయి. సుమారు 2. 4 శాతం మేర స్టాక్స్ పతనం అయినట్లు మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. దీంతో పుత్తడిపై ఎఫెక్ట్ పడింది. బంగారం ధర విపరీతంగా పెరిగిపోయింది.

## స్పోర్ట్స్

# ఐపీఎల్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం..
# రాజస్థాన్ రాయల్స్‌పై ఆరోపణలు




ఐపీఎల్ 2025లో మ్యాచ్ ఫిక్సింగ్ అంశం కలకలం రేపుతుంది. ఏప్రిల్ 19న రాజస్తాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స? మధ్య జరిగిన మ్యాచ్ ఫిక్స్ అయ్యిందని ఆరోపణలు వస్తున్నాయి. ఆ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ జైదీప్ బిహానీ ఆరోపించాడు. సులువుగా గెలవాల్సిన మ్యాచ్‌లో రాయల్స్ అనూహ్యంగా ఓటమిపాలైందని ఆయన అన్నాడు. ఈ మ్యాచ్‌పై విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశాడు. ఈ సీజన్ ప్రారంభానికి ముందు నుంచి రాయల్స్ కదలికలపై అనుమానాలు ఉన్నాయని తెలిపాడు. అంతకుముందు రాజస్థాన్-ఢిల్లీ మ్యాచ్‌పై కూడా అనుమానాలు వ్యక్తం చేశాడు. ఆ మ్యాచ్‌లో కూడా రాయల్స్ గెలిచి ఉండాల్సిందని అన్నాడు. రాయల్స్ యాజమాన్యం రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్‌ను పూర్తి పక్కకు పెట్టడం మరిన్ని అనుమానాలకు తావిస్తుందని తెలిపాడు. 2013 సీజన్‌లో రాయల్స్ ఆటగాళ్లు స్పాట్ ఫిక్సింగ్‌కు పాల్పడిన విషయాన్ని ప్రస్తావించారు. సహ యజమాని రాజ్ కుంద్రా బెట్టింగ్‌కు పాల్పడటంతో 2016, 2017 సీజన్లలో రాయల్స్‌పై నిషేధం విధించారన్న విషయాన్ని గుర్తు చేశాడు. అప్పట్లో రాయల్స్‌తో పాటు చెన్నై సూపర్ కింగ్స్‌పై రెండు సీజన్ల నిషేధం విధించారు. జైదీప్ ఆరోపణలు ఎలా ఉన్నా, ఏప్రిల్ 19న జరిగిన రాజస్తాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్‌పై సగటు క్రికెట్ అభిమానికి కూడా చాలా అనుమానాలు ఉన్నాయి. సులువగా గెలవాల్సిన ఆ మ్యాచ్‌లో రాయల్స్ ఓడిపోవడాన్ని చాలా మంది ఫ్యాన్స్ నమ్మలేకపోతున్నారు. ఆ మ్యాచ్‌లో రాయల్స్ గెలుపుకు చివరి ఓవర్‌లో కేవలం 9 పరుగులే అవసరమయ్యాయి. చేతిలో వికెట్లు కూడా ఉన్నాయి. క్రీజ్‌లో విధ్వంసకర ఆటగాళ్లు ధృవ్ జురెల్, హెట్‌మైర్ ఉన్నారు. అయినా రాయల్స్ చివరి ఓవర్‌లో 6 పరుగులకే పరిమితమై ఓటమిపాలైంది. తీవ్ర ఉత్కంఠ నడుమ చివరి ఓవర్‌ను ఆవేశ్ ఖాన్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. మూడో బంతికి డేంజరెస్ హెట్‌మైర్‌ను ఔట్ చేసి లక్నోకు గెలుపుపై ఆశలు రేకెత్తించాడు. ఇక్కడ ఆవేశ్ ప్రతిభను ముమ్మాటికి ప్రశంసించాల్సిందే. 18వ ఓవర్‌లోనూ అతడు అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అప్పటికే క్రీజ్‌లో పాతుకుపోయిన యశస్వి జైస్వాల్, రియాన్ పరాగ్‌ను ఔట్ చేశాడు. జనాలు ఆవేశ్ టాలెంట్‌ను ప్రశంశిస్తూనే, ఎక్కడో ఏదో తేడా కొడుతుందని అనుకుంటున్నారు.

## ఐపీఎల్ పొమ్మంది..
## పాకిస్తాన్ లీగ్ ఆహ్వానించింది.. కట్ చేస్తే



డేవిడ్ వార్నర్ పేరుకు ఆస్ట్రేలియా క్రికెటర్ అయినప్పటికీ భారతీయులకు ఎంతో సుపరిచితుడు. తన ఆటతోనే కాకుండా సోషల్ మీడియాలో సందడితో కూడా వార్తల్లో ఉంటుంటాడు. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడేటపుడు తెలుగు సినిమా పాటలకు, డైలాగ్‌లకు వార్నర్ అభినయం ఎంతో మందిని ఆకట్టుకుంది. కాగా, గతేడాది జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో వార్నర్‌ను దక్కించుకునే ఐపీఎల్ టీమ్‌లేవీ ఆసక్తి చూపించలేదు. దీంతో అతడు అన్‌సోల్డ్‌గా మిగిలిపోయాడు ఐపీఎల్‌లో ఎవరూ ఆసక్తి చూపించకపోవడంతో అతడు పాకిస్తాన్ సూపర్ లీగ్ వైపు దృష్టి సారించాడు. అతడిని కరాచీ కింగ్స్ ఫ్రాంఛైజీ అతడిని 2.75 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. ప్రస్తుతం పాకిస్తాన్ సూపర్ లీగ్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ లీగ్‌లో భాగంగా పెషావర్ జల్మీతో కరాచీ కింగ్స్ తరఫున ఆడుతూ వార్నర్ హాఫ్ సెంచరీ చేశాడు. 47 బంతుల్లో 60 పరుగులు చేసి ఓ అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. టీ20 క్రికెట్‌లో 13 వేల పరుగుల మైలు రాయిని దాటిన ఆరో ఆటగాడిగా నిలిచాడు. వార్నర్ 403 ఇన్నింగ్స్‌లలో 13, 009 పరుగులు చేశాడు. ప్రపంచంలో కేవలం ఆరుగురు ఆటగాళ్లు మాత్రమే ఇప్పటివరకు ఈ ఘనత సాధించారు. వెస్టిండీస్ లెజెండ్ క్రిస్ గేల్ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. గేల్ 455 ఇన్నింగ్స్‌లలో 14, 562 పరుగులు చేశాడు. ఆ తర్వాత రెండో స్థానంలో ఇంగ్లండ్ క్రికెటర్ అలెక్స్ హేల్స్ (13, 610 పరుగులు), మూడో స్థానంలో పాకిస్థాన్ ఆటగాడు షోయబ్ మాలిక్ (13, 571 పరుగులు), నాలుగో స్థానంలో వెస్టిండీస్ ఆటగాడు

## అందుకే రోహిత్, విరాట్, జడేజా ఏ ప్లస్‌లో ఉన్నారు..!




భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) నిన్న (ఏప్రిల్ 21) తమ సెంట్రల్ కాంట్రాక్ట్ (2024-25) ఆటగాళ్ల జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా ఏ ప్లస్ కేటగిరీలో చోటు దక్కించుకున్నారు. నిబంధనల ప్రకారం ఓ ఆటగాడికి బీసీసీఐ ఏ ప్లస్ కాంట్రాక్ట్ లభించాలంటే అతను ఆల్ ఫార్మాట్ ప్లేయర్ అయ్యుండాలి. అయితే రోహిత్, విరాట్, జడేజా గతేడాది టీ20 వరల్డ్‌కప్ తర్వాత పొట్టి క్రికెట్‌కు గుడ్‌బై చెప్పి కేవలం వన్డేలు, టెస్ట్‌ల్లో మాత్రమే కొనసాగుతున్నారు. అయినా వారికి ఏ ప్లస్ కాంట్రాక్ట్ లభించింది. దీనిపై నిన్నటి నుంచి క్రికెట్ అభిమానుల్లో సందేహాలు ఉన్నాయి. టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించినా వారిని ఎందుకు ఏ ప్లస్ కేటగిరీలో కొనసాగిస్తున్నారని సోషల్‌మీడియా వేదికగా డిస్కషన్స్ నడిచాయి. ఈ అంశంపై బీసీసీఐకి చెందిన ఓ కీలక అధికారి తాజాగా స్పందించాడు. రోహిత్, విరాట్, జడేజా ఆల్ ఫార్మాట్ ప్లేయర్లు కానప్పటికీ ఎందుకు ఏ ప్లస్ కేటగిరీలో ఉన్నారన్న విషయంపై వివరణ ఇచ్చాడు. 2024-25 సంవత్సరాని గానూ బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ వ్యవధి అక్టోబర్ 1, 2024 నుండి సెప్టెంబర్ 30, 2025 వరకు ఉంటుంది. అయితే దీని అసెస్‌మెంట్ సంవత్సరం మాత్రం అక్టోబర్ 1, 2023 నుండి సెప్టెంబర్ 30, 2024 మధ్యలో ఉంటుంది. ఆ వ్యవధిలో కోహ్లి, రోహిత్ , జడేజా అన్ని ఫార్మాట్లలో రెగ్యులర్ సభ్యులుగా ఉన్నారు. జూన్ 2024లో భారత్ టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత ఆ ముగ్గురు టీ20ల నుంచి తప్పుకున్నారు. ఈ సాంకేతికత ప్రకారం.. రోహిత్, విరాట్, జడేజా ఏ ప్లస్ కేటగిరీలో ఉన్నారని సదరు బీసీసీఐ అధికారి తెలిపారు. ఇదిలా ఉంటే, నిన్న ప్రకటించిన బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ ఆటగాళ్ల జాబితాలో మొత్తం 34 మంది చోటు దక్కించుకున్నారు. వీరిలో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా తమ ఏ ప్లస్ కేటగిరీని రీటైన్ చేసుకోగా.. క్రమశిక్షణారాహిత్యం కారణంగా గతేడాది కాంట్రాక్ట్ కోల్పోయిన శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ కాంట్రాక్ట్ జాబితాలోకి రీ ఎంట్రీ ఇచ్చారు. శ్రేయస్ బి కేటగిరీలో, ఇషాన్ సి కేటగిరీలో చోటు దక్కించుకున్నారు. ఆంధ్ర ఆల్‌రౌండర్ నితీశ్ ?కుమార్ రెడ్డి, ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్, యువ పేసర్ హర్షిత్ రాణా తొలిసారి బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ పొందారు.

ఈ ఏడాది కొత్తగా ఏడుగురు (ధృవ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్, నితీష్ కుమార్ రెడ్డి, అభిషేక్ శర్మ, ఆకాష్ దీప్, వరుణ్ చకరవర్తి, హర్షిత్ రాణా) సెంట్రల్ కాంట్రాక్ట్ ద?క్కించకున్నారు. శార్దూల్ ఠాకూర్, జితేష్ శర్మ, కేఎస్ భరత్, అవేష్ ఖాన్ తమ కాంట్రాక్ట్‌ను కోల్పోయారు. రిషబ్ పంత్‌కు బి నుంచి ఏ కేటగిరీకి ప్రమోషన్ లభించింది. టెస్ట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించిన అశ్విన్ కాంట్రాక్ట్‌ను కోల్పోయాడు.

ఏ ప్లస్‌లో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా ఉన్నారు. వీరికి ఏడాది 7 కోట్ల రూపాయల శాలరీ లభించనుంది.



# జీవితంలో యాక్టర్‌వి కాలేవన్నారు


నేను జాతకాలను ఎక్కువగా నమ్మను కానీ అందరిలాగే మా అమ్మనాన్నలు కూడా వీటిని నమ్ముతారు. ఇండస్ట్రీలోకి రాకముందు నా జాతకం చూపిస్తే జీవితంలో నేను యాక్టర్‌ని అవ్వనని చెప్పారు. కానీ నేను అవన్నీ పట్టించుకోలేదు. నా మీద నమ్మకంతో ఇండస్ట్రీలోకి వచ్చాను. జాతకాలను కాకుండా చేసే పని మీద నమ్మకం పెట్టుకున్నాను. ఇప్పటికీ అదే ఫాలో అవుతాను' అన్నారు హీరో ప్రియదర్శి. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'సారంగపాణి జాతకం'. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవీ మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 25న ఈ చిత్రం రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రియదర్శి మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు.. 'సారంగపాణి జాతకం' సినిమా గతేడాది చివర్లో రావాల్సింది. కానీ కాస్త ఆలస్యంగా ఇప్పుడు ఏప్రిల్ 25న వస్తున్నాం. కోర్ట్ లాంటి హిట్ తరువాత మళ్లీ వెంటనే 'సారంగపాణి జాతకం' అని వస్తుండటం ఆనందంగా ఉంది. 'సారంగపాణి జాతకం' చిత్రంలో చూపించినట్టుగా కాదు కానీ.. నేను కొంత వరకు జాతకాలు నమ్ముతాను. ఇండస్ట్రీలో ఏదీ మన కంట్రోల్‌లో ఉండదు. మంచి సినిమాను చేయాలని ప్రయత్నిస్తాం. ఫలితం మన చేతుల్లో ఉండదు. ఈ మూవీని ఎప్పుడో రిలీజ్ చేద్దామని అనుకున్నాం. కానీ బిజినెస్ పరంగా, థియేటర్ల పరంగా అన్నీ లెక్కేసుకుని ఇప్పుడు ఏప్రిల్ 25న వస్తున్నాం.ఒకరి నమ్మకాల్ని ఇంకొకరి మీద రుద్దితే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో ఈ సినిమాలో చూపించాం. కామన్ మేన్ పాత్రల్ని పోషిస్తే ఎక్కువ మందికి రీచ్ అవుతుందని నా నమ్మకం. 'మల్లేశం' అయినా, 'సారంగపాణి' అయినా మన చుట్టు పక్కనే చూస్తాం. వారి జర్నీ చాలా పెయిన్ ఫుల్‌గా ఉంటుంది. 'మల్లేశం, బలగం, కోర్ట్, సారంగపాణి' ఇలా అన్నీ కూడా మన చుట్టూనే చూస్తుంటాం. ఇందులో జాతకాల్ని నమ్మే ఓ కుర్రాడి పాత్రను పోషించాను. ప్రస్తుతం నవ్వించడం అనేది చాలా కష్టమైన పని. ఇంద్రగంటి కామెడీ టైమింగ్ చాలా బాగుంటుంది. ఇలాంటి ఓ పాత్రను ఇంత వరకు నేను చేయలేదనిపిస్తోంది. ఇది చాలా కొత్తగా ఉండబోతోంది.



# వచ్చే జన్మలో ప్రభాస్‌కి తల్లి కావాలని ఉంది.. నటి కామెంట్స్ వైరల్

బాహుబలి సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా మారిన ప్రభాస్ ఆ తర్వాత సలార్, కల్కి వంటి సూపర్ హిట్ చిత్రాలతో ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నారు. ఇప్పుడు ది రాజా సాబ్ అనే చిత్రం చేస్తున్నారు. ఈ మూవీలో సీనియర్ నటి జరీనా వహాబ్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జరీనా.. ప్రభాస్ పనితీరు, ఆయన నడవడికపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ ఎంతో మంచి వ్యక్తి అని, సెట్ లో అందరితో చాలా ఫ్రెండ్లీగా ఉంటాడంటూ చెప్పుకొచ్చింది. అంతేకాక వచ్చే జన్మలో ప్రభాస్‌కి తల్లి కావాలనే కోరిక నాకు ఉందని తెలియజేసింది. జరీనా వహాబ్ కు ప్రస్తుతం సూరజ్ పంచోలి అనే కుమారుడు ఉన్నాడు. అతను కూడా బాలీవుడ్ నటుడు. అయితే తనకు మరో జన్మ ఉంటే మాత్రం ఆ జన్మలో సూరజ్ తో పాటు ప్రభాస్ కూడా కొడుకుగా కావాలని ఆమె కోరుకుంటుంది. ప్రభాస్ చాలా అందమైన వ్యక్తి మాత్రమే కాదు ఆయన మనసు వెన్న అంటూ కూడా జరీనా చెప్పడం విశేషం. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ది రాజా సాబ్ చిత్రంలో ప్రభాస్- జరీనా తల్లి కొడుకులుగా కనిపిస్తారు. ఇక ఇదిలా ఉంటే సెట్‌లో ప్రభాస్ ఎలా ఉంటాడో తెలియజేస్తూ జరీనా ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ అయిన కూడా, షూటింగ్ చేసే సన్నివేశం లేనప్పుడు కూడా ప్రభాస్ సెట్‌లో ఉండటానికి ఎక్కువ ఇష్టపడతాడని జరీనా వహాబ్ తెలిపింది. విరామ సమయంలో కూడా ప్రభాస్ వానిటీ వ్యాన్ వద్దకు వెళ్లరని, సెట్ లోనే చుట్టూ తిరుగుతూ తోటి నటులతో సరదాగా ఉంటారని చెప్పుకొచ్చింది జరీనా. ఇక సెట్‌లో అందరిని డార్లింగ్ అని పిలుస్తూ, ఎవరికైన ఆకలిగా ఉంటే వెంటనే ఇంటి నుండి ఫుడ్ తెప్పించి స్వయంగా ఆయనే వడ్డిస్తారని కూడా తెలియజేసింది. ప్రభాస్ మంచి భోజన ప్రియుడు అని కూడా జరీనా పేర్కొంది. ఇక మారుతి దర్శకత్వం వహించిన 'ది రాజా సాబ్'లో ప్రభాస్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారు. ఈ చిత్రం 2025 మే నెలలో విడుదల కానుంది.

# కీరవాణి నుండి చాలా నేర్చుకోవచ్చు.. తెలుసుకోకుండా తప్పుగా మాట్లాడవద్దు అన్న సింగర్



సింగర్ ప్రవస్తి రీసెంట్‌గా సునీత, చంద్రబోస్‌లతోపాటు కీరవాణిపై సంచలన ఆరోపణలు చేయడం మనం చూశాం. ముఖ్యంగా కీరవాణిపై కూడా పలు ఆరోపణలు చేయడంతో వివాదం మరింత ముదిరింది. కొన్ని టీవీ ఛానెల్స్ అయితే ప్రవస్తిని పిలిచి మరీ డిబేట్స్ పెడుతున్నారు. ఈ క్రమంలో తాజాగా మరో లేడీ సింగర్ హారికా నారాయణ్ స్పందిస్తూ.. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణిపై ప్రశంసలు కురిపించింది..ఓ టీవీ ఛానెల్‌లో తన వీడియో చూపించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. కీరవాణి ఎలాంటి వారో తెలియజేసింది. హారిక నారాయణ తన ఇన్‌స్టాలో వీడియో పోస్ట్ చేయగా, ఇందులో తాను మాట్లాడుతూ.. నేను ప్రైవేట్ సాంగ్(వీక్షణ)ని ప్రమోట్ చేసుకుంటూ వీడియో పెట్టాను. దాన్ని టీవీలో చూపించి వ్యంగ్యంగా మాట్లాడటం అస్సలు నచ్చలేదు. వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు ఎలా చూపిస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది హారికా.అయితే వీక్షణ అనే తన ప్రైవేట్ సాంగ్‌ని లెజెండ్ కీరవాణి చేతుల మీదుగా ఆయన ఆశీస్సులతో విడుదల చేయడం జరిగిందని, దీన్ని రీల్ కింద పోస్ట్ చేసినట్టు చెప్పుకొచ్చింది హారికా నారాయణ్. అయితే ఒక టీవీ ఛానెల్‌లో తన వీడియోని రాంగ్ కాంటెక్స్ట్‌లో వినియోగించి దానిపై జడ్జ్ మెంట్ పాస్ చేయడం నాకు ఏ మాత్రం నచ్చలేదు. ఒక లెజెండరీ పర్సన్ ఒక చిన్న మ్యూజిక్ వీడియోని సపోర్ట్ చేయడం చాలా గొప్ప విషయం. ఆయన కొత్త వారిని ఎలా ఎంకరేజ్ చేస్తారనేదానికి ఉదాహరణగా చెప్పొచ్చు ఆ వీడియోలో కీరవాణిగారి ముందు నేను నిలుచోవడానికి కారణం ఆయన్ని తాను గురువులా భావించి ఇచ్చిన మర్యాద. కీరవాణి దగ్గర పనిచేసే ఏ సింగర్‌నైనా, ఏ మ్యూజీషియన్ ని అయినా అడగొచ్చు ఆయన ఎలాంటి వారు అనేది, ఆయన వ్యాల్యూస్ ఎలాంటివో, సాటి మనిషికి ఆయన ఇచ్చే రెస్పెక్ట్ ఎలా ఉంటుందో అని. మ్యూజిక్ మాత్రమే కాదు విలువలు, జీవితానికి సంబంధించి ఆయన వద్ద నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నాయి. ఇది పూర్తిగా నా ఫీలింగ్. అలాంటి వ్యక్తి గురించి నిజం తెలుసుకోకుండా రాంగ్‌గా చెప్పడం నచ్చలేదు, అగౌరవంగా అనిపించింది. ఈ నెగటివిటీని ఇకపై ఆపేస్తారని భావిస్తున్నా అంటూ హారికా నారాయణ్ స్పష్టం చేసింది.



# అందుకే సినిమాలకు దూరం అయ్యాను : రంభ

ముప్పై ఏళ్ళ క్రితం 'ఆ ఒక్కటి అడక్కు' సినిమాతో సినీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది స్టార్ హీరోయిన్ రంభ. ఫస్ట్ మూవీనే సూపర్ హిట్ కావడంతో రంభకు తిరుగులేని క్రేజ్ వచ్చింది. ఆ తర్వాత సూపర్ కృష్ణ, చిరంజీవి, సల్మాన్ ఖాన్, రజనీకాంత్, విజయ్, తదితర అగ్ర నటులతో నటించింది ఈ భామ. అయితే కొన్నేళ్లుగా సినీ రంగానికి దూరంగా ఉంటున్న ఆమె తాజాగా రీఎంట్రీకి సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. తాజాగా తాను సినిమాలకు ఎందుకు దూరం అయ్యాను అనే విషయాన్ని పంచుకుంది. పెళ్లి తర్వాత కెనడాలో సెటిల్ అయ్యానని తెలిపిన రంభ, తల్లిగా పిల్లల బాధ్యతల కారణంగా సినిమాలకు దూరమైనట్లు చెప్పారు. తనకు 14, 10 ఏళ్ల వయసు ఉన్న ఇద్దరు కుమార్తెలతో పాటు 6 ఏళ్ల కుమారుడు ఉన్నారని తెలిపింది. ప్రస్తుతం వారు తమ పనులు తాము చేసుకునే స్థితిలో ఉన్నారని వెల్లడించారు. సినిమాలపై తనకున్న ఆసక్తి గురించి తన భర్తకు తెలుసని, అందుకే మళ్లీ నటించాలన్న తన నిర్ణయాన్ని ఆయన సమర్థించారని రంభ తెలిపారు. ఇటీవల ఓ డ్యాన్స్ షోకు జడ్జిగా వ్యవహరించినట్లు చెప్పిన ఆమె, తొలుత భయపడినప్పటికీ, ఆ షో విజయవంతంగా సాగిందని, ప్రేక్షకుల చప్పట్లు తనలో ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు. మళ్లీ నటనలోకి రావడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించిన రంభ, తనతో కలిసి నటించిన చాలా మంది సహ నటులు ఇంకా ఇండస్ట్రీలో కొనసాగుతున్నారని, వారి సహకారం తనకు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన వద్ద కొన్ని సినీ ఆఫర్లు ఉన్నాయని, త్వరలోనే తాను నటించబోయే చిత్రం గురించి వివరాలు వెల్లడిస్తానని తెలిపారు. రంభ రీ ఎంట్రీ గురించి ఇటీవల తమిళ నిర్మాత కలైపులి ఎస్.థాను మాట్లాడుతూ.. రంభ మళ్లీ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. రంభ ఆర్థికంగా ప్రస్తుతం స్థిరంగా ఉన్నారు.



# రామ్ చరణ్ ఆతిథ్యానికి ఫిదా అయిన హృతిక్ రోషన్ మాజీ భార్య

బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. తన డ్యాన్స్‌తో ఎంతో మంది మనసులని దోచుకున్నాడు. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో కలిసి వార్ 2 అనే చిత్రం చేస్తున్నాడు. అయితే హృతిక్ కెరీర్ పరంగా దూసుకుపోతూనే ఆయన పర్సనల్ లైఫ్ మాత్రం కాస్త డిస్టర్బ్ అయింది. తన భార్యతో వచ్చిన మనస్పర్థల వలన విడాకులు తీసుకున్నాడు. ఇక హృతిక్ నుండి విడిపోయిన తర్వాత మాజీ భార్య సుసానే ఖాన్ హైదరాబాద్‌తో అనుబంధం కొనసాగిస్తుండడం ఆసక్తికరంగా మారింది. సుసానే ..షారూఖ్ భార్య గౌరీఖాన్ తో కలిసి పలు వ్యాపారాలలో భాగస్వామిగా ఉంది. ఇప్పుడు వారు తమ వ్యాపారాన్ని హైదరాబాద్‌కి విస్తరించాలని అనుకుంటున్నారు. హైదరాబాద్ లో మొట్టమొదటి చార్ కోల్ స్టోర్ ని సుసానే ప్రారంభించారు. ఈ స్టోర్ లాంచ్ కి ముఖ్య అతిథిగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హాజరయ్యాడు. అంతేకాదు సుసానే, ఆమె సోదరుడు జాయేద్ ఖాన్ లకు తన ఇంట్లో ఆతిథ్యం కూడా ఇచ్చాడు. దీనికి ఉబ్బితబ్బిబ్బయిన సుసానే, జాయేద్ అతడి ప్రేమ ఆదరాభిమానాలకు పరవశించి రామ్ చరణ్‌పై ప్రశంసల జల్లు కురిపించారు.

# నెగిటివ్ రివ్యూలు ఇచ్చేవారిని మనం ఆపలేం : నాని



ఈ మధ్య విడుదలయిన తెలుగు సినిమాలకు మొదటిరోజు నుంచే నెగిటివ్ రివ్యూలు వస్తున్న విషయం తెలిసిందే. గతవారం విడుదలైన అర్జున్ సన్నాఫ్ వైజయంతీతో పాటు ఇటీవల విడుదలైన మ్యాడ్ స్క్వేర్ చిత్రాలకు పలు వెబ్‌సైట్స్ సినిమా బాగలేదని నెగిటివ్ రివ్యూలు ఇచ్చాయి. అయితే దీనిపై చిత్రబృందం ఆగ్రహాం వ్యక్తం చేసింది. సినిమా బాగున్న కూడా కొన్ని వెబ్‌సైట్‌లు కావాలని నెగిటివ్ ప్రచారం చేస్తున్నాయని.. టాలీవుడ్‌లో రివ్యూలు బ్యాన్ చేయాలని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు. తాజాగా ఇదే విషయంపై కథనాయకుడు నాని స్పందించాడు. నేచురల్ స్టార్ నాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మేకర్స్ ప్రమోషన్స్‌లో షురూ చేశారు. ఇందులో భాగంగానే వరుసగా ఇంటర్వ్యూలలో పాల్గొంటున్నాడు నాని. తాజాగా ఒక ఇంటర్వ్యూలో నానిని.. సినిమా విడుదల కాగానే రివ్యూలు ఎందుకు అని ఈ మధ్య అంటున్నారు. దీనిపై మీ స్పందన ఏంటి అని అడుగగా.. నాని మాట్లాడుతూ.. సినిమాలకు రివ్యూలు ఇచ్చేవారు ఒకరోజు ఆగమని చిత్రయూనిట్‌లు చెబుతున్నాయి. వాళ్లు ఎందుకు ఆగుతారు. దీనిని ఒక్కరోజు లాగవచ్చు.. లేదా రెండు రోజులు లాగవచ్చు.. కానీ చెప్పాల్సింది మాత్రం ఆపరు. ఇంతకుముందు అంటే సోషల్ మీడియా లాంటివి లేవు. కానీ ఇప్పుడు ఏం చేసిన తెలుస్తుంది. కానీ రివ్యూలు ఇచ్చేవాళ్లు కూడా.. నాకు నచ్చలేదని చెప్పకుండా.. ప్రజలకు నచ్చట్లే అని చెప్పడం కరెక్ట్ కాదు. అందుకు నాకు నచ్చలేదని చెప్పండి. మీరు చెప్పింది 10 రోజుల్లో జరిగితే అది డిజాస్టర్ అని డిక్లేర్ చేయండి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com